వరంగల్ వార్త
వరంగల్, హనుమకొండ, మహబూబాబాద్, జయశంకర్, జనగామ, ములుగు
శుక్రవారం 09, జనవరి 2026
16 పేజీలు



# ఏసీబీకి చిక్కిన కేయూ ఎస్ఐ శ్రీకాంత్

వరంగల్ క్రైం జనవరి 8 ప్రభాతవార్త
వరంగల్ కమీషనరేట్ పరిధిలో పేకాట ఆడుతూ పట్టుబడ్డ నిందితుని నుంచి 15 వేలు లంచం తీసుకుంటుండగా ఎస్సై శ్రీకాంత్ పట్టుబడ్డారు. పేకాట కేసులో నిందితున్ని

16లో...




2 లో..

## ఆదివాసీ సంస్కృతి సంప్రదాయాలకి ప్రతీకగా..
# జాతరను నిర్వహించాలి

**జాతర పనులపై సిఎంఓ ప్రిన్సిపల్ సెక్రటరీ కె.ఎస్. శ్రీనివాస రాజు సమీక్ష**
**రాష్ట్ర ప్రభుత్వ ప్రత్యేకతను చాటి చెప్పాలని సూచన**
**సీఎం చేతుల మీదుగా గద్దెల పునః ప్రారంభం కార్యక్రమం నిర్వహించనున్నారని వివరణ**

**ములుగు జిల్లా బ్యూరో ప్రభాతవార్త**
గిరిజన సంస్కృతి సంప్రదాయాలు ప్రతిబింబించేలా జాతరను నిర్వహించాలని, రాష్ట్ర ప్రభుత్వ ప్రత్యేకతను చాటి చెప్పాలని, ముఖ్యమంత్రి చేతుల మీదుగా గద్దెల పునః ప్రారంభం చేయడం జరుగుతుందని సిఎంఓ ప్రిన్సిపల్ సెక్రటరీ కె.ఎస్. శ్రీనివాస రాజు తెలిపారు. గురువారం ఎస్.ఎస్.తాడ్వాయి మండలం మేడారం ఐటిడీఏ గెస్ట్ హౌస్ లో ముఖ్యమంత్రి ప్రిన్సిపల్ సెక్రటరీ కే.ఎస్.శ్రీనివాసరాజు,జిల్లా కలెక్టర్ దివాకర టి.ఎస్, ఎస్పీ సుధీర్ రామ్ నాథ్ కేకన్, ఐటీడీఏ పీఓ చిత్ర మిశ్రా, డిఎఫ్ఓ రాహుల్ కిషన్ జాదవ్ లతో కలిసి అధికారులతో సమీక్ష సమావేశాన్ని నిర్వహించారు.

**మేడారం మహా కుంభమేళా జాతరకు 3 కోట్ల మంది వస్తారని అంచనా. దివాకర టి.ఎస్, జిల్లా కలెక్టర్ ములుగు**

మేడారం జాతర జనవరి 28వ తేదీ నుండి 31 తేదీ వరకు జరుగుతుందని28వ తేదీన సాయంత్రం 6 గంటలకు కన్నెపల్లి నుంచి పూజారులు సారలమ్మను, కొండాయి నుంచి గోవింద రాజు, పునుగొండ్ల నుంచి పగిడిద్ద రాజులను గద్దెపైకి తీసుకురావడంతో జాతర ప్రారంభం అవుతుందని, 29వ తేదీన సాయంత్రం 6 గంటలకు చిలకల గుట్ట నుంచి పూజారులు సమ్మక్క దేవతను గద్దె మీదకు తీసుకురావడం జరుగుతుందని,30వ తేదీన భక్తులు మొత్తం వన దేవతలకు భక్తులు తమ మొక్కులను



## ఊపందుకోని..
# జిల్లా నాయకత్వం

**కార్యకర్తల సమావేశంలో బిజెపి నేతల జోర్**
**రాష్ట్ర అధ్యక్షుని సాక్షిగా జోష్ నింపిన కార్యకర్తలు**
**అంచనాకు మించి హాజరైన పార్టీ కార్యకర్తలు అభిమానులు**
**జోష్‌ను అందుకోలేని వరంగల్ జిల్లా నాయకత్వం**

వరంగల్ బ్యూరో జనవరి 8 ప్రభాతవార్త
వరంగల్ జిల్లా బీజేపీ జిల్లా కమిటీ ఆధ్వర్యంలో నిర్వహించిన ముఖ్య కార్యకర్తల సమావేశంలో అభిమానుల జోర్ అంచనాలకు మించిపోయింది. బిజెపి రాష్ట్ర అధ్యక్షుని రాకతో ఏర్పాటు చేసిన సమావేశానికి నాయకులు కార్యకర్తలు అభిమానులతో కిక్కిరిసి పోయింది. వరంగల్ జిల్లాలో మరో మారు కార్యకర్తలు, అభిమానులు ప్రజల్లో



2 లో..

బిజెపి బలంగా ఉందని రాష్ట్ర అధ్యక్షుని రాకతో నిరూపించారు.



2 లో..

## విలాసాగర్ హత్యకేసులో
# సంచలన తీర్పు

**-నిందితునికి యావజ్జీవ కారాగార శిక్ష విధించిన భూపాలపల్లి కోర్టు**
**-కీలకంగా పని చేసిన పోలీసులను అభినందించిన ఎస్పీ సంకీర్త్**

కాటారం, జనవరి 8, ప్రభాతవార్త
జయశంకర్ భూపాలపల్లి జిల్లా కాటారం మండల పరిధిలో నమోదైన అక్రమ సంబంధం హత్య కేసులో గురువారం భూపాలపల్లి ప్రిన్సిపల్ జిల్లా, సెషన్స్ న్యాయస్థానం రమేష్ బాబు తుది తీర్పును వెలువరించారు. ఈ కేసులో నిందితుడు రాదండి రవిని దోషిగా నిర్ధారించిన న్యాయస్థానం, అతనికి జీవిత ఖైదీ కారాగార శిక్షతో పాటు రూ.10,500/- జరిమానా విధించింది. ఇందుకు సంబంధించిన కేసు వివరాల ప్రకారం..కాటారం

## ఆదివాసి సంస్కృతి సంప్రదాయాలకి ప్రతీకగా జాతరను నిర్వహించాలి

(మొదటి పేజీ తరువాయి..)

చెల్లిస్తారని, 31వ తేదీన సాయంత్రం 6 గంటలకు సమ్మక్క, సారలమ్మ దేవతలు, గోవింద రాజు, పగిడిద్ద రాజు వన దేవతలు వన ప్రవేశంతో జాతర ముగుస్తుంది. జాతరకు 3 కోట్ల మంది భక్తులు వచ్చే అవకాశం ఉందని, జాతర పరిసరాలను 8 జోన్ లుగా, ప్రతి జోన్ లో 8 మంది అధికారులు ఉంటారని, 42 పార్కింగ్ స్థలాలు ఏర్పాటు చేశామని పవర్ పాయింట్ ప్రజంటేషన్ ద్వారా వివరించారు. జాతరకు వచ్చే భక్తులకు సెల్‌ఫోన్ సిగ్నల్‌కు సంబంధించి ఎలాంటి సమస్యలు తలెత్తకుండా చర్యలు తీసుకుంటున్నట్లు, ఇందులో భాగంగా 60 శాశ్వత టవర్లను ఏర్పాటు చేయడం ద్వారా కాల్ డ్రాప్, వీక్ సిగ్నల్ సమస్యలను అధిగమించేలా ప్రణాళికలు రూపొందించినట్లు కలెక్టర్ వివరించారు.

రహదారులకు సంబంధించి 39 పాత రహదారులు మరియు 10 కొత్త రహదారులలో మొత్తం 525 సమస్యలను పరిష్కరించినట్లు కలెక్టర్ తెలిపారు. అలాగే పార్కింగ్ ఏర్పాట్ల విషయానికి వస్తే, అటవీ శాఖ పరిధిలో 235 ఎకరాలు, 250 ఎకరాల పట్టు భూమి, 3 ఎకరాల ప్రభుత్వ భూమిని గుర్తించి, వాటిలో పార్కింగ్ నిర్వహణ బాధ్యతలను అటవీ గిరిజన సంక్షేమ శాఖలకు అప్పగించినట్లు, ఇప్పటివరకు చేపట్టిన పనుల పురోగతి, భవిష్యత్‌లో చేపట్టాల్సిన ప్రణాళికలను సవివరంగా సమీక్ష సమావేశంలో కలెక్టర్ వివరించారు.

### భక్తుల భద్రతకి అవసరమైన చర్యలు చేపడుతున్నాం. ఎస్పీ సుధీర్ రామనాథ్ కేకన్ ఐపిఎస్

సుమారు మూడు కోట్ల మంది భక్తులు వస్తారని అంచనా ఉన్న ఈ మహా జాతరలో భక్తుల భద్రతకి అవసరమైన చర్యలు చేపట్టాం. వీఐపీ వాహనాలు, ఆర్టీసీ బస్సులు, పసర తాడ్వాయి మీదుగా మేడారం కు చేరుకుంటాయని, కరీంనగర్, ఆదిలాబాద్, నిజామాబాద్ మీదుగా వచ్చే వాహనాలు కాటారం కల్వపల్లి మీదుగా మేడారం చేరుకుంటాయని హైదరాబాద్ వరంగల్ నుంచి వచ్చే ప్రైవేట్ వాహనాలు పసర మీదుగా చేరుకుంటాయని ఎస్పీ తెలిపారు. మేడారం సమాచారం కొరకు ప్రత్యేక మొబైల్ యాప్ అభివృద్ధి చేయాలి. సిఎంఓ ప్రిన్సిపల్ సెక్రటరీ కె.ఎస్. శ్రీనివాస రాజు, ఐఏఎస్. ప్రిన్సిపల్ సెక్రటరీ మాట్లాడుతూ ప్రత్యేకంగా రహదారులు, పార్కింగ్ ఏర్పాట్లపై దృష్టి సారించాలని అధికారులను ఆదేశించారు. అదే విధంగా, పార్కింగ్‌కు సంబంధించిన సమాచారం భక్తులకు సులభంగా అందుబాటులో ఉండేందుకు ప్రత్యేక మొబైల్ యాప్‌ను అభివృద్ధి చేయాలని ఆయన అధికారులకు సూచించారు. జాతర సమయంలో భక్తులకు ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా అన్ని శాఖలు సమన్వయంతో పనిచేయాల్సిన అవసరాన్ని ప్రిన్సిపల్ సెక్రటరీ ఈ సందర్భంగా పేర్కొన్నారు. ఈ సమావేశంలో ఆర్డీఓ వెంకటేష్ , ఈ ఓ వీరస్వామి, నేషనల్ హైవే, ఆర్ అండ్ బి, పి ఆర్, ట్రైబల్ వెల్ఫేర్, ఇరిగేషన్, ఆర్ డబ్ల్యూ ఎస్ ఇంజనీరింగ్ అధికారులు , డి పి ఓ, ఎండోమెంట్, విద్యుత్, డి ఎం అండ్ హెచ్ ఓ, ఫైర్, ఎక్సైజ్, ఫిషరీస్, టూరిజం, డి డబ్ల్యూ ఓ, డి వి హెచ్ ఓ, ఐటీడీఏ అధికారులు తదితరులు పాల్గొన్నారు.



## ఏసీబీకి చిక్కిన కేయూ ఎస్ఐ శ్రీకాంత్

(మొదటి పేజీ తరువాయి..)

తప్పించే క్రమంలో లంచం డిమాండ్ చేసినట్లు తెలుస్తోంది. ఎసిబి అధికారులు వల పన్ని పట్టుకోవడంతో నగరంలో ఒక్కసారిగా పోలీస్ శాఖ ఉలిక్కి పడింది. నేరాలు నియంత్ర చేసే పోలీసులు నేరాల్లో చిక్కుకోవడం నగరంలో చర్చ నీయాంశంగా మారింది. లక్షల్లో జీతాలు తీసుకుంటున్న ప్రభుత్వ అధికారుల లంచాలు తీసుకుంటూ పట్టబడడం దురదృష్టకరమని నగర ప్రజలు సామాజిక మాధ్యమాల్లో నేటిజన్లు సెటైర్ వేస్తున్నారు.

## ఊపునందుకోని జిల్లా నాయకత్వం

(మొదటి పేజీ తరువాయి..)

ప్రజల్లో బిజెపి వైపు ఊపు కనిపించినా ఆ స్థాయి ఫలితాన్ని జిల్లా నాయకత్వం రాబట్టుకోలేక పోతోంది. తెలంగాణ భారతీయ జనతా పార్టీ రాష్ట్ర అధ్యక్షునిగా ఇటీవల నియమితులైన రామచంద్ర రావు జిల్లా పర్యటనలు చేస్తూ ముఖ్య కార్యకర్తల సమావేశాన్ని నిర్వహిస్తున్నారు. ఈ క్రమంలో గురువారం వరంగల్ జిల్లాలో ఏర్పాటుచేసిన కార్యకర్తల సమావేశానికి ఆయన ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. రాష్ట్ర అధ్యక్షుని కామెంట్స్ అధ్యక్ష పదవి చేపట్టిన అనంతరం మొట్ట మొదటి సారి వరంగల్ పర్యటనలో భద్రకాళి అమ్మవారి ఆశీర్వాదంతో ఇక్కడికి రావడం సంతోషం అన్నారు. వరంగల్ జిల్లా అభివృద్ధి కోసం రెండు వేల కోట్ల రూపాయలను కేంద్ర ప్రభుత్వం నుంచి ఇచ్చిన ఘనత నరేందర్ మోడీదని అన్నారు. వరంగల్ ఎయిర్ పోర్టు ప్రధానమంత్రి నరేంద్ర మోదీ ఆధ్వర్యంలో త్వరలో పూర్తి అవుతుందని హామీ ఇచ్చారు. మెడికల్ యూనివర్సిటీ కేంద్ర ప్రభుత్వ చొరవతో తెలంగాణలో స్థాపించబడిందని అన్నారు. ఇలా ఎన్నో సంక్షేమ పథకాలు అమలు చేసిన ఘనత బీజేపీ ప్రభుత్వానికే దక్కుతుందని దీమా వ్యక్తం చేశారు. రాష్ట్రంలో పది సంవత్సరాల బిఆరెస్ పాలన, రెండు సంవత్సరాలు కాంగ్రెస్ పాలనలో రాష్ట్రానికి చేసిందేమి లేదని అన్నారు. ఇప్పటివరకు రాష్ట్ర ప్రజలు కారు, కాంగ్రెస్ పాలన గమనించారని రానున్నది బిజెపి పాలనేనని స్పష్టం చేశారు. రాష్ట్రంలో కారు కాంగ్రెస్ ప్రభుత్వాలకు బుద్ధి చెప్పాలంటే బిజెపి పార్టీకి ఒక అవకాశం ఇవ్వాలని విజ్ఞప్తి చేశారు. బంగారు తెలంగాణ కావాలంటే డబల్ ఇంజన్ సర్కారు రావాల్సిందేనని అన్నారు. రానున్న మున్సిపల్ ఎన్నికల్లో ప్రజలు చైతన్యంగా ఆలోచించి ఓటు వేయాలని జిల్లాలో అభివృద్ధి ఏంటో నిరూపిస్తామని అన్నారు. కార్యకర్తల కామెంట్స్ వరంగల్ జిల్లాకు రాష్ట్ర అధ్యక్షులు రాకతో కార్యకర్తలు నూతన ఉత్సాహం కనిపించింది. ఈ ఉత్సాహాన్ని జిల్లా నాయకత్వం అందుకోలేక పోతుందని ప్రజల్లో బలంగా



తీసుకెళ్ల లేకపోతుందని పార్టీ శ్రేణులు చర్చించుకుంటున్నారు. రాష్ట్రంలో జిల్లా కమిటీలు సుమారు పూర్తయినా ఇంకనూ వరంగల్ లో పూర్తి కాకపోవడమే అందుకు నిదర్శనం అంటున్నారు. పార్టీ సీనియర్లకు సరైన గుర్తింపు లేకపోవడంతో జిల్లాలో బిజెపి జోస్ కనబడడం లేదని భావిస్తున్నారు. పక్షపాత ధోరణికి పరిమితమైన జిల్లా అధిష్టానం ఇప్పటికైనా కళ్లు తెరవాలని కామెంట్ చేస్తున్నారు. ముఖ్య కార్యకర్తల సమావేశంలో పాల్గొన్న కార్యకర్తలను అభిమానులు చూస్తేనే పార్టీ పై అభిమానం జోష్ కనిపిస్తుందని అంటున్నారు. జిల్లా నాయకత్వం లోపంతో పార్టీ కుంటు పడుతుందని సీనియర్లకు నష్టం వాటిల్లుతుందని ఆవేదన చేస్తున్నారు. రాష్ట్ర అధిష్టానం ప్రత్యేక చొరవ తీసుకొని విచారణ జరిపి వరంగల్ జిల్లాపై దృష్టి సారించాలని కోరుతున్నారు. రానున్న కార్పొరేషన్ ఎన్నికల్లో నరేంద్ర మోడీ చరిష్మా కనబడాలన్నా గ్రేటర్ వరంగల్ మేయర్ పీఠం దక్కాలన్నా జిల్లా నాయకత్వాన్ని ప్రక్షాళన చేయాల్సిన అవసరం ఉందని రాజకీయ విశ్లేషకులు పార్టీ అభిమానులు మేధావులు కోరుతున్నారు.

## విద్యుత్ శాఖ అధికారుల "ప్రజా బాట"కార్యక్రమం

### కరెంట్ గోడుపై రైతుల సమస్యలకి స్పందించిన ఎస్ఈ ఆనందరావు

### తక్షణ చర్యలకు హామీఇచ్చిన డిఈ పురుషోత్తం

### పంట పొలాల వద్దకే వెళ్లి కరెంటు కష్టాలు తీరుస్తున్న అధికారులు

ములుగు జిల్లా బ్యూరో, ప్రభాతవార్త



విద్యుత్ సరఫరా సమస్యలకు పరిష్కారం చూపాలనే సంకల్పంతో విద్యుత్ శాఖ అధికారులు చేపట్టిన 'ప్రజాబాట' కార్యక్రమంకు ప్రజలు, రైతుల నుండి విశేష స్పందన వస్తుంది. ఇందుకు ప్రత్యక్ష ఉదాహరణగా మంగపేట మండలంలోని కత్తిగూడెం పరిధిలో కూలిపోయిన విద్యుత్ ట్రాన్స్ఫార్మర్ ను ఏటూరునాగారం డిఈ పురుషోత్తం, సబ్ ఇంజనీర్ వెంకటేష్ పరిశీలించారు. సమస్యను ప్రత్యక్షంగా చూసిన విద్యుత్ శాఖ అధికారులు సమస్య పరిష్కారానికి త్వరగా కృషి చేస్తామని సంబంధిత రైతులకు హామీ ఇచ్చారు.

### ప్రజాబాటపై నమ్మకం పెంచిన డిఈ పురుషోత్తం

ఈ కార్యక్రమం ద్వారా విద్యుత్ శాఖపై ప్రజల్లో నమ్మకం పెరిగిందని స్థానిక రైతులు అభిప్రాయపడ్డారు. "మా సమస్యలు అధికారులే వచ్చి వినడం సంతోషంగా ఉంది" అంటూ పలువురు వినియోగదారులు ప్రశంసలు వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా డిఈ మాట్లాడుతూఇలాంటి ప్రజాసమస్యల పరిష్కారానికి కృషి చేస్తామని తెలిపారు. విద్యుత్ శాఖ అధికారుల "ప్రజాబాట"తో విద్యుత్ సమస్యలకు చెక్. గ్రామాలు, పట్టణాల్లో సమస్యల ఉన్న చోటికి వెళ్లిన అధికారులు, వినియోగదారుల సమస్యలను ప్రత్యక్షంగా విని పరిష్కార మార్గానికి అడుగులు వేస్తున్నారు. వ్యవసాయ వినియోగ విద్యుత్‌ట్రాన్స్‌ఫార్మర్ వైఫల్యాలు, మీటర్ లోపాలు, తప్పుడు బిల్లులు, తక్కువ వోల్టేజ్, తరచూ కరెంట్ కోతల సమస్యలపై ప్రజలు, రైతులు తమ ఆవేదనను అధికారుల ఎదుట వెల్లడిస్తున్నారు. ఫిర్యాదులను అక్కడికక్కడే నమోదు చేసిన అధికారులు, సమస్యల పరిష్కారానికి తక్షణ చర్యలు తీసుకుంటామని హామీ ఇస్తున్నారు.

## విలాసాగర్ హత్యకేసులో సంచలన తీర్పు..

(మొదటి పేజీ తరువాయి..)

మండలం విలసాగర్ గ్రామానికి చెందిన నిందితుడు రాదండి రవి, అదే గ్రామానికి చెందిన బోడ పూజ మధ్య కొంతకాలంగా అక్రమ సంబంధం కొనసాగుతోంది. ఈ క్రమంలో నిందితుడు పూజ వద్ద నుండి సుమారు రూ.5 లక్షల నగదు, బంగారు ఆభరణాలు తీసుకున్నాడు. అనంతరం ఆమె వివాహం చేసుకోవాలని ఒత్తిడి చేయడంతో, నిందితుడు ఆమెను హతమార్చాలని పథకం రచించాడు. అందులో భాగంగా 12-03-2019న రాత్రి సుమారు 10 గంటల సమయంలో పూజ ఇంట్లోకి అక్రమంగా ప్రవేశించి ఆమెపై కిరోసిన్ పోసి నిప్పంటించాడు. తీవ్రంగా గాయపడిన పూజను హాస్పిటల్‌కు తరలించగా, చికిత్స



పొందుతూ 13-03-2019న మృతి చెందింది. ఈ హత్య కేసును పోలీసులు శాస్త్రీయంగా దర్యాప్తు చేసి పక్కా ఆధారాలతో చార్జ్‌షీట్ దాఖలు చేయగా, పబ్లిక్ ప్రాసిక్యూటర్ ఎదులాపురం శ్రీనివాస్ సమర్థవంతంగా వాదనలు వినిపించడంతో నిందితుడికి శిక్ష ఖరారైంది. ఈ కేసు దర్యాప్తులో సీఐలు హథిరాం, కే. శివప్రసాద్, ఎస్ఐ నరేష్, లైజైనింగ్ ఆఫీసర్ వెంకన్న, సీడీఓ రమేష్‌లు కీలకంగా పనిచేసినందుకు జిల్లా ఎస్పీ సిరిశెట్టి సంకీర్త్ వారిని అభినందించారు. ఈ తీర్పుతో నేరాలకు పాల్పడే వారికి కఠిన శిక్షలు తప్పవని, చట్టం ముందు ఎవరూ తప్పించుకోలేరని పోలీసులు స్పష్టం చేశారు.

## రైల్వే ట్రాక్‌ల వద్ద పశువుల మేపకం ప్రమాదకరం



నెక్కొండ, జనవరి 8, ప్రభాతవార్త

రైల్వే ట్రాక్‌ల వద్ద పశువుల మేపకం ప్రమాదకరమని ఇన్స్పెక్టర్ శ్రీనివాస్ గౌడ్ అన్నారు. గురువారం ఏఎస్ఐ ఎంపీ రావు, రైల్వే పోలీస్ స్టాఫ్ కలిసి రైల్వే ట్రాక్‌ల పక్కన పశువులను మేపుతున్న పశువుల కాపర్లు, గొర్రెల కాపర్లకు కౌన్సిలింగ్ నిర్వహించారు. ఈ సందర్భంగా రైల్వే ట్రాక్‌లకు సమీపంలో పశువులను మేపకూడదని, అలా మేపితే రైళ్లు వచ్చిన సమయంలో పశువులకు తెలియక ట్రాక్‌పైకి వెళ్లే ప్రమాదం ఉండి ప్రాణనష్టం సంభవించే అవకాశం ఉందని కాపర్లకు వివరించారు. ఇటువంటిసంఘటనలు జరిగితే చట్టపరమైన చర్యలు, శిక్షలు కూడా ఎదుర్కోవాల్సి వస్తుందని స్పష్టంగా తెలియజేశారు. అలాగే ఈ విషయాన్ని ప్రతి ఒక్కరూ తమ తమ గ్రామాల్లోని ఇతర పశువుల కాపర్లు, గొర్రెల కాపర్లకు తెలియజేయాలని సూచించారు. వరంగల్ నుంచి నెక్కొండ మధ్యన ఉన్న అన్ని రైల్వే స్టేషన్ల పరిధిలో రైల్వే పోలీసులు దారి పొడవున కౌన్సిలింగ్ చేస్తూ ప్రజలకు అవగాహన కల్పించారు. రైల్వే ప్రమాదాలు నివారించడమే లక్ష్యంగా ఈ కార్యక్రమం నిర్వహించామని, ప్రజల సహకారంతోనే ప్రాణనష్టం లేకుండా రైల్వే భద్రతను కాపాడగలమని అధికారులు తెలిపారు.

## క్రీడా పోటీల్లో రికార్డ్ సృష్టించిన కస్తూర్బా విద్యార్థినీలు

చెన్నారావుపేట, జనవరి 8, ప్రభాతవార్త



చెన్నారావుపేటలో ని కస్తూరిబా గురుకులం విద్యార్థినీలు జిల్లాస్థాయి క్రీడా పోటీ ల్లో రికార్డ్ సృష్టించారు. వరంగల్ జిల్లా అథ్లెటిక్స్ అసోసియేషన్ వారు జిల్లా స్థాయి సబ్ జూనియర్ 20 ఇయర్స్ అథ్లెటిక్స్ చాంపియన్షిప్ పోటీలను గత నెల 7 న జేఎన్ స్టేడియంలో హనుమకొండలో నిర్వహించారు. ఈ ఛాంపియన్షిప్ లో కస్తూరిబా వ విద్యార్థినులు ప్రభంజనం సృష్టించారు. పూజారి శ్రీనిధి ఏడవ తరగతి 60 మీటర్స్ రన్నింగ్ లో జిల్లా ప్రథమ స్థానం సాధించింది రాష్ట్ర స్థాయికి ఎంపిక కావడం జరిగిందన్నారు. అలాగే బానోత్ తులసి 6వ తరగతి షాట్ పుట్ బ్యాక్ త్రో లో జిల్లా ప్రథమ స్థానం 60 మీటర్స్ రన్నింగ్లో ద్వితీయ స్థానాన్ని లాంగ్ జంప్‌లో తృతీయ స్థానం లో నిలిచారు. అలాగే సాదు అక్షయ ప్రియ ఆరవ తరగతి కిడ్స్ జావిలిన్ త్రో లో జిల్లా ప్రథమ స్థానం బానోతు దీపిక ఏడవ తరగతి షాట్ పుట్ బ్యాక్ త్రో లో ద్వితీయ స్థానం . భూక్య నికిత 8వ తరగతి 400 మీటర్స్ రన్నింగ్ లో తృతీయ స్థానం ఎం గంగోత్రి, బి.ఐశ్వర్య, బి.షర్మిల,సి హెచ్. సహశ్రీ, ఎల్. సంజన, కే. చరిత, బి. అక్షయ, డి. చందన, వి. శివాని, బి.కవిత లకు పార్టిసిపేషన్ సర్టిఫికెట్లు అనుకున్నారు. ఘన విజయాన్ని సాధించిన విద్యార్థులను వ్యాయామ ఉపాధ్యాయురాలు భూక్యా కమలమ్మ ను పాఠశాల ప్రత్యేక అధికారిని మిట్టపల్లి జ్యోతి ఉపాధ్యాయ బృందం అభినందించారు.

## పల్లెల అభివృద్దే లక్ష్యంగా ప్రజాబాట

చెన్నారావుపేట, జనవరి 8, ప్రభాతవార్త



మండలంలోని పదహారు చింతల తండ గ్రామంలో సర్పంచ్ విక్రమ్ అధ్వర్యంలో గురువారం విద్యుత్ సమస్యల పరిష్కారానికై క్షేత్ర స్థాయిలో విద్యుత్ అధికారులు ప్రజాబాట కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఏఈ సంపత్ మాట్లాడుతూ విద్యుత్ వాడకంలో నిర్లక్ష్యంగా ఉండకూడదని విద్యుత్ చౌర్యం చట్ట రీత్యా నేరం అని గ్రామంలో ఏలాంటి సమస్యలు ఉన్న అధికారులు అందుబాటులో ఉంటారన్నారు. ఈ కార్యక్రమంలో ఏస్ ఎల్ ఐ కొమ్మలు, ఎల్ ఐ వెంకటేశ్వర్లు, రమేశ్,శ్రీనివాస్, జే ఎల్ ఎమ్ దినేష్, రవి, శివ, గ్రామస్తులు ఉప సర్పంచ్ రమేష్, కేశ్య, జెత్యనాయక్,శ్రీను, రాంజీ నాయక్, రాజు,సతీష్,తిరుపతి పాల్గొన్నారు.

## పడమటికేశ్వాపూర్ అభివృద్ధికి కృషి

బచ్చన్నపేట, జనవరి 8 ప్రభాతవార్త :

మండలంలోని పడమటికేశ్వపూర్ అభివృద్ధికి నిత్యం కృషి చేస్తానని పడమటికేశ్వపూర్ సర్పంచ్ ఎర్రోళ్ల విజయసోములు అన్నారు. ఎలక్షన్లో ఇచ్చిన మాట ప్రకారం 4వార్డులో మరియు 8వార్డులో రెండుబోర్లు వేసి మోటార్స్ ఫిట్ చేశారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ ఎర్రోళ్ల విజయ సోములు, ఉప సర్పంచ్ తాడెం నరేందర్, వార్డు సభ్యులు ఈఠమైన భాగ్య, వెచ్చరేణి వెంకటేష్, గిద్దెల రాజు, బరుగు మంజుల, గరన్నెపల్లి బాలమణి, బండారి భాస్కర్, బీఆర్ఎస్ గ్రామశాఖ అధ్యక్షులు చల్ల తిరుపతిరెడ్డి, పార్టీ కార్యకర్తలు వేముల మహదేవ్, రాజుపేట గోపాల్, గడీల భాస్కర్, రెడ్డి వనం బాలకిషన్, ఎర్రోళ్ల కనకయ్య, తమ్మలి బాలకిషన్, శేరి యాదగిరి, నిమ్మ అశోక్ రెడ్డి, గంగరమైన సుధాకర్, గర్నాపల్లి వేణు పాల్గొన్నారు.

## చెట్లను నరికిన వారికి జరిమానా

చెన్నారావుపేట, జనవరి 8, ప్రభాతవార్త

రోడ్డు పక్కన ఉన్నటువంటి చెట్లను అక్రమంగా నరికేసిన వారికి జరిమానా విధించిన సంఘటన మండలంలో ధర్మ తండా గ్రామంలో గురువారం నెలకొంది. గ్రామపంచాయతీ రోడ్డు పక్కన ఏపుగా కొన్ని చెట్లు పెరిగి ఉండేవని స్థానికులు తెలిపారు. కాగా తండాకు చెందిన కొంతమంది వ్యక్తులు చెట్లను అక్రమంగా నరికి వేశారన్నారు వెంటనే గ్రామపంచాయతీ కార్యదర్శి ఎర్రబెల్లి శ్యామ్ విచారణ చేపట్టి నోటీసులు అందజేసి జరిమానా విధించారు. కాగా ముగ్గురు యజమానులకు ఒక్కొక్కరికి 1500 చొప్పున జరిమానా విధించడంతో పాటు నోటీసులు అందజేసి మొక్కలు నాటాలని గ్రామ సర్పంచ్ బోడ రవి పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో కార్యదర్శి శ్యామ్ ఫీల్డ్ అసిస్టెంట్ తిరుపతి తదితరులున్నారు.

## పశుసంపదను పెంపొందించుకోవాలి

దుగ్గొండి, జనవరి 8, ప్రభాతవార్త



పశు సంపదను పెంపొందించుకోవాలని స్థానిక సర్పంచ్ కన్నం అలీమా చిరంజీవి అన్నారు. మండలంలోని లక్ష్మిపురం, గ్రామంలో గురువారం జిల్లా పశుగణాభివృద్ధి సంస్థ పశుసంవర్ధక శాఖ ఆధ్వర్యంలో ఉచిత గర్భకోశ వ్యాధుల చికిత్స శిబిరం నిర్వహించారు. ఈ సందర్భంగా పశువైద్యాధికారి సోమశేఖర్ మాట్లాడుతూ పుట్టి ప్రతి దూడకు జున్ను పాలు తాగించడం వల్ల రోగ నిరోధక శక్తి పెరుగుతుందని అన్నారు. దూడపుట్టిన 24 గంటల లోపల టీటీ ఇంజక్షన్ వేయించడం వలన ధనుర్వాతం రాకుండా నివారించవచ్చన్నారు. ప్రతి రైతు కనీసం 10 గుంటల భూమిలో పచ్చగడ్డి వేసుకోవాలన్నారు. ఉపాధిహామీ పథకంలో రైతులు పశువుల పాకలు నిర్మాణం చేసుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో డాక్టర్లు బాలాజీ, శారద, గోపాల మిత్ర, సూపర్‌వైజర్ యండి జహంగీర్, గోపాల మిత్రలు, ఇజ్జగిరి కుమారస్వామి, రాజ్‌కుమార్ తదితరులు పాల్గొన్నారు.

## అందుబాటులో కూరగాయల మార్కెట్



దుగ్గొండి, జనవరి 8, ప్రభాతవార్త

గ్రామీణ ప్రాంత ప్రజలకు కూరగాయల మార్కెట్ అందుబాటులో ఉంటుందని స్థానిక ఎస్సై రావుల రణధీర్ రెడ్డి, స్థానిక సర్పంచ్ కామిశెట్టి ప్రశాంత్ అన్నారు. మండల కేంద్రంలో గురువారం కూరగాయల మార్కెట్ను ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రతి గురువారం కూరగాయల మార్కెట్ జరుగుతుందన్నారు. దూర ప్రాంతాలకు వెళ్లి సరుకులను విక్రయిస్తే రవాణాచార్జీలు అధికమవుతాయన్నారు. రైతులకు మార్కెట్ అందుబాటులో ఉంటుందన్నారు. ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్ పల్లె వైష్ణవి శ్యామ్, కోస రమేష్ గుండెకారి రవికుమార్, కుమారస్వామి, బిక్షపతి, వీరారెడ్డి, సాంబయ్య, రైతుల పాల్గొన్నారు.

## భూ సేకరణ ప్రక్రియ వేగవంతం చేయాలి

జనగామటౌన్, జనవరి 8 ప్రభాతవార్త :




మహిళా శక్తి సోలార్ పవర్‌ప్లాంట్ల కోసం భూసేకరణ ప్రక్రియ వేగవంతం చేయాలని సెర్ప్ సీఈవో డి.దివ్య ఐఏఎస్ తెలిపారు. గురువారం హైదరాబాద్ నుంచి సెర్ప్ సీఈవో దివ్య జనగామ జిల్లా అదనపు కలెక్టర్ బెన్‌షాలోమ్‌తో వీడియోకాన్ఫరెన్స్ నిర్వహించారు. ఇందిరా మహిళా శక్తి పథకంలో భాగంగా మహిళా సంఘాల ద్వారా సోలార్ పవర్ ప్లాంట్లు ఏర్పాటుకు అవసరమైన భూమి బదలాయింపు ప్రక్రియను త్వరితగతిన పూర్తి చేయాలని సెర్ప్ సీఈఓ దివ్య అధికారులను ఆదేశించారు. సోలార్ ప్లాంట్ల పురోగతి, స్థలాల కేటాయింపుపై సమీక్ష జరిపారు.సోలార్ ప్లాంట్ల ఏర్పాటుకు అనువైన ప్రభుత్వ భూములను గుర్తించి, నిబంధనల ప్రకారం వెంటనే బదలాయింపు ప్రక్రియ చేపట్టాలని సూచించారు. రెవెన్యూ, గ్రామీణాభివృద్ధి శాఖలు సమన్వయంతో పనిచేసి పనుల్లో వేగం పెంచాలని ఆదేశించారు. ఈ వీడియో కాన్ఫరెన్స్‌లో అదనపు కలెక్టర్ బెన్ షాలోమ్, జిల్లా గ్రామీణాభివృద్ధి అధికారి, జిల్లా ప్రాజెక్ట్ మేనేజర్, కలెక్టరేట్ ఇ-సెక్షన్ సూపరింటెండెంట్ పాల్గొన్నారు. అనంతరం అదనపు కలెక్టర్ రివ్యూచేసి క్షేత్రస్థాయిలో పెండింగ్‌లో ఉన్న భూమి వివరాలను వెంటనే సమర్పించాలని ఆదేశాలు జారీ చేశారు.

# నేరాలు-దారుణాలు

## రోడ్డుభద్రత మాసోత్సవాల్లో విద్యార్థుల తల్లిదండ్రులకు అవగాహన

జనగామటౌన్, జనవరి 8 ప్రభాతవార్త :



జాతీయ రోడ్డు భద్రత మాసోత్స వాలలో భాగంగా గురువారం గ్రీన్‌వుడ్, సాన్ మారియా పాఠశాలల్లో జనగామ రోడ్డు భద్రత అవగాహన కార్యక్రమం నిర్వహించారు. కార్యక్రమంలో గ్రీన్‌వుడ్ హైస్కూల్లో విద్యార్థుల తల్లిదండ్రులకు దిశా నిర్దేశాలు జారీ చేయడం జరిగిందని, అదేవిధంగా సాన్‌మారియా స్కూల్లో మైనర్ డ్రైవింగ్‌పై అవగాహన కల్పించడం జరిగిందని తెలిపారు. వాహన తనిఖీల సమయంలో మైనర్లు వాహనాలు నడుపుతూ పట్టుబడితే తల్లిదండ్రులను కోర్టుకు పంపించడం జరుగుతుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో జనగామ డిటిఓ శ్రీనివాస్ గౌడ్, కార్యాలయ సిబ్బంది పాల్గొన్నారు.

## పట్టణ బీసీసెల్ అధ్యక్షులుగా సతీష్

జనగామ టౌన్, జనవరి 8 ప్రభాతవార్త :



రాష్ట్ర ఓబీసీ సెల్ చైర్మన్, బీసీ కార్పొరేషన్ చైర్మన్ నూతి శ్రీకాంత్‌గౌడ్ ఆదేశాలమేరకు జనగామ పట్టణ బీసీసెల్ అధ్యక్షులుగా పిట్టల సతీష్‌ను నియమిస్తూజనగామ జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షురాలు లకావత్ ధన్వంతి లక్ష్మీనారాయణ, జిల్లా ఓబీసీసెల్ అధ్యక్షులు లోకుంట్ల ప్రవీణ్ పిట్టల సతీష్‌కు పట్టణ మున్సిపల్ ఓబీసీ సెల్ చైర్మన్‌గా నియామక పత్రని అందించారు.అనంతరం జనగామ పట్టణ మున్సిపల్ ఓబీసీసెల్ అధ్యక్షులు పిట్టల సతీష్ మాట్లాడుతూ కాంగ్రెస్‌పార్టీకి నేను చేస్తున్న సేవలను గుర్తించి నాకు ఈ అవకాశం కల్పించిన రాష్ట్ర బీసీసెల్ అధ్యక్షులు, బీసీ కార్పోరేషన్ చైర్మన్ నూతి శ్రీకాంత్‌గౌడ్, జనగామ జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షురాలు లకావత్ ధన్వంతి, కొమ్మూరిప్రతాప్ రెడ్డి, రాష్ట్ర బీసీ కమిషన్ మెంబర్ బాలలక్ష్మీ, రాష్ట్ర యువనాయకులు కొమ్మూరి ప్రశాంత్‌రెడ్డి, పిసిసి సభ్యులు డాక్టర్ లక్ష్మీనారాయణ నాయక్, పిసిసి సభ్యులు చెంచారపు శ్రీనివాస్‌రెడ్డి, మాజీ మున్సిపల్ చైర్మన్‌లు ఎర్రమల్ల సుధాకర్, వేమళ్ల సత్యనారాయణరెడ్డి తదితరులు ప్రతిఒక్కరికి ధన్యవాదాలు తెలిపారు.బీసిసెల్ అధ్యక్ష పదవిగా భావించకుండా బాధ్యతగా భావించి కాంగ్రెస్‌పార్టీ కోసం అహర్నిశలు కష్టపడి పని చేస్తానని తెలిపారు.

## ప్రాథమిక పాఠశాలల విద్యార్థుల విజ్ఞాన విహారయాత్ర



జనగామ కల్చరల్, జనవరి 8 ప్రభాతవార్త :

దేవరుప్పుల మండలంలోని కడవెండి ప్రాథమిక పాఠశాల విద్యార్థులతోపాటు నీర్మాల హరిజన కాలనీ ప్రాథమిక పాఠశాల విద్యార్థులు, సంయుక్తంగా కలిసి హైదరాబాదులోని విద్య వైజ్ఞానిక సంబంధమైన పలుప్రదేశాలను సందర్శించారు. ఈపర్యటనలో భాగంగా ఐదవ తరగతి తెలుగుపుస్తకంలో ఉండే సాలార్జంగ్ మ్యూజియం విశిష్టతను వారు ప్రత్యక్షంగా తిలకించారు. అందులోని రెబెకాశిల్పం, చెక్కతో చేసిన శిల్పం యొక్క ప్రాముఖ్యతను తెలుసుకున్నారు. అదేవిధంగా చార్మినార్ మక్కా మసీదుని సందర్శించి వాటి శిల్ప సౌందర్యాన్ని ప్రత్యక్షంగా వీక్షించారు. చార్మినార్‌లోని మొదటి అంతస్తుఎక్కి ఎంతో గొప్పనైనా అనుభూతిని పొందారు. అనంతరంపై అధికారుల ప్రత్యేక అనుమతితో సెక్రటేరియట్ భవనంను సందర్శించి అందులో ఏ అంతస్తులో ఏ విభాగం ఉంటుందో తెలుసుకొని అవి ఏ విధంగా పనిచేస్తాయో కూడా తెలుసుకున్నారు. అనంతరం ట్యాంకుబండ్, హుస్సేన్‌సాగర్‌లో బోటు విహరంచేసి బుద్ధుని విగ్రహాన్ని సందర్శించి విద్యార్థుల పరిసరాల విజ్ఞానం పాఠంలోని బుద్ధుని విశిష్టత తెలుసుకున్నారు. అనంతరం బిర్లా మందిర్ సందర్శించి శ్రీ వెంకటేశ్వరస్వామిని దర్శించుకున్నారు.ఈ సందర్భంగా పాఠశాల ప్రధానోపాధ్యాయులు బుర్ర రమేష్, శివగారి కిరణ్‌కుమార్ మాట్లాడుతూ విద్యార్థులు తమ పాఠాలలోని అంశాలను ప్రత్యక్షంగా వీక్షించడం వలన ఆ సంఘటనను జీవితంలో మర్చిపోలేరని తెలిపారు. వారికి ఎల్లకాలం గుర్తుంటుందని తెలిపారు. ఈ విహార యాత్రలో ప్రధానోపాధ్యాయులు బుర్రరమేష్, కిరణ్ కుమార్‌లతోపాటు ఉపాధ్యాయులు మోనిక, ప్రమలత శ్రీనివాస్, లక్ష్మణ్, విద్యార్థులు పాల్గొన్నారు.




# జాబు కోసం 'బాబు' చుట్టూ ప్రదక్షిణలు..!

**-ఓడిపోయిన సర్పంచ్ అభ్యర్థి..**

**మళ్లీ పాత కొలువు కోసం పైరవీలు..**

**-బిఆర్ఎస్ సీనియర్ నాయకులు,**

**ఉప సర్పంచ్ శ్రీరాముల రాజయ్య**

మహదేవపూర్, జనవరి 8, ప్రభాతవార్త

స్థానిక సంస్థల ఎన్నికల బరిలో సర్పంచి అభ్యర్థిగా పోటీ చేసేందుకు ఓ వ్యక్తి తన జాబుకు రాజీనామా చేసి, సర్పంచి ఎన్నికల్లో పోటీ చేసి ఓటమి పాలై తాజాగా జాబు కోసం ఐటి శాఖ మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు చుట్టూ ప్రదక్షి ణలు చేస్తున్నాడని మెట్టుపల్లి గ్రామానికి చెందిన బిఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు, ఉప సర్పంచ్ శ్రీరాముల రాజయ్య గురువారం ప్రకటనలో పేర్కొన్నారు. మెట్టుపల్లి గ్రామానికి చెందిన ఫీల్డ్ అసిస్టెంట్ తాజాగా జరిగిన స్థానిక సంస్థల ఎన్నికల్లో సర్పంచ్‌గా పోటీ చేసేందుకు తన ఉద్యోగానికి రాజీనామా చేయడం జరిగిందని అన్నారు. సర్పంచ్ బరిలో నిలిచి ఓటమిపాలైన సదరు వ్యక్తి మళ్లి అదే ఉద్యోగానికి ప్రయత్నం చేస్తూ ఉండడంపై వారు మండిపడ్డారు. సాధారణ నియామకాల ప్రకారం ఒక ఉద్యోగి ఎన్నికల్లో పోటీ చేసేందుకు తన ఉద్యోగానికి రాజీనామా చేస్తే ఆ రాజీనామా ఆమోదించిన తర్వాత మళ్ళీ అదే ఉద్యోగంలో చేరాలంటే సాధారణంగా సాధ్యం కాదని తెలిపారు. అంతేకాకుండా రాజీనామాతో ఉద్యోగ సంబంధం పూర్తిగా తెగిపోతుందని ఆయన గుర్తు చేశారు. రాజీనామా ఆమోదం పొంది సర్వీస్ నుండి తప్పుకున్న తర్వాత మళ్లీ పాత ఉద్యోగాన్ని పొందడానికి చట్టపరమైన అవకాశం ఉండదని, ఎన్నికల్లో ఓటమిపాలైన తర్వాత తిరిగి ఉద్యోగం కావాలంటే మళ్ళీ కొత్తగా దరఖాస్తు చేసుకోవడం జరుగుతుందని, ఎంపిక ప్రక్రియ ద్వారానే ఉద్యోగం పొందాలని, కానీ సదరు పైరవీతో మళ్లీ అదే ఉద్యోగాన్ని పొందడానికి పైరవీలు చేస్తున్నాడని అన్నారు. అధికారులు గుర్తించి పైరవీలతో కాకుండా ఎంపిక ప్రక్రియ ద్వారా అర్హులైన నూతన యువతకు అవకాశం కల్పించాలని ఆయన డిమాండ్ చేశారు.

# ప్రజల సహకారంతోనే గ్రామ అభివృద్ధి

**-బోర్లగూడెం సర్పంచ్ అజ్మీర ధరంసింగ్**

**-బోర్లగూడెం గ్రామ సభలో సమస్యలపై సుదీర్ఘ చర్చ**

మహముత్తారం, జనవరి 8, ప్రభాతవార్త

మహముత్తారం మండలంలోని బోర్లగూడెం గ్రామపంచాయతీ గ్రామసభను గురువారం నిర్వహించారు. నూతనంగా ఎన్నికైన సర్పంచ్, ఉప సర్పంచ్, వార్డ్ సభ్యులు హాజరై గ్రామ పంచాయతీ లో గల అంతర్గత రోడ్లు, డ్రైనేజీ, వివిధ సమస్యలపై సుదీర్ఘంగా చర్చించారు. ఈసందర్భంగా సభను ఉద్దేశించి సర్పంచ్ అజ్మీర ధరంసింగ్ మాట్లాడుతూ..గ్రామ పంచాయతీలో ఉన్న సమస్యలను సత్వరమే పరిష్కారం చేస్తామని హామీ ఇచ్చారు. ప్రజల సహకారంతో బోర్లగూడెంలో వార సంతను ప్రారంభించామని, డ్రైనేజీ సమస్యకు కూడా పరిష్కారం చూపిస్తామని అన్నారు. ఈ సభలో కార్యదర్శి శిరిష, నాబార్డ్ సంస్థ ప్రాజెక్టు మేనేజర్ శేరి వీరన్న, ఉపసర్పంచ్ సాంభశివారెడ్డి, వార్డు సభ్యులు ముకులోత్ శ్రీనివాస్, అజ్మీర పావని, కొడారి రాజేందర్, ఆసంపల్లి శైలజ, ఎనుముల అరుణశ్రీ, ఆశోదుల శారద, భీముని అశోక్, కోట రాజయ్య, పెద్ది సమ్మక్కతో పాటు ఉపాధ్యాయులు, అంగన్వాడీ టీచర్లు, ప్రజలు, రైతులు పాల్గొన్నారు.



# ఇందిరమ్మ, రెండు పడక గదుల ఇండ్ల నిర్మాణంపై సమీక్ష

**-మంజూరైన 45రోజుల్లో నిర్మాణం ప్రారంభించకుంటే రద్దు..**

**-పనులు వేగవంతం చేయాలని అధికారులకు ఆదేశాలు..**

**-గృహనిర్మాణ శాఖ, పంచాయతీ రాజ్ అధికారులతో ఎమ్మెల్యే, కలెక్టర్ సమీక్ష**

ప్రభాతవార్త ప్రతినిధి – జయశంకర్ భూపాలపల్లి బ్యూరో

రెండు పడక గదులఇండ్ల నిర్మాణంలో భూపాలపల్లి నియోజకవర్గం రాష్ట్రంలో మొదటి స్థానంలో నిలిచేలా అధికారులు సమన్వయంతో కృషి చేయాలని భూపాలపల్లి శాసనసభ్యులు గండ్ర సత్యనారాయణ రావు అన్నారు. గురువారం ఐడిఓసి కార్యాలయంలో జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మతో కలిసి ఇందిరమ్మ ఇండ్లు, రెండు పడక గదుల ఇండ్ల నిర్మాణంపై గృహ



నిర్మాణ శాఖ, పంచాయతీరాజ్ శాఖల అధికారులతో సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ..ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణంలో సకాలంలో ఫోటో క్యాప్చర్ చేయకపోవడం పట్ల అసంతృప్తి వ్యక్తం చేశారు. ఎంపీడీవోలు, గ్రామపంచాయతీ సెక్రటరీలు, గృహ నిర్మాణ శాఖ అధికారులు నిరంతరం క్షేత్రస్థాయిలో పరిశీలనలు నిర్వహించాలని సూచించారు. ఇండ్లు మంజూరు కాబడిన. లబ్ధిదారులు 45 రోజుల్లో నిర్మాణం ప్రారంభించకుంటే రద్దు చేయాలని స్పష్టం చేశారు. ఎంపీడీవోలు, గ్రామపంచాయతీ సెక్రటరీలు, గృహ నిర్మాణ శాఖ ఏఈలు సమన్వయంతో నిర్మాణ పనులు వేగవంతం చేయాలని ఆదేశించారు. జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ మాట్లాడుతూ ఇందిరమ్మ ఇల్లు మంజూరైన లబ్ధిదారులు నిర్మాణం చేపట్టేందుకు మహిళా స్వయం సహాయక సంఘాల ద్వారా రుణ సదుపాయం కల్పించాలని తెలిపారు. ఇల్లు నిర్మించుకునే పరిస్థితులు లేని లబ్ధిదారులకు లక్ష రూపాయల సహాయం అందించాలని సూచించారు. పంచాయతీరాజ్ ఇంజనీరింగ్ శాఖ పరిధిలోని ఇందిరమ్మ ఇండ్ల ఖర్చులపై సమగ్ర నివేదిక సమర్పించాలని ఆదేశించారు. నిధుల సమస్య ఏమీలేదని, బిల్లులు ఎప్పటికప్పుడు అప్‌లోడ్ చేస్తే నిధులు మంజూరు అవుతాయని స్పష్టం చేశారు. ప్రగతిలో ఉన్న ఇళ్ల నిర్మాణాన్ని మరింత వేగవంతం చేయాలని సూచించారు. ఈ సమావేశంలో స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ ఎల్.విజయలక్ష్మి మ్మ, గృహ నిర్మాణ శాఖ పీడి లోకిలాల్, పిఆర్ ఈఈ వెంకటేశ్వర్లు, గృహ నిర్మాణ శాఖ డీఈ శ్రీకాంత్, భూపాలపల్లి నియోజకవర్గ పరిధిలోని అన్ని మండలాల ఎంపిడిఓలు, తదితరులు పాల్గొన్నారు.

# మున్సిపల్ ఎన్నికల్లో కాంగ్రెస్ అభ్యర్థులను గెలిపించాలి

భూపాలపల్లి, జనవరి 08, ప్రభాతవార్త

మున్సిపల్ ఎన్నికల్లో కాంగ్రెస్ అభ్యర్థులను అధిక సంఖ్యలో గెలిపించాలని భూపాలపల్లి ఎంఎల్ఎ గండ్ర సత్యనారాయణరావు కోరారు. భూపాలపల్లి పట్టణంలోని కాంగ్రెస్ కార్యాలయంలో ఐఎన్‌టియుసి ముఖ్య నాయకుల సమావేశం జరిగింది. ఈ సందర్భంగా ఎంఎల్ఎ మాట్లాడుతూ సీఎం రేవంత్‌రెడ్డి నాయకత్వంలో తెలంగాణ రాష్ట్రం ప్రజా కేంద్రిత పాలనలో విజయవంతంగా 2 సంవత్సరాలు పూర్తి చేసుకుందని, రైజింగ్ తెలంగాణ విజన్ 2047 కింద అమలవుతున్న సంక్షేమ పథకాలు, అభివృద్ధి కార్యక్రమాలు ప్రజల విశ్వాసంను మరింత బలపరిచాయని అన్నారు. సింగరేణి విస్తరించి ఉన్న ఆరు జిల్లాల్లో గత అసెంబ్లీ ఎన్నికల్లో ఐఎన్‌టియుసి నాయకత్వం, కాంగ్రెస్ పార్టీతో కలసి 11లో 10 స్థానాలను దక్కించుకోవటం జరిగిందని, అలాగే స్థానిక సంస్థల ఎన్నికల్లో సైతం కాంగ్రెస్



బలపరచిన అభ్యర్థులు ఘనవిజయం సాధించారని అన్నారు. రానున్న మున్సిపల్ ఎన్నికల్లో 30 వార్డులలో గెలుపు కోసం పనిచేయాలని సూచించారు. ఇటీవల జరిగిన అసెంబ్లీ సమావేశాల్లో సింగరేణి కార్మికుల సమస్యలను సభ దృష్టికి తీసుకురావటం జరిగిందన్నారు. అనంతరం ఐఎన్‌టియుసి జనరల్ సెక్రటరీ పసునూటి రాజేందర్ మాట్లాడుతూ సింగరేణిలో ఐఎన్‌టియుసి సెక్రటరీ జనరల్ జనక్‌ప్రసాద్ ఆధ్వర్యంలో అనేక హక్కులను సాధించటం జరిగిందని అన్నారు. డిపెండెంట్ ఉద్యోగుల వయో పరిమితిని 35 నుండి 40 సంవత్సరాలకు పొడగించటం జరిగిందని, సూపర్ స్పెషాలిటి ఆసుపత్రి, కార్మికులకు కోటి రూపాయల భీమా, రాజీవ్‌గాంధీ అభయ హస్తం కింద నిరుపేద సివిల్స్ చదివే వారికి లక్ష రూపాయలు, కాంట్రాక్ట్ కార్మికులకు దసరా బోనస్ 5500, ప్రమాదవశాత్తు చనిపోతే 40 లక్షల ఎక్స్‌గ్రేషియా వంటి అనేక డిమాండ్లను సాధించామన్నారు. ఈ కార్యక్రమంలో పట్టణ అధ్యక్షులు ఇస్లావత్ దేవన్, సెంట్రల్ వైస్ ప్రసిడెంట్ జోగ బుచ్చయ్య, మహిళా విభాగం అధ్యక్షురాలు మద్దినేని శేషారత్నం, డిప్యూటి జనరల్ సెక్రటరీ వేణుగోపాల్‌యాదవ్, ఇంచార్జులు బొడ్డు అశోక్, షేక్ హుస్సేన్, వివిధ గనులకు చెందిన నాయకులు పాల్గొన్నారు.

# వినియోగదారుల సమస్యల పరిష్కారమే లక్ష్యం

**-విద్యుత్ శాఖ ఎస్ఈ మల్చూర్**

**-ప్రతాపగిరిలో 'విద్యుత్ ప్రజా బాట'**

కాటారం, జనవరి 8, ప్రభాతవార్త

జయశంకర్ భూపాలపల్లి జిల్లా కాటారం సెక్షన్ పరిధిలోని ప్రతాపగిరి గ్రామంలో గురువారం 'విద్యుత్ ప్రజాబాట' కార్యక్రమాన్ని గురువారం ఘనంగా నిర్వహించారు. జయశంకర్ భూపాలపల్లి జిల్లా ఎస్ఈ మల్చూర్ నేతృత్వంలో జరిగిన కార్యక్రమంలో విద్యుత్ అధికారులు, స్థానిక ప్రజాప్రతినిధులు పెద్దసంఖ్యలో వినియోగదారులు పాల్గొన్నారు. కార్యక్రమాన్ని ఉద్దేశించి ఎస్ఈ మల్చూర్ మాట్లాడుతూ..విద్యుత్ వినియోగదారులకు నాణ్యమైన సేవలు అందించడమే కార్యక్రమం యొక్క ఉద్దేశమని తెలిపారు. ప్రభుత్వం చేపట్టిన 'ప్రజాబాట' ద్వారా నేరుగా ప్రజల వద్దకు వచ్చి వారి సమస్యలను తెలుసుకుని, తక్షణ పరిష్కారం చూపేందుకు కృషి చేస్తున్నామని




ఆయన పేర్కొన్నారు. విద్యుత్ పొదుపు, బిల్లుల చెల్లింపు, భద్రతా నియమాలపై వినియోగదారులకు అవగాహన కల్పించారు. కార్యక్రమంలో కాటారం డిఈ నాగరాజు, ఏడిఈ రమేష్, ఏఈ ఉపేందర్, సర్పంచ్ పూర వెంకటేశ్వర్ రావు, ఇతర స్థానిక నాయకులు పాల్గొన్నారు. గ్రామస్థులు తమకు ఎదురవుతున్న విద్యుత్ సమస్యలను అధికారుల దృష్టికి తీసుకువచ్చారు. సానుకూలంగా స్పందించిన అధికారులు, ఫిర్యాదులను త్వరితగతిన పరిష్కరిస్తామని హామీ ఇచ్చారు. తమ సమస్యలను విన్నవించుకునేందుకు వీలుగా గ్రామంలోనే ఈ కార్యక్రమాన్ని ఏర్పాటు చేసినందుకు వినియోగదారులు విద్యుత్ శాఖ అధికారులకు కృతజ్ఞతలు తెలిపారు.

# బిఆర్ఎస్ నాయకులకు అభివృద్ధిపై విమర్శించే అర్హత లేదు

**నర్సంపేట, జనవరి 8, ప్రభాతవార్త**

పదేండ్లు బీఆర్ఎస్ పార్టీకి ప్రజలు అధికారంలో ఇస్తే సకాలంలో పనులు పూర్తి చేయకుండా కాలయాపన చేసిన వారికి అభివృద్ధిపై మాట్లాడే అర్హత లేదని నర్సంపేట నియోజకవర్గ యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు తుమ్మలపెల్లి సందీప్ అన్నారు. గురువారం స్థానిక కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన సమావేశంలో నియోజకవర్గ యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు తుమ్మలపెల్లి సందీప్ మాట్లాడుతూ పదేండ్లు మీరు మీ బీఆర్ఎస్ పార్టీ అధికారంలో ఉండి ఎందుకు సకాలంలో పనులు పూర్తి చేయలేకపోయారో ప్రజలకు సమాధానం చెప్పాలని అన్నారు. తీరా అధికారం కోల్పోయి రెండేళ్ల పూర్తయి మున్సిపల్ ఎన్నికలు రానున్న సందర్భంలో ప్రజలపై కపట ప్రేమను చూపించడం సరికాదని మీ తీరును ప్రజలే గమనిస్తున్నారని అన్నారు. 2019 లో ఆడిటోరియంకు శంకుస్థాపనలు చేసి పనులు ప్రారంభించి 2023 వరకు ఐదేండ్లు ఎందుకు పూర్తి చేయలేకపోయారని, అది మీ అసమర్థత కాదా అదేవిధంగా అంగడిలో ఫిష్, చికెన్, మటన్, పండ్ల మార్కెట్ ను ఒకే చోట నిర్మాణం చేపడతామని పునాదులు వేసి పిల్లర్లను పోసి నిర్మాణాలు చేపట్టకుండా గాలికి వదిలేసింది మీరు కాదని మేము అడుగుతున్నామన్నారు. అభివృద్ధి పేర్లతో నాటి నుండి నేటి కోట్లు కట్టింది మీరు



మీ బీఆర్ఎస్ పార్టీనే అనే విషయాన్ని మరవద్దన్నారు. ఇటీవల వచ్చిన పేపర్ ప్రకటనల గురించి మాట్లాడిన మీరు 10కోట్లు పందికొక్కుల పాలునే కథనానికి కారకులు మీరుకాదాన్నారు. సకాలంలో ఆడిటోరియం, నాన్ వెజ్, ఫ్రూట్ మార్కెట్ ఎందుకు నిర్మాణం చేపట్టలేకపోయారో ప్రజలకు సమాధానం చెప్పాలన్నారు. అభివృద్ధి పేరుతో శిలాఫలకాలు చేసి తూతూ మంత్రంగా నిర్మాణాలు చేపట్టి చేతులు దులుపుకున్న మీకు అభివృద్ధిపై మాట్లాడే హక్కు ఏ మాత్రం లేదు, 2కోట్లతో నర్సంపేట అంగడిలో 2021 మోడల్ వెజిటేబుల్ మార్కెట్ నిర్మాణం చెప్పటి మార్కెట్ ప్రారంభించిన మీరు కూరగాయలు అమ్మే వ్యాపారులకు షాపు నెంబర్లను ఎందుకు కేటాయించ లేకపోయారన్నారు. కేవలం మీ కాంట్రాక్టర్ల లబ్ధి కోసం వెజిటేబుల్ మార్కెట్ బిల్డింగ్ నిర్మాణాలు చేపడితే అది తాగుబోతులకు గంజాయి తాగేవాళ్లకు అడ్డాగా మారి దాదాపు నాలుగు సంవత్సరాలు నిరుపయోగంగా ఉందన్నారు. గమనించిన ఎమ్మెల్యే దొంతి గెలిసిన తర్వాత వెజిటేబుల్ మార్కెట్ ను సందర్శించి కూరగాయల అమ్మే వ్యాపారులతో మాట్లాడి వెజిటేబుల్ మార్కెట్ చుట్టూ గ్రిల్స్ మరియు తలుపులను ఏర్పాటు చేసి కూరగాయలు అమ్మే వారికి షాపు నెంబర్లు ఇచ్చి కూరగాయలు అమ్ముకునే సౌకర్యాన్ని కల్పించడం జరిగిందన్నారు. బీఆర్ఎస్ ప్రభుత్వం కమ్మరికుంట నిధులు మంజూరు చేస్తే మా కాంగ్రెస్ పార్టీ దాన్ని అడ్డుకున్నదంటూ కేసులు వేసి కోర్టు స్టే తీసుకురావడం జరిగిందన్నారు. రెండేండ్ల మా కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వాన్ని మా నాయకుడు ఎమ్మెల్యే దొంతి మాధవరెడ్డిపై అసత్య ప్రచారాలు చేసే నాయకులు బీఆర్ఎస్ పాలనలో పార్కు అభివృద్ధి చేస్తుంటే అడ్డుపడ్డది ఎవరు నిరూపించాలన్నారు. మున్సిపాలిటీ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ జెండాలు నర్సంపేట మున్సిపాలిటీపై ఎగరవేయడం ఖాయమని ధీమా వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో నర్సంపేట పట్టణ యూత్ అధ్యక్షులు ఎస్కే షఫిక్, పట్టణ యూత్ కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి మేడబోయిన కుమార్, పట్టణ యూత్ కాంగ్రెస్ ఉపాధ్యక్షులు మహమ్మద్ సల్మాన్, నియోజకవర్గ యూత్ కాంగ్రెస్ నాయకులు కొర్ర రాహుల్, పున్నం రాజు, భుక్యా గణేష్, దూసరి కరుణాకర్, దేవ, అరుణ్, సాయి, ప్రశాంత్, శివ, తదితరులు పాల్గొన్నారు.

# యూరియా కోసం రైతులు ఆందోళన చెందవద్దు




**దుగ్గొండి, జనవరి 8, ప్రభాతవార్త**

రైతులు యూరియా కోసం ఆందోళన చెందవద్దని యూరియా పరిశీలన ప్రత్యేక అధికారి ఎ.సంపత్‌రెడ్డి అన్నారు. మండలంలోని గిర్నిబావి నాచినపల్లి, దుగ్గొండి గ్రామాల్లో గురువారం యూరియా బస్తాల నిల్వ గదిని పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రైతులకు టోకెన్లు సక్రమంగా పంపిణీ చేస్తున్నారా లేదా వివరాలు అడిగి తెలుసుకున్నారు. క్రమ పద్ధతిలో నిలబడి రైతులు యూరియా బస్తాలు తీసుకోవాలన్నారు.భూమి ఉన్న ప్రతి రైతుకు అందేవిధంగా చేస్తామన్నారు. అనంతరం యూరియా పంపిణీని పరిశీలించారు. ఈ కార్యక్రమంలో మండల వ్యవసాయ అధికారి శ్యామ్, ఏఈవో హనుమంతు, విజయ్‌కుమార్, రాజేష్, సీవో బిక్షపతి, సిబ్బంది వెంకటేశ్వర్లు. ఓంకార్, సుధాకర్, రాజాబాబు, రాకేష్, రవి, రైతులు పాల్గొన్నారు.

# జాగృతి అధ్యయన కమిటీ సభ్యుడిగా మల్లేష్

**నర్సంపేట, జనవరి 8, ప్రభాతవార్త**



తెలంగాణ జాగృతి రాష్ట్ర బీసీ అధ్యయన కమిటీ సభ్యుడిగా మల్లేష్ తడిగొప్పుల ఎంపికైనట్లు తెలంగాణ జాగృతి అధ్యక్షురాలు కల్వకుంట్ల క వి త ప్రకటించారు. తెలంగాణ జాగృతి నూతన ప్రాంతీయ రాజకీయ పార్టీగా రూపుదిద్దుకునే దిశగా అడుగులు వేస్తోంది పార్టీ ఏర్పాటు నేపథ్యంలో ప్రజల సమస్యలను లోతుగా అధ్యయనం చేసేందుకు తెలంగాణ జాగృతి వ్యవస్థాపక అధ్యక్షురాలు కల్వకుంట్ల కవిత సుమారు 30 అంశాలకు కూడిన అధ్యయన కమిటీలను ఏర్పాటు చేయడం జరిగింది. ఈ క్రమంలో భాగంగా బీసీల సమస్యలు, రాజకీయాల్లో వారి వాటా భవిష్యత్ రాజకీయాల్లో వారి యొక్క పాత్ర అనే వివిధ అంశాల పైన సమగ్రంగా అధ్యయనం చేయడం కొరకై ఆరుగురు సభ్యులతో కూడిన బీసీ అధ్యయన కమిటీలో తెలంగాణ జాగృతి యూత్ రాష్ట్ర కార్యదర్శిగా ఉన్న నా పట్ల నమ్మకం ఉంచి కమిటీలో సభ్యుడిగా చేర్చినందుకు కృతజ్ఞతలు తెలియజేస్తున్నాను. మేము మధ్యాహ్నం చేసేటువంటి ఈ అంశాలన్నింటినీ కూడా భవిష్యత్తులో ఏర్పాటు చేయబోయే రాజకీయ పార్టీ మేనిఫెస్టోలో చేర్చే విధంగా ఉండాలని సుబ్బండ వర్గాల ఆమోదం పొందే విధంగా లోతుగా అధ్యయనం చేయాలని సూచనలు చేశారు. వారు నాపై పెట్టినటువంటి బాధ్యతను నా శాయశక్తుల నిర్విరామంగా, నిష్పక్షపాతంగా,నిక్కచ్చిగా నిర్వర్తిసానతనని అన్నారు.

# విద్యుత్ సమస్యల శాశ్వత పరిష్కారానికి కృషి చేస్తాం

**నెక్కొండ, జనవరి 8, ప్రభాతవార్త**

నెక్కొండ మేజర్ గ్రామపంచాయతీ పరిధిలో నెలకొన్న విద్యుత్ సమస్యలను పూర్తిస్థాయిలో పరిష్కరించడమే లక్ష్యంగా పనిచేస్తామని నెక్కొండ మేజర్ గ్రామ సర్పంచ్ పెండ్యాల హరిప్రసాద్ స్పష్టం చేశారు. శుక్రవారం నెక్కొండ గ్రామంలో విద్యుత్ శాఖ ఆధ్వర్యంలో నిర్వహించిన ప్రజాబాట కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా అధికారులు గ్రామంలోని ప్రతి వార్డును సందర్శించి, ప్రజల నుంచి విద్యుత్ సమస్యలను తెలుసుకున్నారు. క్షేత్రస్థాయిలో సాధ్యమైన సమస్యలను వెంటనే పరిష్కరించగా, మిగిలిన సమస్యలకు ఎస్టిమేషన్లు సిద్ధం చేసి ప్రతిపాదనలు (ప్రపోజల్స్) రూపొందించారు. దీనిపై గ్రామ ప్రజలు హర్షం వ్యక్తం చేశారు. రాబోయే మూడు నెలల కాలంలో నెక్కొండ పట్టణంలో విద్యుత్ సమస్యలు లేకుండా చేయడమే లక్ష్యంగా ముందుకు వెళ్తామని సర్పంచ్ పెండ్యాల హరిప్రసాద్ తెలిపారు. గ్రామంలో




అవసరమైన చోట కొత్త ట్రాన్స్‌ఫార్మర్లు, మిడిల్ పోల్స్, ఎక్స్‌టెన్షన్ పోల్స్ ఏర్పాటు చేయడంతో పాటు, కొత్త స్ట్రీట్ లైన్లు వేయడం, ఐరన్ పోల్స్ స్థానంలో కొత్త పోల్స్ ఏర్పాటు చేయాలని, అలాగే గ్రామపంచాయతీ పరిధిలో 24 గంటల నిరంతర విద్యుత్ సరఫరా ఉండేలా చర్యలు తీసుకోవాలని జిల్లా ఎస్ఈ గౌతమ్ రెడ్డి, డీఈ తిరుపతిలకు సర్పంచ్ విజ్ఞప్తి చేశారు. దీనికి స్పందించిన విద్యుత్ అధికారులు సమస్యల పరిష్కారానికి పూర్తి సహకారం అందిస్తామని హామీ ఇచ్చారు. ఈ సందర్భంగా నెక్కొండ గ్రామ పాలకవర్గం తరఫున విద్యుత్ శాఖ అధికారులకు సర్పంచ్ పెండ్యాల హరిప్రసాద్, పాలకవర్గ సభ్యులు కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో వరంగల్ జిల్లా విద్యుత్ సూపరింటెండెంట్ గౌతమ్ రెడ్డి, నర్సంపేట డీఈ తిరుపతి, ఏడీఈ శ్రీధర్, ఏఈ చిరంజీవి, ఈఈ సదానందం తదితర అధికారులు పాల్గొన్నారు.అలాగే ఉపసర్పంచ్ సింగం శ్రావణి ప్రశాంత్, వార్డు సభ్యులు రామరావు శిరీష రాము, రావుల మధుకర్ రెడ్డి, మహ్మద్ అమీర్, ముద్దరబోయిన శ్రీకాంత్, మోటం మోనిక కృష్ణంరాజు, మేర్గు విజయ్, చల్ల విష్ణు, దేవనబోయిన విజేందర్, చొప్పరి జ్యోతి శ్రీకాంత్, యాట శ్రావణి వినీత్, కక్కెర్ల విజయ ఐల్లయ్య, కందిక ఉమా వెంకన్నతో పాటు కాంగ్రెస్ పార్టీ పట్టణ అధ్యక్షులు ఈదునూరి సాయికృష్ణ, చల్ల రఘోత్తమ రెడ్డి, కొనిజేటి బిక్షపతి, రాసమళ్ల రాజేష్, విద్యుత్ సిబ్బంది రమేష్, బిక్షపతి తదితరులు పాల్గొన్నారు.

# ఉన్నత విద్యతోనే ఉజ్వల భవిష్యత్తు

**-ఈస్ట్ జోన్ డీసీపీ అంకిత్ కుమార్ సాఖ్వార్**

**నర్సంపేట, జనవరి 8, ప్రభాతవార్త**

ఉన్నత విద్యతోనే ఉజ్వల భవిష్యత్తు ఉంటుందని ఈస్ట్‌జోన్ డీసీపీ అంకిత్‌కుమార్ అన్నారు. నర్సంపేట ప్రభుత్వ డిగ్రీ కళాశాల (అటానమస్) ఆవరణలో గురువారం సీయు గెట్ (సియుఈటి) ప్రవేశ పరీక్ష ఉన్నత విద్యా అవకాశాలు అనే అంశంపై ప్రత్యేక అవగాహన సదస్సును ప్రిన్సిపాల్ మల్లం నవీన్ అధ్యక్షతన నిర్వహించారు. డీసీపీ అంకిత్ కుమార్ సాఖ్వార్ మాట్లాడుతూ విద్యార్థులు డిగ్రీ పూర్తయిన వెంటనే తమ భవిష్యత్తును నిర్దేశించుకోవాలని సూచించారు. పోస్ట్ గ్రాడ్యుయేషన్ (పీజీ) కోర్సులకు భారత దేశం స్థాయి విశ్వవిద్యాలయాల్లో ప్రవేశం పొందడానికి సీ.యు.ఈ.టీ.ఒక గొప్ప వేదిక అని,కఠోర శ్రమ, క్రమశిక్షణతో చదివి భారత దేశంలో ప్రతిష్ఠాత్మక యూనివర్సిటీలలో సీట్లు సాధించాలని విద్యార్థులకు పిలుపునిచ్చారు. తనకు సివిల్స్ సర్వీస్ పై అవగాహన జవహర్ లాల్ నెహ్రూ యూనివర్సిటీలోనే జరిగిందని అప్పటివరకు కనీసం సివిల్స్ పై అవగాహన లేదని,అక్కడి పరిసరాలు,పోటీ తత్వం నన్ను సివిల్స్ వైపు మళ్లించాయని ఆ వాతావరణమే నన్ను ఐపీఎస్ ని చేశాయని తన అనుభవాలను విద్యార్థులతో పంచుకున్నారు. ఈ కార్యక్రమంలో కీ నోట్ స్పీకర్‌గా వ్యవహరించిన కళాశాల వైస్ ప్రిన్సిపాల్ డాక్టర్ బైరి సత్యనారాయణ, 2026 సీ.యు. ఈ.టీ.పరీక్షా విధానాన్ని, విధివిధానాలను వివరిస్తూ దాదాపు 250 విశ్వవిద్యాలయాలకు కలిపి ఒకే ప్రవేశ పరీక్ష ఉంటుందని మనకు



వచ్చిన మార్కుల ఆధారంగా ఎంపిక చేసుకునే వెసులుబాటు విద్యార్థులకే కేటాయించబడుతుందని పరీక్ష విధానం, పరీక్ష సమయం మార్కులు, సిలబస్, నోటిఫికేషన్ సంబంధించిన పూర్తి వివరాలను విద్యార్థులతో పంచుకున్నారు. విద్యార్థుల సందేహాలను నివృత్తి చేసుకునే పూర్తి సమయానికి కేటాయించారు. ఈ కార్యక్రమంలో అకాడమీ కోఆర్డినేటర్ డాక్టర్ కందాల సత్యనారాయణ, కంట్రోల్ ఆఫ్ ఎగ్జామినేషన్స్ ఎస్ కమలాకర్, స్టాఫ్ సెక్రటరీ ఎంఎంకె రహీముద్దీన్, డాక్టర్ ఎం సోమయ్య, డాక్టర్ ఎం రాంబాబు, డాక్టర్ రాజీర్,డాక్టర్ గాయత్రి ,ఎస్ రజిత, డాక్టర్ సంధ్య,డాక్టర్ బద్దు భుక్యా, పిడి రమేష్, డాక్టర్ పూర్ణచందర్, గ్లోరీ,మాధవి, నిజాం, రాకేష్,సతీష్, దివ్య,స్వప్న, పాల్గొన్నారు.

# నర్సంపేటలో ప్రేమ వాహిని రథోత్సవం

**నర్సంపేట, జనవరి 8, ప్రభాతవార్త**



పట్టణంలో గురువారం సాయంత్రం 3గంటల నుండి శ్రీభగవాన్ సత్యసాయిసేవా సమితి ఆధ్వర్యంలో ప్రేమ వాహిని రథోత్సవ వేడుకలు భక్తులు ఘనంగా నిర్వహించారు. ఈ వేడుకల్లో శ్రీ భగవాన్ సత్యసాయి సేవా సమితి నర్సంపేట కన్వీనర్ డాక్టర్ చాగంటి నందకిషోర్, అంద్రు రాజేంద్రప్రసాద్ రెడ్డి వనజ, చిలువేరు సాయి శ్రీనివాస్, అంబటి సత్యనారాయణరాజ్, ఎం వి కృష్ణారావు, వజినే పల్లి వెంకటేశ్వర్లు, దాసరి నరసింహారెడ్డి, గోలి నరసింహారెడ్డి, వేమిశెట్టి శ్రీనివాస్ గుప్తా, రమాదేవి, డాక్టర్ ఉదయ్ సింగ్, నేలటి రాజారాం, కొయేడి సనత్,పిన్నా రామనాథం, మండా గోలి సువర్ణ, పిన్నా రామనాథం పద్మావతి, మాధవి అన్నపూర్ణ, కళావతి, సరళ, కవిత, శ్యామల, లీల, సుభద్ర, శ్రీలత, శకుంతల, పద్మావతి, శారద, ఎర్ర జగన్మోహన్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు

# కేసీఆర్‌కు మేడారం మహాజాతర ఆహ్వానం

### ఆహ్వాన పత్రిక అందజేసిన మంత్రులు సీతక్క, కొండా సురేఖ.



**ములుగు జిల్లా క్రైమ్ బ్యూరో ప్రభాత వార్త.** ప్రపంచ ప్రఖ్యాత మేడారం మహాజాతరకు మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్‌ను రాష్ట్ర మంత్రులు సీతక్క, కొండా సురేఖలు అధికారికంగా ఆహ్వానించారు. ఈ మేరకు ఆయన నివాసానికి వెళ్లి మేడారం మహాజాతర ఆహ్వాన పత్రికను అందజేశారు. అసెంబ్లీ సమావేశాల సందర్భంగా అన్ని పార్టీల ఫ్లోర్ లీడర్లకు మంత్రి సీతక్క స్వయంగా మేడారం జాతర ఆహ్వానం అందజేశారని, అయితే ఆ సమయంలో కేసీఆర్‌ను వ్యక్తిగతంగా కలుసుకునే అవకాశం లేకపోవడంతో ఆయనను స్వయంగా ఆహ్వానించేందుకు వచ్చామని తెలిపారు. సాంప్రదాయ బద్ధంగా నిర్వహించే మేడారం మహాజాతర ఆదివాసీ సంస్కృతి, సంప్రదాయాలకు ప్రతీకగా నిలుస్తోందని మంత్రులు పేర్కొన్నారు. ఆదివాసి బిడ్డలుగా పుట్టిన సమ్మక్క-సారలమ్మల జాతర ప్రపంచంలోనే అతిపెద్ద ఆదివాసీ జాతరగా గుర్తింపు పొందిందని తెలిపారు. ప్రాంతాలకు, రాజకీయాలకు అతీతంగా భక్తుల కోరికలు తీర్చే తల్లులు సమ్మక్క-సారలమ్మలని పేర్కొన్నారు. మేడారం మహాజాతరకు కేసీఆర్‌తో పాటు ఆయన సతీమణి శోభమ్మను కూడా రావాల్సిందిగా ఆహ్వానించామని, సంప్రదాయం ప్రకారం తల్లుల బంగారం, బట్టలను కేసీఆర్ దంపతులకు బహుకరించి జాతరకు రావాలని కోరామని తెలిపారు. మా ఆహ్వానాన్ని కేసీఆర్ సానుకూలంగా స్వీకరించారని, మేడారం జాతరకు హాజరవుతానని ఆయన తెలిపినట్లు మంత్రి సీతక్క వెల్లడించారు. రాజకీయాలకు అతీతంగా రాష్ట్ర పండుగగా ఎప్పటినుంచో మేడారం జాతర నిర్వహించుకుంటున్నామని, ఆడబిడ్డలుగా తాము కేసీఆర్‌ను ఆహ్వానించామని తెలిపారు. ఈ కార్యక్రమంలో మంత్రులతో పాటు ములుగు డీసీసీ అధ్యక్షుడు పైడాకుల అశోక్, సిద్దిపేట డీసీసీ అధ్యక్షుడు ఆకాంక్ష రెడ్డి పాల్గొన్నారు.

# యువత క్రీడా ప్రతిభకు సీఎం కప్ పోటీలు సువర్ణ అవకాశం

### జిల్లా కలెక్టర్ దివాకర టి.ఎస్.



**ములుగు జిల్లా క్రైమ్ బ్యూరో ప్రభాత వార్త.** యువత తమ క్రీడా ప్రతిభను కనబరచడానికి సీఎం కప్ పోటీలు సువర్ణ అవకాశమని ఈ పోటీలను యువత సద్వినియోగం చేసుకోవాలని జిల్లా కలెక్టర్ దివాకర టి.ఎస్. అన్నారు. గురువారం ములుగు జిల్లా కలెక్టరేట్ లో సీఎం కప్ రెండవ ఎడిషన్ టార్చ్ ర్యాలీ ని జిల్లా కలెక్టర్ జెండా ఊపి ప్రారంభించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ గ్రామీణ స్థాయి క్రీడాకారులలో ప్రతిభను వెలికి తీయడం కోసం సీఎం కప్ రెండవ ఎడిషన్ సరైన వేదిక అని ఈ అవకాశాన్ని గ్రామీణ స్థాయి యువత విద్యార్థులు సద్వినియోగం చేసుకోవాలని తెలిపారు. ఈ క్రీడాపోటీలకు సంబంధించిన అవగాహన కల్పించడానికి జిల్లా లో ఈ నెల 8 వ తేదీ నుంచి 10వ తేదీ వరకు మూడు రోజుల వరకు, 8వ తేదీన ములుగు జిల్లా కలెక్టరేట్ కార్యాలయంలో ఉదయం 9 గంటల నుంచి 10 గంటల వరకు, జడ్పీహెచ్ఎస్ మల్లంపల్లి పాఠశాలలో 11 గంటల నుంచి మధ్యాహ్నం 12 గంటల వరకు, జడ్పీహెచ్ఎస్ వెంకటాపూర్ పాఠశాలలో, మధ్యాహ్నం రెండు గంటల నుంచి మూడు గంటల వరకు, జడ్పీహెచ్ఎస్ గోవిందరావుపేట్ పాఠశాలలో సాయంత్రం నాలుగు గంటల నుంచి 5 గంటల వరకు, 9వ తేదీన ఐటీడీఏ కార్యాలయంలో ఉదయం 9 గంటల నుంచి 10 గంటల వరకు, జడ్పీహెచ్ఎస్ మంగపేట పాఠశాలలో 11 గంటల నుంచి మధ్యాహ్నం 12 గంటల వరకు, ఏ హెచ్ ఎస్ గర్ల్స్ తాడ్వాయి పాఠశాలలో మధ్యాహ్నం రెండు గంటల నుంచి మూడు గంటల వరకు, 10వ తేదీన జడ్పీహెచ్ఎస్ ముప్పనపల్లి పాఠశాలలో ఉదయం 9 గంటల నుంచి 10 గంటల వరకు, జడ్.పి.హెచ్.ఎస్ వాజేడు పాఠశాలలో 11 గంటల నుంచి మధ్యాహ్నం 12 గంటల వరకు, జడ్పీహెచ్ఎస్ వెంకటాపురం పాఠశాలలో మధ్యాహ్నం రెండు గంటల నుంచి మూడు గంటల వరకు టార్చ్ ర్యాలీ కొనసాగనుంది పేర్కొన్నారు. శాట్స్ ఆధ్వర్యంలో గ్రామ స్థాయి నుంచి రాష్ట్ర స్థాయి వరకు వివిధ స్థాయిల్లో మొత్తం 44 రకాల క్రీడల్లో పోటీలను నిర్వహించడం జరుగుతుందని, ఈ నెల 17 వ తేదీ నుంచి 22 వరకు గ్రామ స్థాయిలో, 28 నుంచి 31 వ తేదీ వరకు వరకు మండల స్థాయి, ఫిబ్రవరి 3 నుంచి 7 తేదీ వరకు నియోజకవర్గ స్థాయిలో, ఫిబ్రవరి 10 నుంచి 14 వరకు జిల్లా స్థాయిలో, ఫిబ్రవరి 19 నుంచి 26 వ తేదీ వరకు రాష్ట్ర స్థాయిలో పోటీలు జరగనున్నాయని తెలిపారు. జిల్లా క్రీడాకారులు ఎక్కువ మెడల్స్ సాధించాలని కోరారు. ఈ కార్యక్రమంలో జిల్లా యువజన క్రీడ అధికారి మలోత్ సర్దార్ సింగ్ , డి ఈ ఓ సిద్ధార్థ రెడ్డి, జిల్లా అథ్లెటిక్స్ అసోసియేషన్ ప్రధాన కార్యదర్శి పగడలా వెంకటేశ్వర్ రెడ్డి, ఇతర అధికారులు, పీడీలు, పిఈటి లు , కోచ్ లు , తదితరులు పాల్గొన్నారు.

# ఐక్యతతో అధికారులు మహా జాతరను విజయవంతం చేయాలి

### అదనపు కలెక్టర్ రెవిన్యూ సి హెచ్ మహేందర్ జి.
### సమ్మక్క సారలమ్మ మహా జాతర విధి నిర్వహణపై జోనల్, సెక్టార్స్ అధికారులకు శిక్షణ.



**ములుగు జిల్లా క్రైమ్ బ్యూరో ప్రభాత వార్త.** సమ్మక్క సారలమ్మ మహా జాతరను జోనల్, సెక్టార్స్ అధికారులు సమన్వయంతో విజయవంతం చేయాలని అదనపు కలెక్టర్ రెవిన్యూ సి హెచ్ మహేందర్ జి అన్నారు. ప్రపంచ ప్రసిద్ధిగాంచిన మేడారం జాతరను పటిష్టంగా నిర్వహించేందుకు జిల్లా యంత్రాంగం ముందస్తు చర్యలో భాగంగా మేడారం జాతరలో విధులు నిర్వహించనున్న జోనల్, సెక్టార్స్ అధికారులకు గురువారం మేడారం హరిత హోటల్ లో అదనపు కలెక్టర్ రెవిన్యూ సి హెచ్ మహేందర్ జి., అదనపు కలెక్టర్ స్థానిక సంస్థలు సంపత్ రావు తో కలసి శిక్షణ ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మేడారం జాతర ప్రాంతాన్ని సమగ్రంగా 12 జోన్లుగా విభజించి, వాటికి సంబంధించిన 62 మంది జోనల్ అధికారులకు, అలాగే 51 సెక్టార్లకు చెందిన 179 మంది సెక్టార్ అధికారులకు నియ మించడం జరిగినదని తెలిపారు. జాతర సమయంలో చేపట్టాల్సిన బాధ్యతలు, నిర్వహణ విధానం, ప్రజల భద్రత, రవాణా నియంత్రణ, పారిశుద్ధం, వైద్య సదుపాయాలు తదితర అంశాలపై అధికారులకు స్పష్టమైన అవగాహన కల్పించారు. శిక్షణ కార్యక్రమంలో భాగంగా ప్రతి అధికారికి స్పష్టమైన మార్గదర్శకాలతో కూడిన ఎస్ఓపి మ్యాన్యువల్‌ను అందజేశామని అదనపు కలెక్టర్ తెలిపారు. జాతర సమయంలో ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా ముందస్తు పక్క ప్రణాళికతో ముందుకు సాగాలని ఆయన సూచించారు. జాతర నిర్వహణలో ఆధునిక సాంకేతికతను వినియోగించ నున్నట్లు తెలిపారు. డ్రోన్ సర్వైలెన్స్ ద్వారా జనసందోహాన్ని పర్య వేక్షించడంతో పాటు, క్షేత్రస్థాయిలో పనిచేస్తున్న అధికారులకు మాస్టర్ కంట్రోల్ రూమ్ ద్వారా ఎప్పటికప్పుడు సమాచారం అందిస్తామని అన్నారు. దీంతో సమస్యలు తలెత్తిన వెంటనే గుర్తించి, తక్షణమే పరిష్కరించే అవకాశం ఉంటుందని ఆయన పేర్కొన్నారు. జంపన్న వాగు ప్రాంతంలో జన సందోహం ఎక్కువగా ఉంటుందని, అధికారులు అప్రమంతగా ఉండాలని, ఎలాంటి ప్రమాదాలు జరగకుండా 3 షిఫ్టుల్లో గజ ఈతగాళ్లు సిద్ధంగా ఉండే విధంగా చూసుకోవాలని అన్నారు. వివిధ శాఖల అధికారులు పరస్పర సమన్వయంతో పనిచేస్తూ జాతరను విజయవంతం చేయాలని, ప్రతి అధికారి తనకు కేటాయించిన బాధ్యతలను నిబద్ధతతో నిర్వర్తించాలని అదనపు కలెక్టర్ అధికారులను ఆదేశించారు. ఈ కార్యక్రమంలో జోనల్, సెక్టార్ అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# ములుగు వార్త

## విద్యుత్ శాఖ అధికారుల "ప్రజా బాట"కార్యక్రమం

### కరెంట్ గోడుపై రైతుల సమస్యలకి స్పందించిన ఎస్ఈ ఆనందరావు. తక్షణ చర్యలకు హామీఇచ్చిన డిఈ పురుషోత్తం. పంట పొలాల వద్దకే వెళ్లి కరెంటు కష్టాలు తీరుస్తున్న అధికారులు



**ములుగు జిల్లా బ్యూరో ప్రభాత వార్త.** విద్యుత్ సరఫరా సమస్యలకు పరిష్కారం చూపాలనే సంకల్పంతో విద్యుత్ శాఖ అధికారులు చేపట్టిన ప్రజాబాట్ల కార్యక్రమంకు ప్రజలు, రైతుల నుండి విశేష స్పందన వస్తుంది. ఇందుకు ప్రత్యక్ష ఉదాహరణగా మంగపేట మండలంలోని కత్తిగూడెం పరిధిలో కూలిపోయిన విద్యుత్ ట్రాన్స్ఫార్మర్ ను ఏటూరు నాగారం డిఈ పురుషోత్తం, సబ్ ఇంజనీర్ వెంకటేష్ పరిశీలించారు. సమస్యను ప్రత్యక్షంగా చూసిన విద్యుత్ శాఖ అధికారులు సమస్య పరిష్కారానికి త్వరగా కృషి చేస్తామని సంబంధిత రైతులకు హామీ ఇచ్చారు.

### ప్రజాబాట పై నమ్మకం పెంచిన డిఈ పురుషోత్తం.

ఈ కార్యక్రమం ద్వారా విద్యుత్ శాఖపై ప్రజల్లో నమ్మకం పెరిగిందని స్థానిక రైతులు అభిప్రాయపడ్డారు. మా సమస్యలు అధికారులే వచ్చి వినడం సంతోషంగా ఉంది" అంటూ పలువురు వినియోగదారులు ప్రశంసలు వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా డిఈ మాట్లాడుతూ ఇలాంటి ప్రజా సమస్యల పరిష్కారానికి కృషి చేస్తామని తెలిపారు.

### విద్యుత్ శాఖ అధికారుల "ప్రజాబాట"తో విద్యుత్ సమస్యలకు చెక్.

గ్రామాలు, పట్టణాల్లో సమస్యల ఉన్న చోటికి వెళ్లిన అధికారులు, వినియోగదారుల సమస్యలను ప్రత్యక్షంగా విని పరిష్కార మార్గానికి అడుగులు వేస్తున్నారు. వ్యవసాయ వినియోగ విద్యుత్ ట్రాన్స్‌ఫార్మర్ వైఫల్యాలు, మీటర్ లోపాలు, తప్పుడు బిల్లులు, తక్కువ వోల్టేజ్, తరచూ కరెంట్ కోతల సమస్య లపై ప్రజలు, రైతులు తమ ఆవేదనను అధికారుల ఎదుట వెల్లడిస్తున్నారు. ఫిర్యాదులను అక్కడికక్కడే నమోదు చేసిన అధికారులు, సమస్యల పరిష్కారానికి తక్షణ చర్యలు తీసుకుంటామని హామీ ఇస్తున్నారు.

## విద్యుత్ శాఖ ఆధ్వర్యంలో ప్రజా బాట.

**వెంకటాపురం అర్బన్ ప్రభాతవార్త:** క్షేత్రస్థాయిలో విద్యుత్ సమస్యల పరిష్కారం కోరకు విద్యుత్ శాఖ ఆధ్వర్యంలో ములుగు జిల్లా ,వెంకటా పురం మండల కేంద్రము లోని విద్యుత్ శాఖ అధికారులు ప్రజా బాట కార్యక్రమం గురువారం చేపట్టారు. విద్యత్ శాఖ అధికారులు ప్రజల వద్దకు నేరుగా వెళ్లి, వారి కరెంటు సమస్యలను (తక్కువ వోల్టేజ్, లూజ్ వైర్లు, బిల్లుల సమస్యలు ,ట్రాన్స్ఫార్మర్ లో లోపాలు వంటివి తెలుసుకుని, అక్కడికక్కడే పరిష్కరించేందుకు చేపట్టిన కార్యక్రమం. నాణ్యమైన విద్యుత్ సరఫరా అందించడం, వినియోగదారులకు భరోసా కల్పించడమే ముఖ్య ఉద్దేశం. విద్యుత్తు సమస్యలపై ప్రజల ఫిర్యాదులు నేరుగా తెలుసుకోవడం పరిష్కరించడం జరుగుతుందని,, లోఓల్టేజ్ సమస్యలు ,బిల్లుల సమస్యలు ట్రాన్స్ఫార్మర్ మరమత్తులు, చెట్లు కొమ్మలు తొలగింపు, వినియోగదారులకు మెరుగైన విద్యుత్ సేవలందించడం, విద్యుత్ శాఖపై నమ్మకం పెంచడం, సమస్యలు ఉన్నవారు ఈకార్యక్రమం సద్వినియోగం చేసుకోవచ్చు అని, 1912 ట్రోల్ ఫ్రీ నెంబర్ ద్వారా కూడా సంప్రదించవచ్చు అని వెంకటాపురం విద్యుత్ శాఖ అధికారులు తెలిపారు.



# చట్టంతో విభేదిస్తున్న పిల్లలలో పరివర్తన కోసం కృషిచేయాలి

ఎస్విపి సూర్య చంద్రకళ, జిల్లా ప్రిన్సిపల్ డిస్ట్రిక్ట్ సెషన్స్ జడ్జి ములుగు.

**ములుగు జిల్లా క్రైమ్ బ్యూరో ప్రభాత వార్త.** జిల్లా కేంద్రంలోని బాల రక్షాభవన్ ప్రాంగణంలో బుధ వారం డిపిఒ ఏ.రమణమూర్తి అధ్యక్షతన బాలల న్యాయ మండలి ప్రారంభోత్సవ కార్యక్రమం నిర్వ హించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా వచ్చిన ములుగు జిల్లా ప్రధాన న్యాయ మూర్తి జస్టిస్ ఎస్విపి సూర్య చంద్రకళ మాట్లా డుతూ నేడు మన ములుగు జిల్లాలో బాలల న్యాయ మండలిని ప్రారంభించడం చాలా సంతోష కరం అని అన్నారు. జిల్లాలోని నేరారోపణ ఎదుర్కొంటున్న 18 సం.ల లోపు వయస్సున్న బాలలకు లేదా వివిధ నేరాల్లో బాధితులైన చిన్నారులకు సంబంధించిన కేసుల విచారణకోసం బాలల న్యాయ మండలిని ఏర్పాటు చేయడం జరిగిందని, ఈ బోర్డు ముందుకు వచ్చే కేసుల్లో విచారణను కనీసం 4 నెలల్లోనే పూర్తి చేయడం జరుగుతుంది, పొడిగించదగిన సహేతుకమైన కారణాలుంటే మాత్రమే గరిష్టంగా 6 నెలలలోపు విచారణ పూర్తి చేయాల్సి ఉంటుం దని వివరించారు. చట్టంతో విభేదిస్తున్న పిల్లల కేసుల సత్వర పరిష్కారమే బాలల న్యాయ మండలి ముఖ్య ఉద్దేశ్య అని తెలిపారు. ప్రతీ 3 నెలలకోసారి ఈ కేసుల స్థితిని డి ఎల్ ఎస్ ఏ సెక్రటరీ, అలాగే హైకోర్ట్ వారు సమీక్షిస్తారని తెలిపారు. పిల్లలకు పోలీస్, కోర్టు, జడ్జి అనే భావన రాకుండా ఆ పరిభాష వాడకుండా, అధికార యంత్రాంగం అంతా ఎలాంటి డ్రెస్ కోడ్



లేకుండా తప్పకుండా సివిల్ డ్రెస్ లో మాత్రమే పిల్లలకు స్నేహపూర్వకమైన వాతావరణం లో కేసుల విచారణ పిల్లలకు కల్పించడం జరుగు తుందని అన్నారు. పిల్లలను నేరస్థులుగా కాకుండా దారి తప్పిపోయి సరిదిద్దాల్సిన అవసరం ఉన్న చిన్నారులుగా చూడాలని, ఇదే బాలల న్యాయ మండలి యొక్క ప్రధాన లక్ష్యం అని అన్నారు. ఈ బోర్డు ద్వారా పిల్లల భవిష్యత్తును దృష్టిలో ఉంచుకొని బోర్డు ముందుకు వచ్చే పిల్లల్లో పరివర్తన తీసుకువచ్చి, వారికి కొత్త జీవనావకాశం ఇవ్వడం కోసం అంతా కలిసి కట్టుగా కృషి చేయాలని సిబ్బందికి సూచించారు. అనంతరం జిల్లా న్యాయ సేవాధికార సంస్థ కార్యదర్శి జస్టిస్ టి.కన్నయ్య లాల్ మాట్లాడుతూ ములుగు జిల్లాలో పనిచేస్తున్న జిల్లా శిశు సంక్షేమ శాఖ, బాలల రక్షణ యూనిట్లు, పోలీసులు, విద్యాశాఖ, వైద్య ఆరోగ్య శాఖ, స్వచ్ఛంద సంస్థలు కలిసి పనిచేస్తే పిల్లలకు సురక్షితమైన భవిష్యత్తు నిర్ధారించగలమన్నారు. ఈ బోర్డు ద్వారా పిల్లల జీవితాల్లో మనమంతా వెలుగు నింపాలని మనస్ఫూర్తిగా కోరు కుంటున్నట్లు తెలిపారు. అనంతరం ములుగు జిల్లా బాలల న్యాయ మండలి మేజిస్ట్రేట్ గా నియమితులైన జస్టిస్ జ్యోత్స్న గుంటి మాట్లాడుతూ జిల్లాలో బాలల న్యాయ మండలి ముందుకు వచ్చే కేసుల సత్వర పరిష్కారానికి కృషిచేస్తానని తెలిపారు. జిల్లా సంక్షేమాధికారి తుల రవి మాట్లాడుతూ బాల రక్షాభవన్ లో బాలల న్యాయ మండలి కార్యాలయాన్ని ప్రారం భించడం చాలా సంతోషకరం అని, ములుగు జిల్లాను బాలలకు స్నేహపూర్వక జిల్లాగా నిర్మించ డంలో ఇది ఒక ముందడుగు అని అభివర్ణించారు. మహిళాభివృద్ధి శిశు సంక్షేమ శాఖ తరపున బోర్డు కార్యకలాపాల నిర్వహణకు సహకరిస్తామని తెలిపారు. ఈ కార్యక్రమానికి సభాధ్యక్షత వహించిన రమణ మూర్తి మాట్లాడుతూ ఈ కార్యక్రమానికి విచ్చేసిన అతిథులకు, ఆయా విభాగాల జిల్లా అధికార యంత్రాంగానికి, సిబ్బంది ప్రతిఒక్కరికీ ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమంలో అదనపు జూనియర్ సివిల్ జడ్జి జస్టిస్ డి. మధులిక తేజ, జె జె బి సోషల్ వర్కర్ మెరుగు సుభాష్, బార్ అసోసియేషన్ అధ్యక్ష కార్యదర్శులు సిహెచ్. వేణుగోపాల చారి, ఆర్ బిక్షపతి, ఎస్పిపి డి. రాంసింగ్, ఏపీపీ కే.శంకర్, డిసిపిఒ జె.ఓంకార్, న్యాయ వాదులు, కోర్టు సిబ్బంది, మహిళాభివృద్ధి శిశు సంక్షేమ శాఖ పరిధిలో పని చేస్తున్న అన్ని విభాగాల అధికారులు సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## ఆన్లైన్‌లో యువతిని వేధిస్తున్న వ్యక్తి అరెస్ట్

కాజీపేట్ మండల్ జనవరి08(ప్రభాతవార్త)



మడికొండ పోలీస్ స్టేషన్ పరిధిలో ఉన్న బట్టుపల్లి గ్రామానికి చెందిన ఒక యువతీ 16/12/2025 వరోజు వచ్చి ఇచ్చిన దరఖాస్తూ ఏమనగా ఒక గుర్తు తెలియని వ్యక్తి తన గురించి ఇంస్టాగ్రామ్ నందు తనకు కాబోయే భర్తకు అతని స్నేహితులకు తన గురుంచి అసభ్యకరంగా అశ్లీల ఫోటోలు వీడియోలు పెడుతున్నారని దరఖాస్తు ఇచ్చారు. ఆ విషయమై మడికొండ పోలీస్ ఇన్స్పెక్టర్, పుల్యాల.కిషన్ కేసు నమోదు చేసి దర్యాప్తు ప్రారంభించగా నేరస్తుడు తాను చేసిన ఆన్లైన్ వేధింపులు బయటపడకుండా ఉండడం కోసం చాలా జాగ్రత్తలు తీసుకుని ఇతరుల వైఫై కనెక్షన్ ద్వారా యువతీ యొక్క కాబోయే భర్తకు అతని స్నేహితులకు వీడియో,ఫోటోలు అమ్మాయి ముఖం మార్పిడి చేసి ఇంస్టాగ్రామ్ నందు అసభ్యకరమైన ఫోటోలు వీడియో లు పంపినాడు. ఇతరుల వైఫై ఉపయోగిస్తే తాను దొరకనని అందువల్ల ఎవరు నేరం చేస్తున్నారో తెలియకుండా ఉంటుందని జాగ్రత్త పడ్డాడు. ఈవిధంగా నేరస్తుడు చాలా జాగ్రత్తగా చట్టానికి దొరకకుండా ఉండడం కోసం ఎన్ని జాగ్రత్తలు తీసుకున్న నిందుతుడిని ఆధునిక సాంకేతిక పరిజ్ఞానం ఉపయోగించి ఎంతో శ్రమకు ఓర్చి నిందితుడిని పట్టుకున్నారు. కాగా నిందితుని పేరు వివరాలు మడికొండ ఇన్స్పెక్టర్, పుల్యాల.కిషన్ తెలుపుతూ అతని పేరు జక్కుల.వంశీ తండ్రి ఓదెలు, వయసు 25 సంవత్సరాలు గ్రామం బట్టుపల్లి అని గుర్తించారు. నిందుతుడికి గతంలో ప్రేమిస్తున్నాను అంటూ అమ్మాయి వెంట పడడంతో అమ్మాయి తిరస్కరించగా అది మనసులో పెట్టుకొని ఆమె పెళ్లి సంబంధం చెడగొట్టడం కోసం ఆన్లైన్ లో ఫోటోలు వీడియోలు పంపాడు. నేరస్తుడు ఎన్ని వన్నాగాలు పన్నినప్పటికి తెలంగాణ పోలీస్ వ్యవస్థ అదునాతన కంప్యూటర్ వ్యవస్థలు కల్గి ఉండడం వలన నేరస్తుడు తప్పించుకునే అవకాశం లేదు. ఈ సందర్భంగా మడికొండ ఇన్స్పెక్టర్,పుల్యాల.కిషన్ మాట్లాడుతూ అమ్మాయిలు సైబర్ నేరగాళ్ళ పట్ల జాగ్రత్తగా ఉండాలని సోషల్ మీడియాకు సంబంధించిన అన్ని ఏపీపీఎస్ నందు తెలిసిన వ్యక్తులతో మాత్రమే తమ అభిప్రాయాలను పంచుకోవాలని గుర్తు తెలియని వ్యక్తులనుండి ఏవైనా వేధింపులు వస్తే వెంటనే సమీపంలో ఉన్న పోలీస్ వారిని సంప్రదించాలని సూచించారు. నిందితుడుని పట్టుకోవడం లో ప్రతిభ కనబరిచిన మడికొండ ఇన్స్పెక్టర్, పుల్యాల.కిషన్ ని ఎస్సై, పి.రాజ్ కుమార్, ఐటీ కోర్,ఎస్సై,కే.సతీష్, ఏ.ఏ.ఓ.,సల్మాన్ పాషా, సిసిపిఎస్, కాన్స్టేబుల్, ఆంజనేయులు, ఇతర సిబ్బందిని ఉన్నతధికారులు అభినందించారు.

## నిరుద్యోగులపై కాంగ్రెస్ సర్కార్ దమనకాండ

ఖండించిన ప్రభుత్వ మాజీ చీఫ్ విప్ దాస్యం వినయ్ భాస్కర్

జనవరి 8, ప్రభాతవార్త, హన్మకొండ టౌన్ :హైదరాబాద్ అశోక్ నగర్లో ఉద్యోగాల నోటిఫికేషన్ ల కోసం శాంతియుతంగా నిరసన ర్యాలీ నిర్వహిస్తున్న నిరుద్యోగుల పై లాఠీ ఛార్జ్ జరిపిన కాంగ్రెస్ రేవంత్ సర్కార్ చర్యను హేయమైనదని, తీవ్రంగా ఖండిస్తున్నానని ప్రభుత్వ మాజీ చీఫ్ హనుమకొండ జిల్లా బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు దాస్యం వినయ్ భాస్కర్ అన్నారు. నిరుద్యోగులను వాడుకొని గద్దెనెక్కిన రేవంత్ రెడ్డి అధికార మదంతో విర్ర విగుతు నిరుద్యోగుల రక్తం కళ్ళ చూస్తున్నాడని విమర్శించారు. కొత్త నోటిఫికేషన్ల రాకపోగా అభయ హస్తం లో ఇచిన హామీలన్నీ నీటి బుడగలై తేలిపోయాయని అన్నారు. ప్రజా పాలన పేరిట ప్రజా వంచనకు పాల్పడుతున్న రేవంత్ సర్కారు కు తగిన గుణపాఠం నేర్పే రోజు దగ్గర పడిందని హెచ్చరించారు. నిర్బంధాలు మాని, నిరుద్యోగ న్యాయమైన డిమాండ్ లను వెంటనే పరిష్కరించాలని, విద్యార్థి నిరుద్యోగులపై లాఠీ ఛార్జ్ చేసిన పోలీసులను సస్పెండ్ చేయాలని డిమాండ్ చేశారు.

## మండలంలో మాల్దీవ్స్ బృందం పర్యటన

భీమదేవరపల్లి: జనవరి 8 (ప్రభాతవార్త)



మండలంలో గురువారం మాల్దీవ్స్ గ్రూప్ పర్యటించారు. మాల్దీవ్స్ అధికారులు స్టడీటూర్ లో భాగంగా భీమదేవరపల్లి మండల ఎంపీడీవో కార్యాలయం, ముల్కనూర్ గ్రామంలోని సహకార పరపతి సంఘం, వంగర గ్రామాలలోని పీవీ నరసింహారావు బాలికల పాఠశాల, కళాశాలను సందర్శించారు.




## చలో వరంగల్‌ను విజయవంతం చేయాలి

ప్రభాతవార్త ఏటూర్ నాగారం జనవరి 8:



ఈనెల 11వ తేదీన హనుమకొండలో నిర్వహించే ఓసి సింహ గర్జన సభను విజయవంతం చేయాలని కోరుతూ ఓసి నాయకులు లు స్థానిక సాయిబాబా ఆలయ ఫంక్షన్ హాల్ లో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా పలువురు మాట్లాడుతూ ఈనెల 11వ తేదీన జరిగే ఓసి సింహ గర్జన సభకు ప్రతి ఇంటి నుంచి ఒకరు హాజరుకావాలని సభను విజయవంతం చేయాలని పలువురు కోరారు. ఈ గర్జన సభలో ఓసీల ఐక్యతను చాటడమే కాకుండా వారి హక్కులను కాపాడుకోవడంతో పాటు పలు అంశాలపై సభలో రాష్ట్ర జాతీయ స్థాయి నాయకులు చర్చించనున్నారు ఏటూరునాగారం మండలం నుంచి సుమారు వందమంది తరలిరావాలని కోరారు. కార్యక్రమంలో ఓసి సంఘాల నాయకులు తుమ్మ మల్లారెడ్డి మోహన్ రెడ్డి కోనేరు నగేష్ మడుగురి నాగేశ్వరరావు బచ్చు సతీష్ వెలగందుల మాధవ్ చావా భాస్కర్ దన్నపునేని కిరణ్ ఎల్లాప్రగడ సూర్యనారాయణ ఎల్లాప్రగడ నాగేశ్వరరావు ఎల్లాప్రగడ రాధాకృష్ణ జాస్తి శ్రీకాంత కిషోర్ మోహన్ రెడ్డి బచ్చు సత్యనారాయణ గంజి స్వామి నాగేశ్వరరావు సాంబశివరావు దుర్గేశ్వరరావు గంజి రమేష్ గుంత రమేష్ తదితరులు పాల్గొన్నారు.

## జ్వాలా చారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో రగ్గుల పంపిణీ.

మంగపేట జనవరి8, ప్రభాత వార్త.



గాదిరాజు ప్రకాశరాజు రమాదేవి దంపతుల సహకారంతో ములుగు జిల్లా ఏటూరునాగారం మండలం లోని చిన్నబోయినపల్లి గ్రామంలోని పలువురు వృద్ధులు, ఏ ఆధారం లేని అభాగ్యులకు జ్వాలా చారిటబుల్ ట్రస్ట్ వారు ఉచితంగా దుప్పట్లను పంపిణీ చేశారు చలి తీవ్రత ఎక్కువగా ఉన్నందున ఆరోగ్యాన్ని కాపాడటమే తమ లక్ష్యం ట్రస్ట్ సభ్యులు పేర్కొన్నారు ఈ కార్యక్రమంలో జ్వాలా చారిటబుల్ ట్రస్ట్ చైర్మన్ కోడెల నరేష్ , ప్రధానకార్యదర్శి మునిగాల రాకేష్, ప్రచారకార్యదర్శి గుగ్గరి మహేష్ సభ్యులు కన్నెబోయిన సంతోష్ పానేం నర్సింహారావు తదితరులు పాల్గొన్నారు.

## గడ్డివాము దగ్ధం

గూడూరు, జనవరి 8, ప్రభాతవార్త

మండలంలోని సీతానాగారం శివారు రెడ్డిపల్లెలో కొమాండ్ల రమణారెడ్డి, సురేందర్‌రెడ్డి సోదరులకు చెందిన గడ్డి వాము గురువారం ప్రమాదవశాత్తు నిప్పంటుకొని దగ్ధమైంది. ఖరీఫ్ వరి కోతల అనంతరం పెట్టిన ఐదెకరాల గడ్డివాము నుండి గురువారం మధ్యాహ్నం వేళ ఒక్కసారిగా పొగలు వ్యాపించి మంటలు రేగడంతో బాధితులు ఇరువురితో పాటు పరిసర ప్రాంత వాసులు పరిగెత్తి మంటలను ఆర్పే ప్రయత్నం చేసారు.




# గ్రామీణ స్థాయి క్రీడాకారులను ప్రోత్సహించేందుకే సీఎం కప్

**ప్రభాతవార్త సుబేదారి:**



గ్రామీణ స్థాయి క్రీడాకారులను ప్రోత్స హించాలని ఉద్దేశంతో రాష్ట్ర ప్రభుత్వం సీఎం కప్ క్రీడలు నిర్వహిస్తుందని ఒలంపిక్ అసోసియేషన్ ఉమ్మడి జిల్లా అధ్యక్షుడు, హనుమకొండ జిల్లా గ్రంధాలయ చైర్మన్ ఎండి అజిజ్ ఖాన్ అన్నారు. సీఎం కప్ 2025 రెండవ ఎడిషన్ టార్చ్ ర్యాలీ గురువారం హనుమకొండలోని జవహర్ లాల్ నెహ్రూ స్టేడియం ఎదుట ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా అజీజ్ ఖాన్ మాట్లాడుతూ గ్రామస్థాయిలో ఔత్సా యిక క్రీడాకారులను వెలుగులోకి తీసుకువచ్చేందుకు సీఎం కప్ పోటీలు నిర్వహిస్తున్నామని తెలిపారు. ఈ క్రమంలో హనుమకొండ జిల్లాలోని ప్రతి గ్రామంలో క్రీడల పై అవేర్నెస్ పెంచేందుకు సీఎం కప్ ర్యాలీ నిర్వహిస్తున్నామని తెలిపారు. సీఎం కప్ టార్చ్ ర్యాలీ రెండు రోజులపాటు హనుమకొండ జిల్లాలోని అన్ని మండలాలలో నిర్వహిస్తున్నమని చెప్పారు. మొదటి రోజు జీఎన్ఎస్ స్టేడియం నుంచి ప్రారంభమైన ర్యాలీ పబ్లిక్ గార్డెన్ అదాలత్, హంటర్ రోడ్డు, నాయుడు పెట్రోల్ పంప్, మామునూర్, వాగ్దేవి ఇంజనీరింగ్ కాలేజ్, ఐనవోలు ఆర్చ్ నుండి జడ్.పి.హెచ్.ఎస్ పున్నేలు, ఐనవోలు, వెంకటాపూర్, వనమాల కనపర్తి, తరాలపల్లి, రాంపేట కడిపికొండ, జిహెచ్ఎస్ కాజీపేట, మడికొండ, ధర్మసాగర్, జానకిపురం, మల్లికుదుర్ల, సోడషపల్లి, వేలేరు, కొత్తకొండ, ముల్కనూర్, భీమదేవరపల్లి, ఎల్కతుర్తి, హసన్ పర్తి మీదుగా జేఎన్ఎస్ కు చేరుకుంటుందని తెలిపారు. అదేవిధంగా ఈ నె 9 వ తేదీన కమలాపూర్ మండలం అంబాల, గూడూరు, లక్షీ     మ్మపూర్, శనిగరం, నడికూడ, పరకాల, కామారెడ్డి పల్లి, శాయంపేట, ఆరేపల్లి, తిరుమలగిరి ఆత్మకూరు, గూడెప్పాడ్, ఊరుగొండ,  ఒగ్లాపూర్, దామెర, ఆరేపల్లి ములుగు రోడ్డు మీదుగా టార్చ్ ర్యాలీ తిరిగి హనుమకొండ లోని జె ఎన్ ఎస్ కు చేరుకుంటుందని చెప్పారు. ఈ కార్యక్రమంలో అదనం కలెక్టర్ రవి, అథ్లెటిక్స్ అసోసియేషన్ జిల్లా అధ్యక్షుడు వరద రాజేశ్వరరావు, రాష్ట్ట కార్యదర్శి సారంగపాణి, తదితరులు పాల్గొన్నారు.

# ధర్మసాగర్ లో సిఎం కప్ 2025 క్రీడా జ్యోతి ర్యాలీ ప్రారంభించిన సర్పంచ్

**ధర్మసాగర్ జనవరి 8 (ప్రభాతవార్త):**



హనుమకొండ జిల్లా ధర్మసాగర్ మండల కేంద్రంలో జిల్లా యువజన క్రీడల అధికారి గుగులోతు అశోక్ కుమార్ ఆధ్వర్యంలో ధర్మసాగర్ మండల విద్యాధికారి రామ్దన్ అధ్యక్షతన సీఎం కప్ 2025 క్రీడల జ్యోతి ర్యాలీని ధర్మసాగర్ సర్పంచ్ మాచర్ల జ్యోతి ఏలియా గురువారం ప్రారంభించారు. ఈ ర్యాలీ ధర్మసాగర్ మండల రెవెన్యూ కార్యాలయము నుండి ప్రారంభించి ధర్మసాగర్ బొడ్రాయి వరకు నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా యువజన క్రీడల అధికారి గుగులోతు అశోక్ కుమార్ మండల విద్యాధికారి రామ్దన్ గ్రామ ప్రధమ పౌరురాలు మాచర్ల జ్యోతి ఏలియా  మాట్లాడుతూ గ్రామీణ క్రీడాకారులలో ఉన్న ప్రతిభ వెలికి తీసేందుకు సీఎం రేవంత్ రెడ్డి సీఎం కప్ క్రీడా పోటీలను గ్రామస్థాయి మండల స్థాయి జిల్లా స్థాయి నియోజకవర్గస్థాయి  రాష్ట్రస్థాయిలలో ఏర్పాటు చేశారని ఈ క్రీడా పోటీలు ఈనెల 17వ తేదీ నుండి ప్రారంభం అవుతాయని  కావున గ్రామీణ క్రీడాకారులు ఈ సదవకాశాన్ని వినియోగించుకొని  క్రీడలలో రాణించాలని ఆసక్తి ఉన్న క్రీడాకారులు ఇంటర్నెట్ కు వెళ్లి  సీఎం కప్ 2025 అని గూగుల్లో టైప్ చేసి ఆన్లైన్లో రిజిస్ట్రేషన్ చేసుకోవాలని ఆన్లైన్లో రిజిస్ట్రేషన్ చేసుకొని క్రీడాకారులు క్రీడలలో పాల్గొనడానికి అనర్హులని కావున తప్పనిసరిగా ఆన్లైన్లో రిజిస్ట్రేషన్ చేసుకున్న వారికి మాత్రమే అవకాశం ఉంటుందని అన్నారు. 40 క్రీడా అంశాలలో సబ్ జూనియర్ సీనియర్ విభాగాలలో పోటీలు ఉంటాయని కావున ఆసక్తి ఉన్న క్రీడాకారులు ఈ సదా అవకాశాన్ని  సద్వినియోగం చేసుకోవాలని అన్నారు. ఈ కార్యక్రమంలో ధర్మసాగర్ ఎస్సై దిలీప్ ఏఎస్ఐ చిట్టిబాబు  జెడ్ పి హెచ్ ఎస్ ధర్మసాగర్ బాలికలు ప్రధానోపాధ్యాయుడు  వెంగళ మురళి మండల ఎస్ జి ఎఫ్ కార్యదర్శి  పిడి మైసయ్య  పిడి శ్రీనాథ్  ఎం వేణు పాల్గునాచారి గణేష్ సత్య పి సరస్వతి దేవి తులసి సరస్వతి దేవి జ్యోతి విద్యార్థిని విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

# సంక్రాంతికి విస్తృత ఏర్పాటు చేసిన ఆర్టీసీ

**జనవరి 8, ప్రభాతవార్త, హన్మకొండ టౌన్**



:తెలంగాణ రాష్ట్ర రోడ్డు రవాణా సంస్థ (టిజిఎస్ ఆర్ టి సి) వరంగల్ రీజియన్, సంక్రాంతి పండుగను పురస్కరించుకుని ప్రయాణికుల సౌకర్యార్థం విస్తృత ఏర్పాట్లు చేసినట్లు ఆర్టిసి వరంగల్ రీజినల్ మేనేజర్ డి.విజయభాను  ఒక ప్రకటనలో తెలియజేశారు. తేదీ 09 01 2026 నుండి 13 01 2026 వరకు (హైదరాబాద్) ఉప్పల్ ఎక్స్ రోడ్స్ నుండి హన్మకొండ, వరంగల్ వైపు సుమారు 650 ప్రత్యేక బస్సు లు న నడప నున్నామని అన్నారు. ఉప్పల్ వద్ద ప్రయాణికులకు ఎలాంటి అసౌకర్యం కలగకుండా, ట్రాఫిక్ సాఫీగా సాగేందుకు అధికారులు, సూపర్వైజర్లు మరియు సిబ్బంది 24 గంటల పాటు అందుబాటులో ఉంటారని అన్నారు. ప్రయాణికుల కోసం అక్కడ తాత్కాలిక బస్ షెల్టర్లు (టెంట్లు), త్రాగునీరు మరియు పబ్లిక్ అడ్రస్ సిస్టమ్ కూడా ఏర్పాటు చేశామన్నారు. అలాగే, పండుగ ముగిసిన తర్వాత తిరుగు ప్రయాణం కోసం తేదీ 16 01 2026 నుండి 20 01 2026 వరకు హన్మకొండ నుండే కాకుండా నర్స ంపేట, మహబూబాబాద్, తొర్రూర్, జనగామ, పరకాల మరియు భూపాలపల్లి బస్టాండ్ల నుండి కూడా రద్దీని క్లియర్ చేయడానికి చర్యలు చేపట్టామన్నారు. ఈ బస్సు లలో మహిళలకు ఖిమహాలక్ష్మి  ్మ ఉచిత ప్రయాణ సౌకర్యంఖి వర్తిస్తుందని, కావున మహిళా ప్రయాణికులు సిబ్బందికి సహకరించాలని కోరారు. సంస్థ ప్రయాణికుల కోసం ఇంతటి భారీ ఏర్పాట్లు చేసినందున, ప్రజలు ప్రైవేట్ వాహనాల్లో ప్రయాణించి ప్రమాదాల బారిన పడకుండా ఆర్టీసీ బస్సుల్లోనే ప్రయాణించాలని విజ్ఞప్తి చేశారు. "ఆర్టీసీ బస్సు లలో ప్రయాణం సురక్షి     తం ప్రైవేట్ వాహనాలలో ప్రయాణం ప్రమాదకరం" అని ఆర్.ఎం డి. విజయభాను ఒక ప్రకటనలో తెలిపారు.

# డిప్యూటీ డైరెక్టర్ గా సిపిఓ బాబురావుకు పదోన్నతి

**డిప్యూటీ సీఎం భట్టి చేతుల మీదుగా ప్రమోషన్ పత్రాలు అందుకున్న బాబురావు.**

**జయశంకర్ భూపాలపల్లి, ప్రభాతవార్త, జనవరి 8:**

జయశంకర్ భూపాలపల్లి జిల్లా సిపిఓ బాబురావు డిప్యూటీ డైరెక్టర్ గా పదోన్నతి పొందారు. గురువారం హైదరాబాద్ లోని ప్రగతి భవన్ లో డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క చేతుల మీదుగా ప్రమోషన్ పత్రాలు అందుకున్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం ప్రణాళిక శాఖలో క్యాడర్ స్ట్రేంత్  చేయడంలో భాగంగా జయశంకర్ భూపాలపల్లి సిపిఓ కార్యాలయంను డిప్యూటీ డైరెక్టర్ గా కార్యాలయంగా అప్ గ్రేడ్ చేసింది. అందులో భాగంగా జిల్లాలో అసిస్టెంట్ డైరెక్టర్ గా సిపిఓ హోదాలో పనిచేస్తున్న బాబురావుకు పదోన్నతి కల్పించి పోస్టింగ్ ఇవ్వడం జరిగింది. డిప్యూటీ డైరెక్టర్ గా పదోన్నతి పొందిన బాబురావు జనవరి నెలలోనే పదవి విరమణ చేయడం గమనార్హం.



# రోడ్డు భద్రతపై అవగాహన కార్యక్రమం

**ధర్మసాగర్ జనవరి 08 (ప్రభాతవార్త ):**

హనుమకొండ జిల్లా వేలేరు మండల కేంద్రంలో రహదారి భద్రత మాసం పురస్కరించుకొని రోడ్డు ప్రమాదాల నివారణపై అవగాహన కార్యక్రమం గురువారం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మండల విద్యాధికారి చంద్రమోళి ఎస్సై సురేష్ నాయక్ సెంట్ ఫ్రాన్సిస్ హై స్కూల్ ప్రిన్సిపల్ ఎర్ర కిరణ్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా వెలేరు ఎస్సై సురేష్ నాయక్ మాట్లాడుతూ రహదారి భద్రత ప్రతి ఒక్కరి బాధ్యత అని తెలిపారు. ద్విచక్ర వాహనదారులుతప్పనిసరిగా హెల్మెట్ ధరించాలని ట్రాఫిక్ నిబంధనలు పాటించడం ద్వారా ప్రమాదాలను నివారించవచ్చని తెలిపారు .మండల విద్యాధికారి చంద్రమోళి మాట్లాడుతూ విద్యార్థులు చిన్న వయసులోనే రోడ్డు భద్రతపై అవగాహన పెంచుకోవాలని సూచించారు. సెయింట్ ఫ్రాన్సిస్ హై స్కూల్ ప్రిన్సిపల్ ఎర్ర కిరణ్ మాట్లాడుతూ రోడ్డుపై ప్రయాణిస్తున్నప్పుడు తీసుకోవలసిన జాగ్రత్తలు పాటించవలసిన నియమాల ప్రతి ఒక్కరికి అవగాహన కలిగి ఉండాలని అన్నారు. అప్పుడే అందరూ సురక్షి     తంగా ఉండగలరని అన్నారు. ఈ కార్యక్రమంలో విద్యార్థులు ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు.

# బస్సులో పోగొట్టుకున్న పుస్తెలతాడును నిజాయితీగా అందించిన కండక్టర్

**జనవరి 8, ప్రభాతవార్త, హన్మకొండ టౌన్**



:ఒక మహిళ ప్రయాణికురాలు ఆర్టీసీ బస్సు లో పోగొట్టుకున్న పుస్తెలతాడును తిరిగి ప్రయాణికురాలికి కండక్టర్ అందించి తన నిజాయితీని చాటుకుంది. వివరాల్లోకి వెళితే  హైదరాబాద్ రామంతపూర్ కి పెరుమాండ్ల రమాదేవి  ఉప్పల్ ఎక్స్ రోడ్ లో వరంగల్ 2 డిపోకు చెందిన ఎలక్ట్రికల్ బస్సు  ఎక్కి స్టేషన్ ఘన్పూర్ లో దిగింది. అయితే తన మెడలో ఉన్న బంగారు వస్తువు పుస్తెలతాడు ఐదు తులాల తాడు తెగిపోయి బస్సు లో కింద పడిపోవడంతో చూసుకోకుండా బస్సు దిగి కొంత దూరం వెళ్ళిపోయింది. తిరిగి తన మెడలో ఉన్న పుస్తెలతాడు కనిపించకపోవడంతో వెంటనే స్టేషన్ ఘన్పూర్ ఆన్ డ్యూటీ కంట్రోలర్ కు తెలియజేయడంతో ఆ కంట్రోల్ వెంటనే బస్సు కండక్టర్ రేణుక స్టాఫ్ నెంబర్ 653299 కు ఫోన్ ద్వారా తెలియజేయడంతో  బస్సు లో తనిఖీ చేసి వస్తువును గుర్తించి హన్మకొండ బస్టాండ్కు రాగానే వరంగల్ 2 డిపో డిపోలో సెక్యూరిటీ సిబ్బందికి అప్పుజెప్పింది. కండక్టర్ కు ఫోన్ ద్వారా సమాచారం తెలుసుకున్న మహిళ వెంటనే వరంగల్ 2 డిపో సెక్యూరిటీ సిబ్బంది వద్దకు వచ్చి విషయం తెలియజేయడంతో సెక్యూరిటీ సిబ్బంది ఆన్ డ్యూటీ కంట్రోలర్ ఆర్.వి. గోపాల్ మరియు కండక్టర్,  ఎలక్ట్రికల్ బస్సు డ్రైవర్ కే. రాజు బ్యాడ్జి నెంబర్ 3047 సమక్షంలో ఆ ప్రయాణికురాలకి తిరిగి అప్ప చెప్పడం జరిగింది.  నిజాయితీగా తన పుస్తెలతాడును తనకు అందించిన కండక్టర్,  డ్రైవర్లకు కృతజ్ఞతలు తెలిపి నిజాయితీకి మరో పేరు ఆర్టీసీ, ఆర్టీసీ సిబ్బంది అని కొనియాడారు. ఈ కార్యక్రమంలో వరంగల్ 2 డిపో సెక్యూరిటీ హెడ్ గార్డ్  డి.ఎల్. రెడ్డి,  సెక్యూరిటీ సిబ్బంది,  ఆర్టీసీ సిబ్బంది పాల్గొన్నారు.

# సమిష్టి భాగస్వామ్యంతో నేరాల నియంత్రణ

## ఎ.వి.వి కళాశాలలో మహిళల భద్రత, టీ సేఫ్ అప్ పై అవగాహన వరంగల్ క్రైమ్ అసిస్టెంట్ కమీషనర్ ఆఫ్ పోలీస్ సదయ్య

వరంగల్ క్రైం జనవరి 8 ప్రభాతవార్త




వరంగల్ షీ టీం మహిళల భద్రత మరియు టీ సేఫ్ అప్ గురించి వరంగల్ లోని ఏవీవీ జూనియర్ కాలేజీ నందు క్రైమ్ ఏసీపీ గారి అవగాహన సదస్సు..... సమిష్టి భాగస్వామ్యంతో నేరాల నియంత్రన సులువుతరం అవుతుందని వరంగల్ క్రైమ్ ఎసిపి సదయ్య అన్నారు. గురువారం స్థానిక ఎ.వి.వి కళాశాలలో మహిళల భద్రత, టీ సేఫ్ అప్ పై అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ సమావేశానికి అయన ముఖ్య అతిదిగా పాల్గొని మాట్లాడుతూ నేరాలు, అఘాయిత్యాలు పెరుగుతున్న నేటి కాలంలో నేరాల అదుపులో తమవంతు బాధ్యతలను నిర్వర్తించాలని అన్నారు. జాగ్రత్తగా మెలగడం వల్ల మహిళల మీద జరిగే నేరాలను అదుపు చేయవచ్చని అన్నారు. విద్యార్థినిలు సైబర్ నేరాలపై అవగాహన కలిగి ఉండాలని కోరారు. అమ్మాయిలు ఫేస్ బుక్, ఇన్ స్టా గ్రామ్, స్నాప్ చాట్, టెలిగ్రామ్ లాంటి సోషల్ మీడియాలో వ్యక్తిగత ఫొటోలు, వివరాలు పంచుకోవడంలో జాగ్రత్త వహించాలని సూచించారు. సైబర్ నేరాల పై, ఒంటరిగా మహిళలు తెలియని ప్రదేశాలకు ప్రయాణం చేయవలసి వచ్చినప్పుడు అందరు టీసేఫ్ ఆప్ ను ఉపయోగించు కోవాలని అన్నారు. మహిళలకు తాము పనిచేసే ప్రదేశాలలో అసభ్యకరంగా ప్రవర్తించే వారి పట్ల, ఆకతాయుల పట్ల జాగ్రత్తగా ఉండాలని, గుర్తు తెలియని వారితో తమ వ్యక్తిగత విషయాలు పంచుకోరాదని సూచించారు. ఎవరైనా మహిళలపై అనుచితంగా, అసభ్యంగా ప్రవర్తించినట్టైతే ధైర్యంగా వెంటనే షీ టీమ్ పోలీస్ వారికి సమాచారం ఇవ్వాలన్నారు. సైబర్ నేరాలు జరిగితే టోల్ ఫ్రీ1930 కి షీ టీమ్ మొబైల్ నంబర్స్ సీపీ వాట్సాప్ నంబర్ 8712685257, సీఐ వాట్సాప్ నెంబర్ 8712685142, ఎస్ఐ వాట్సాప్ నెంబర్ 8712685270కు ఫిర్యాదు చేసిన వారి వివరాలను గోప్యంగా ఉంచి నేరస్థులకు కౌన్సిలింగ్ ఇచ్చి వారిపై చట్టరీత్యా తగు చర్యలు తీసుకుంటామన్నారు. జూనియర్ కాలేజీ ప్రిన్సిపాల్ భుజంగ రెడ్డి, ఉపాధ్యాయులు షీ టీమ్ సీఐ సుజాత, ఎస్. ఐ. యాదగిరి, కానిస్టేబుల్ ఎండి ఇమ్రాన్ ఖాన్, వంశీకృష్ణ తదితరులు పాల్గొన్నారు.

# జెబి కల్చరల్ ఆర్ట్ సోసైటి ఆధ్వర్యంలో సంక్రాంతి పోటీలు

## పోటి లకు సంబంధించిన పోస్టర్న్ ఆవిష్కరించిన రాజనాల శ్రీహరి

వరంగల్ సిటి జనవరి8 ప్రభాతవార్త



తెలంగాణ భాషా సాంస్కృతిక శాఖ సౌజన్యంతో జెబి కల్చరల్ ఆర్ట్ సొసైటీ ఆధ్వర్యంలో సంక్రాంతి సాహిత్య సాంస్కృతిక పోటీలకు సంబంధించిన గోడ పత్రిక ను గ్రేటర్ వరంగల్ కాంగ్రెస్ వర్కింగ్ ప్రెసిడెంట్ రాజనాల శ్రీహరి చేతుల మీదుగా ఆవిష్కరించారు.గ్రామీణ సంస్కృతి,వ్యవసాయ జీవన విధానానికి ప్రతిబింబించే సంక్రాంతిని పురస్కరించుకొని సాంస్కృతిక కార్యక్రమాలను నిర్వహించడం పట్ల రాజనాల శ్రీహరి అభినందించారు.తెలుగు భాష ఔన్నత్యాన్ని రాబోయే తరాలకు అందించే విధంగా సంస్థ కృషి చేయడాన్ని తోట హరీష్ (తెలంగాణ బులియన్ జ్యువలరీ అండ్ జెంట్స్ ఫెడరేషన్ స్టేట్ జాయింట్ సెక్రెటరీ !! కాంగ్రెస్ రాష్ట్ర నాయకులు) కొనియాడారు.సంస్థ వ్యవస్థాపక అధ్యక్షులు జడల శివ హరిత మాట్లాడుతూ ఈనెల 10వ తేదీ శనివారం ఉదయం 10 గంటల నుండి వరంగల్ నగరంలోని పోతన విజ్ఞాన పీఠం ఆడిటోరియం లో నిర్వహించడం జరుగుతుంది.వ్యాసరచన (అంశము: ప్రగతి పథంలో దేశాభివృద్ధి) చిత్రలేఖనం (అంశము: సమైక్య భారతి) కవితలు (అంశము: సంక్రాంతి విశిష్టత విశేషము) ముగ్గుల పోటి రంగవల్లులు (అంశము: గొబ్బెమ్మలు హరిదాసు గంగిరెద్దుల,పతంగులు సంక్రాంతి శోభ దృశ్యాలు) పోటీలు నిర్వహిస్తున్నామని తెలిపారు.ఈ కార్యక్రమంలో పాల్గొన్న వారికి అందరికీ ప్రశంసా పత్రంతో పాటు ప్రతిభ కనబరిచిన వారికి ప్రథమ ద్వితీయ తృతీయ బహుమతులు అందజేయనున్నట్లు తెలిపారు.పోటీల్లో ఎటువంటి రుసుము లేకుండా పాల్గొనవచ్చునని తెలిపారు.కాబట్టి మహిళలు విద్యార్థులు కవులు కళాకారులు పాల్గొనాలని తెలిపారు.ఈ కార్యక్రమంలో నాట్యాచార్యులు భుజంగరావు,ఎంఎస్ఎ జ్యువెలర్స్ అధినేత ఎండి అమీర్,గరిమెళ్ళ మదన్ రావు,పిఆర్ ప్రసాద్,రజిత, తదితరులు పాల్గొన్నారు.

## ఉమ్మడి వరంగల్ జిల్లాలో ఎమ్మార్పీఎస్

# సర్పంచ్‌ల సన్మాన ఆహ్వాన సభకు ఇన్విటేషన్ కార్డ్ ఆవిష్కరణ

## ఎమ్మార్పీఎస్ రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ కేదాసి మోహన్

గీసుగొండ ప్రభాతవార్త.



ఈరోజు వరంగల్ లోని కాశిబుగ్గ మున్సిపల్ కమిటీ హాల్ లో ఎమ్మార్పీఎస్ వరంగల్ జిల్లా అధ్యక్షు లు నమ్మిండ్ల క్లైమెంట్ మాదిగ అధ్యక్షతన ఉమ్మడి ఎమ్మార్పీఎస్ జిల్లాల అధ్యక్షులా సమావేశం జరిగింది .ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా ఎమ్మార్పీఎస్ రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ కేదాసి మోహన్ పాల్గొని తెలంగాణ సర్పంచుల సన్మాన మహోత్సవ ఆహ్వాన సభ ఇన్విటేషన్ కార్డులను ఆవిష్కరించారు .కార్యక్రమాన్ని ఉద్దేశించి మాట్లాడుతూ 21126 రోజున నాగోల్ మెట్రో ఉప్పల్ భగాయాత్ హైదరాబాద్ శిల్పారామంలో జరిగే సర్పంచుల సన్మాన కార్యక్రమాన్ని ఎమ్మార్పీఎస్ రాష్ట్ర అధ్యక్షులు గౌ. శ్రీ. మేడి పాపన్న ఆధ్వర్యంలోరాష్ట్రవ్యాప్తంగా స్థానిక సర్పంచుల ఎలక్షన్లో గెలుపొందిన మాదిగ సర్పంచ్లను ,ఉపసర్పంచ్లను గౌరవంగా సన్మానించడం జరుగుతుంది .ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా రాష్ట్ర మంత్రివర్యులు దామోదర్ నరసింహ మరియు రాష్ట్ర మంత్రివర్యులు అడ్లూరి లక్ష్మణ్ హాజరవుతున్నారు .గనుక అందరూ అన్ని జిల్లాలలో సర్పంచులను ఆ వేదికకు తీసుకురావాల్సిన బాధ్యత ఉమ్మడి జిల్లాల అధ్యక్షులకు రాష్ట్ర ఆదేశాల మేరకు పిలుపునిస్తున్నానని ఆయన అన్నారు .ఎమ్మార్పీఎస్ వరంగల్ జిల్లా అధ్యక్షులు నమిండ్ల క్లైమెంట్ మాదిమాట్లాడుతూ 21 తారీకు జరిగే సర్పంచుల సన్మాన మహోత్సవం కార్యక్రమానికి నియోజకవర్గ ల నుండి మండలాల నుండి గ్రామాల నుండి నూతనంగా ఎన్నికైన సర్పంచులను కలిసి ఇన్విటేషన్ కార్డు ఇచ్చి వారిని ఆహ్వానించి ఆరోజు సర్పంచులు ఉప సర్పంచ్లను అందర్నీ ఒకే వేదికపై తీసుకు రావలసిన బాధ్యత మనందరి నాయకులపై ఉందని తెలిపారు. ఇట్టి సమావేశంలో భాగంగా విశిష్ట అతిథులుగాఎమ్మార్పీఎస్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి అరపెల్లి బాబు రాష్ట్ర ఉపాధ్యక్షులు పొలిమారి బాలస్వామి పాల్గొన్నారు ఈ కార్యక్రమంలో హన్మకొండ జిల్లా అధ్యక్షులు గంగారపు సుమన్ జనగామ జిల్లా అధ్యక్షులు మేడ స్వామిఎమ్మార్పీఎస్ వరంగల్ వర్కింగ్ ప్రెసిడెంట్ కొమ్ముల బిక్షపతి నర్సంపేట పట్టణ ఇంచార్జ్ ఆకుల పెళ్లి ఉప్పలయ్య దుగ్గొండి మండల అధ్యక్షులు గూడపు అమరేందర్ అధికార ప్రతినిధి నల్ల బాబురావు గీసుకొండ మండల అధ్యక్షులు బరిగల యాకూబ్ జిల్లా ముఖ్య నాయకులు విద్యాసాగర్ తదితరులు పాల్గొన్నారు.




# మొగిలి చెర్లలో రక్తదాన శిబిరం ఏర్పాటు

గీసుగొండ, ప్రభాత వార్త.




గీసుగొండ మండలంలోని 15 వ డివిజన్ మొగిలిచర్ల గ్రామంలో నేతాజీ సర్వీస్ టీమ్ సభ్యులు కొత్త పల్లి రమణ గత నెలలో రోడ్డు ప్రమాదంలో మరణించారు.నేతాజీ సర్వీస్ టీమ్ కార్య దర్శి బరుపటి అనిల్ కుమార్ మాట్లాడుతూ ఆపదలో ఉన్న వారు రక్తం కావాలి అనగానే నెనున్నానని ముందుకు వచ్చే రమణ మా మధ్య లేకపోవడం కుటుంబ సభ్యులకు ,నేతాజీ సర్వీస్ టీమ్ కు తీరని లోటు అన్నారు. తాను ఏ లాంటి పరిస్థితిలో ఉన్న కూడా ప్రతి 4 నెలల ఒకసారి ఆపద లో ఉన్న వారికి రక్త దానం అందిస్తూ, మేము చేస్తున్న సేవ కార్యక్రమాలలో ముందుండే వాడు..ప్రతి ఒక్కరినీ ఆప్యాయత తో పలకరిస్తూ నలుగురికి ఆదర్శంగా ఉండే రమణ జ్ఞాపకంగా తన ఊరిలోనే రక్త దానం శిబిరాన్ని ఏర్పాటు చేయాలని టీమ్ అధ్యక్షులు శంకర్ గారి ఆదేశాల మేరకు ఈరోజు ముందుండి ఈ రక్త దానం శిబిరాన్ని ఏర్పాటు చేయడం సంతోషంగా ఉందన్నారు.. నేతాజీ సర్వీస్ టీమ్ యువకులు 33 యూనిట్ల రక్తాన్ని ఎంజీఎం బ్లడ్ బ్యాంక్ మెడికల్ ఆఫీసర్ రాంబాబు శ్రీనివాస్ సిబ్బంది కి అందించడం జరిగింది.ఈ కార్యక్రమంలో నేతాజీ సర్వీస్ టీమ్ ఉపాధ్యక్షులు మండసాయి ,కిరణ్,మహేష్,రంజిత్,కౌశిక్,వజీర్,నాగరాజు యువకులు పాల్గొన్నారు.

# కుటుంబ నియంత్రణ క్యాంపు ప్రారంభించిన డాక్టర్ సాంబశివరావు

వరంగల్ సిటి జనవరి8 ప్రభాతవార్త

వరంగల్ నగరంలోని సికిఎం ఆసుపత్రి అనుబంధమైన ఉర్సు ఆసుపత్రి లో పురుషులకు కుటుంబ నియంత్ర క్యాంపు నిర్వహించారు.ఈ క్యాంపు ను జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ సాంబశివరావు ప్రారంభించారు. ఈ సందర్భంగా డాక్టర్ బి సాంబశివరావు మాట్లాడారు. పురుషులకు చేసే వేసెక్టమీ ఆపరేషన్ సాధారణమైనది. ఎలాంటి కోత కుట్లు లేకుండా రెండు నిమిషాలలో నిర్వహించే ఆపరేషన్ అని తెలిపారు.ఈ ఆపరేషన్ చేసుకోవడం వలన పురుషులలో ఎలాంటి వైకల్యము రాదని,వాళ్లు సాధారణమైన జీవితము గడపవచ్చని, పురుషునిగా కుటుంబ బాధ్యత నిర్వహించవచ్చునని తెలిపారు.గతంలో ప్రజలు స్వచ్ఛందంగా ముందుకు వచ్చి ఆపరేషన్ చేయించుకొని సాధారణమైన జీవితం గడుపుతున్నారని, ఎలాంటి సమస్యలు రాలేదని తెలిపినారు.పురుషులు ముందుకు వచ్చి వేసేక్టమీ ఆపరేషన్ చేయించుకోవాలని కోరారు.ఈ క్యాంపు లో కుటుంబ నియంత్రణ కోసం 24 మంది పురుషులు పేరు నమోదు చేసుకున్నారు.డాక్టర్లు కృష్ణా రావు,కార్తీక్ లు శాస్త్ర చికిత్స లను విజయవంతం చేశారు.ఈ కార్యక్రమంలో మాత శిశు సంరక్షణ కార్యక్రమం అధికారి డాక్టర్ విజయకుమార్,స్థానిక వైద్యాధికారి డాక్టర్ ప్రతీక్, డిప్యూటీ డెమో,సంబంధిత సిబ్బంది పాల్గొన్నారు.



# పీఎం శ్రీ పాఠశాలల నిధుల వినియోగంపై సమీక్ష

**- పనులు త్వరగా పూర్తిచేయాలి**

**ప్రభాతవార్త ప్రతినిధి, జనగామ :**

పీఎం శ్రీ పాఠశాలలు వాటికి కేటాయించిన నిధులుసంపూర్ణంగా వినియోగించుకోవాలని జిల్లా అదనపు కలెక్టర్ పింకేష్‌కుమార్ తెలిపారు. జిల్లా ఐడిఓసి సమావేశ హాలులో అదనపు కలెక్టర్, జిల్లా విద్యాశాఖ అధికారి పింకేష్ కుమార్, హైదరాబాద్ సైట్ జాయింట్ డైరెక్టర్ ఎస్.విజయలక్ష్మి ఆధ్వర్యంలో గురువారం విద్యాశాఖ జిల్లా స్థాయి సమావేశంతోపాటు పీఎం శ్రీ పాఠశాలల నిధుల వినియోగంపై సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా విద్యాశాఖ లోని అపార్, ఎంబీయు, ఎఫ్ఎల్ఎన్, ఖాన్ అకాడమీ, ఫిజిక్స్ వాలా, భౌతిక వసతులు,



విద్యుత్ సౌకర్యం, నిర్మాణాలు వంటి వివిధ అంశాల సమీక్ష నిర్వహించారు. అనంతరం అదనపు కలెక్టర్, విద్యాశాఖ అధికారి పింకేష్‌కుమార్ మాట్లాడుతూ గత నెలతో పోలిస్తే జిల్లాపురోగతి సాధించింది కానీ ఇంకా ముందుకు సాగాలన్నారు. వచ్చే రెండు నెలలు ఫిబ్రవరి ఎఫ్ఎల్ఎస్ సర్వే ఉన్నందున మార్చ్‌నెల పదవ తరగతి పరీక్షల దృష్ట్యా చాలాకీలకం కావున అన్ని పనులు జనవరిలోగా పూర్తి చేయాలని సూచించారు. పీఎంశ్రీ పాఠశాలలు వాటికి కేటాయించిన నిధులు సంపూర్ణంగా వినియోగించుకోవాలన్నారు. ఈ సందర్భంగా రాష్ట్ర పరిశీలకులు విజయలక్ష్మి మాట్లుడుతూ జిల్లా విద్యాశాఖ పురోగతి బాగుందన్నారు. పీఎం శ్రీ పాఠశాలల ప్రిన్సిపాళ్ళు, ప్రధానోపాధ్యాయులు తమ బిల్లులకి సంబంచిన నివేదికలు సమర్పించి సందేహాల నివృత్తి చేసుకున్నారు. ఈ కార్యక్రమంలో ఏడీ సత్యనారాయణ మూర్తి, రాష్ట్రస్థాయి కోఆర్డినేటర్లు అర్జున్, రాష్ట్ర క్వాలిటీ కోఆర్డినేటర్ శ్రీనాథ్, రాష్ట్ర పీఎం పోషన్, జిల్లా కోఆర్డినేటర్లు, ఎంఈఓలు పాల్గొన్నారు.

# అన్నివిభాగాలు సమన్వయంతో పనిచేయాలి

**ప్రభాతవార్త ప్రతినిధి, జనగామ :**

ప్రజలకు అందుతున్న సేవలు మరింత మెరుగుపడేలా అన్నివిభాగాలు సమన్వయంతో పనిచేయాలని జిల్లా అదనపు కలెక్టర్ పింకేష్‌కుమార్ సంబంధిత అధికారులకు సూచించారు. గురువారం స్టేషన్‌ఘన్‌పూర్ మున్సిపాలిటీ పరిధిలో స్థానికసంస్థల అదనపు కలెక్టర్ పింకేష్ కుమార్ మున్సిపల్ కార్యాలయాన్ని పరిశీలించి, సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా మున్సిపాలిటీలో కొనసాగుతున్న అభివృద్ధి పనులు, పారిశుధ్య నిర్వహణ, త్రాగునీటి సరఫరా, ప్రజాసేవల అమలు, పెండింగ్ పనుల స్థితిగతులు తదితర అంశాలపై ఆయన విపులంగా సమీక్షించారు. ప్రజలకు అందుతున్నసేవలు మరింత



మెరుగుపడేలా అన్నివిభాగాలు సమన్వయంతో పనిచేయాలని సంబంధిత అధికారులకు సూచించారు. తదుపరి అదనపు కలెక్టర్ జడ్పీహెచ్ఎస్ ఘనపూర్‌స్టేషన్‌లో పోలింగ్ స్టేషన్లు, డిస్ట్రిబ్యూషన్ రిసెప్షన్ సెంటర్ (డీఆర్‌సీ) కౌంటింగ్‌సెంటర్ ఏర్పాట్లను పరిశీలించారు. పోలింగ్ నిర్వహణకు అవసరమైన మౌలిక వసతులు, భద్రతా చర్యలు, త్రాగునీరు–శౌచాలయ సదుపాయాలు, క్యూలైన్ నిర్వహణ, సిబ్బంది ఏర్పాట్లు వంటి అంశాలను ఆయన సమగ్రంగా పరిశీలించారు. ఎన్నికల ప్రక్రియ సజావుగా, శాంతియుతంగా పారదర్శకంగా నిర్వహించేందుకు అన్ని ఏర్పాట్లు పూర్తిగా సిద్ధంగా ఉంచాలని అధికారులను ఆదేశించారు. ఈ సందర్భంగా అదనపు కలెక్టర్ మాట్లాడుతు ఎన్నికల ప్రక్రియలో ఎలాంటి లోపాలు లేకుండా అధికారులు పూర్తి బాధ్యతతో విధులు నిర్వహించాలని స్పష్టం చేశారు. ఈ పరిశీలన కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్, ఘనపూర్‌స్టేషన్, తహసీల్దార్, పబ్లిక్ హెల్త్‌శాఖ డీఈ అండ్ ఎఈ, సంబంధిత లైన్ డిపార్ట్‌మెంట్ అధికారులు పాల్గొన్నారు.

---

# ఫోర్‌ట్వంటీ హామీలపై నిలదీస్తాం..

–సర్పంచ్‌ల ఫోరం అధ్యక్షుడు ఫెరోజ్

**బచ్చన్నపేట, జనవరి 8 ప్రభాతవార్త :**

జనగామలో కేటీఆర్ పర్యటన సందర్భంగా కాంగ్రెస్ ప్రభుత్వాన్ని ప్రజాక్షేత్రంలో నిలదీస్తామని బీఆర్ఎస్ నేతలు ప్రకటించగా దీనిపై మండలకాంగ్రెస్ నాయకులు విమర్శలు చేయడాన్ని తీవ్రంగా ఖండిస్తూ మండల సర్పంచ్ ఫోరం అధ్యక్షుడు ఫెరోజ్ ఘాటు వ్యాఖ్యలు చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కాంగ్రెస్ ఇచ్చిన 420హామీల అమలుపై ప్రజల్లో తీవ్రఅసంతృప్తి ఉందని, సన్నవడ్లకు ఇచ్చే బోనస్ ఎక్కడికి పోయిందని ప్రశ్నించారు. రైతులకు ఇవ్వాల్సిన రైతుభరోసా పథకం ఎగనామం చేశారని, కామారెడ్డి బీసీ డిక్లరేషన్ ఏమైందని నిలదీశారు. మహాలక్ష్మిపథకం పేరుతో 2500 మహిళా పెన్షన్ పథకం పెట్టుకున్నారని, తులం బంగారం పథకం అటకెక్కిందని విమర్శించారు. రాహుల్ గాంధీ, రేవంత్ రెడ్డిని ప్రజాక్షేత్రంలో నిలదీస్తామని స్పష్టం చేశారు. మండల కాంగ్రెస్ నాయకులు కేటీఆర్‌ను విమర్శించే స్థాయిలో లేరని, ముందు తె వ



పార్టీ హామీల అమలుపై సమాధానంచెప్పాలని డిమాండ్ చేశారు. మీ స్థాయిని తెలుసుకొనిమాట్లాడాలని కాంగ్రెస్ నాయకులకు హెచ్చరించారు. రాబోయే ఎంపీటీసీ జెడ్పీటీసీ ఎన్నికల్లో మండలంలోని అన్ని స్థానాలను బిఆర్ఎస్ జెండా ఎగరవేస్తామని ఆయన ధీమావ్యక్తం చేశారు.

# టెన్త్ విద్యార్థులకు అభ్యసన దీపికల పంపిణీ

**బచ్చన్నపేట, జనవరి 8 ప్రభాతవార్త :**

జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల కొడ్వటూరులో నూతనంగా ఎన్నికైనటువంటి గ్రామ సర్పంచ్, ఉప సర్పంచ్, వార్డ్ మెంబర్స్ అందరు పాఠశాలలను సందర్శించారు. ఈ సందర్భంగా పాఠశాల పదవ తరగతి విద్యార్థులకు లాంగ్వేజ్ అభ్యసన దీపికలను వారి సమక్షంలో పంపిణీ చేశారు. అనంతరం ప్రధానోపాధ్యాయులు నరసింహ స్వామి అతిథి భోజనాన్ని అతిథులకు విద్యార్థిని విద్యార్థులకు అందించారు. కార్యక్రమంలో ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయబృందం గ్రామసర్పంచ్ నీల కవిత మురళిను, ఉప సర్పంచ్ గంగం దయాకర్‌రెడ్డి, వార్డ్ మెంబర్లు స్వరూప, శివకుమార్, మాధవి, రమ్య, బాల సిద్ధులు, నాగరాజు, రవికుమార్, మానస,



రమేష్ ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా సర్పంచ్ నీలంకవిత మాట్లాడుతూ పాఠశాల అభివృద్ధిలో తమవంతు పాత్ర ఎల్లప్పుడూ ఉంటుందని, పాఠశాల కావలసినటువంటి మౌళిక వసతులను ఎప్పటికప్పుడు మానిటర్ చేసుకుంటూ అభివృద్ధి పథంలో ముందుకు తీసుకువెళ్తానని అన్నారు. ఉన్నత పాఠశాలలో వచ్చే విద్యాసంవత్సరంలో బడిబాట కార్యక్రమంలో గ్రామపంచాయతీ పాలకవర్గ సభ్యులు పాల్గొని విద్యార్థుల నమోదును పెంచడంలో కృషిచేస్తాం అని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో ఎపిసి చైర్మన్ కె.అంజమ్మ, ఉపాధ్యాయులు యాదగిరి, కిషన్, మహ్మద్ అంకుషావలీ, రఘుమూర్తి, ప్రభాకర్, సిద్ధులు, తార తదితరులు పాల్గొన్నారు.

## జనగామ వార్త



## ఓసీల సింహగర్జన సభ జయప్రదం చేయాలి



**తరిగొప్పుల, జనవరి 8 ప్రభాతవార్త :**

ఓసీ కులాల సమస్యల పరిష్కారంకై ఈనెల 11న హన్మకొండ ఆర్ట్స్ అండ్ సైన్స్ కళాశాలలో జరిగే ఓసి సింహగర్జన భారీ బహిరంగ సభకు ఓపెన్ కేటగిరి కులాలు తరలి రావాలని జేఏసీ జిల్లా అధ్యక్షుడు చాడ వెంకటరెడ్డి పిలుపునిచ్చారు. తరిగొప్పుల మండలకేంద్రంలో గురువారం వాల్‌పోస్టర్ ఆవిష్కరించిన అనంతరం ఆయన మాట్లాడుతూ జాతీయ రాష్ట్రస్థాయిలో ఓసి కమిషన్ ఏర్పాటు చేయాలని, విద్యార్థులకురాత పరీక్ష అర్హతకు 90మార్కుల నుండి 70మార్కులకు తగ్గింపు చేయాలని, రెడ్డి వర్గంలో కూడా పేద ప్రజలు ఉన్నారని, అందరికీ సమాన అవకాశాలు కల్పించినప్పుడే ప్రజలకు సమాన ఫలాలు దక్కుతాయని తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా ఉపాధ్యక్షుడు ఆరుట్ల నరసింహ రెడ్డి, మండల అధ్యక్షుడు మహిపాల్‌రెడ్డి, గ్రామ సర్పంచ్ అర్జులజ్యోతి మధుసుదన్ రెడ్డి, పింగిలి వేణుగోపాల్ రెడ్డి, పింగిలి రాజిరెడ్డి, చెప్పల సతీష్‌శర్మ, లక్ష్మీనారాయణ, మాశెట్టి వేణుగోపాల్, ఇంద్రారెడ్డి, పోషిరెడ్డి, అంజిరెడ్డి. గూడెల్లి కరుణాకర్ రెడ్డి, పెద్దలు పాల్గొన్నారు.

## ఛలో వరంగల్ ఓసీల సింహగర్జన సభ విజయవంతం చేయండి



**నర్మెట, జనవరి 8 ప్రభాతవార్త :**

హన్మకొండ ఆర్ట్స్ అండ్ సైన్స్ కళాశాలలో ఆదివారం ఉదయం 11 గంటలకు ఏర్పాటు చేసిన ఓసి జేఏసీ సింహ గర్జన భారీ బహిరంగ సభను విజయవంతం చేయాలని జిల్లా అధ్యక్షులు చాడ వెంకటరెడ్డి అన్నారు. ఈ సందర్భంగా నర్మెట మండలకేంద్రంలో వాల్‌పోస్టర్‌ను ఆవిష్కరించిన ఆయన మాట్లాడారు. జాతీయ రాష్ట్రస్థాయిలో ఓసి కమిషన్ ఏర్పాటు చేయాలని, విద్యార్థులకురాత పరీక్ష అర్హతకు 90మార్కుల నుండి 70మార్కులకు తగ్గింపు చేయాలని, రెడ్డి వర్గంలో కూడా పేద ప్రజలు ఉన్నారని, అందరికీ సమాన అవకాశాలు కల్పించినప్పుడే ప్రజలకు సమాన ఫలాలు దక్కుతాయని తెలిపారు. కార్యక్రమంలో ఆరుట్ల నరసింహారెడ్డి, జోగిపర్తి ఉపేందర్, మనోహర్, రంగరాజు, వెంకటరమణారావు, చిర్రా వెంకట్‌రెడ్డి, చిర్ర మైపాల్‌రెడ్డి, పాతూర్ మధుసూదన్‌రెడ్డి, విక్రం గుప్త, ఆమడపు అనంతరెడ్డి, పాతూరి మధుసూదన్ రెడ్డి, కరుణాకర్ రెడ్డి, పెనింటి రాజిరెడ్డి, బందెల శేఖర్‌రెడ్డి, ఐలేని నరేందర్‌రెడ్డి, బర్రె ఉపేందర్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## లింగంపల్లి అభివృద్దే నా ధ్యేయం

**బచ్చన్నపేట, జనవరి 8 ప్రభాతవార్త :**



లింగంపల్లి గ్రామం అభివృద్ధి కోసం నిరంతరం పాటుపడుతూ అభివృద్ధి మార్గమే నా ధ్యేయం అని లింగంపల్లి గ్రామ సర్పంచ్ మద్దికుంట రాధాకృష్ణారెడ్డి అన్నారు. సర్పంచ్ ఎన్నికల్లో ఇచ్చినమాట ప్రకారం 7వ వార్డులో బోరువేసి మోటర్ ఫిట్ చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో సర్పంచ్ మద్దికుంట రాధాకృష్ణారెడ్డి, ఉపసర్పంచ్ మెడబోయిన నవీన్, మాజీ సర్పంచ్ కుందన మల్లేశం, వార్డు మెంబర్లు, బిఆర్ఎస్ ముఖ్య కార్యకర్తలు లింగంపల్లి ప్రజలు పాల్గొన్నారు.

# సిపిఐ శతజయంతి సభకు తరలాలి

**నర్సంపేట, జనవరి 8, ప్రభాతవార్త**

సంఘటిత, అసంఘటిత రంగంలోనీ కార్మికులు,హమాలీలు, కూలీలంతా సిపిఐ వందేళ్ళ జయంతి సందర్భంగా జనవరి 18న ఖమ్మంలో జరిగే సభకు తరలిరావాలని మునీశ్వర్ అన్నారు. నర్సంపేట పట్టణం నెహ్రూ నగర్ లో జెండా ఆవిష్కరణ చేసిన అనంతరం బీసీ హక్కుల సాధన సమితి జిల్లా ఆఫీసు బేరర్ ఇల్లందుల సాంబయ్య అధ్యక్షతన జరిగిన సమావేశంలో బీసీ హక్కుల సాధన సమితి జిల్లా ప్రధానకార్యదర్శి చింతకింది కుమారస్వామి, రజక సమాఖ్య జిల్లా ప్రధానకార్యదర్శి ఆరెల్లి ప్రభాకర్ లతో కలిసి మునీశ్వర్ మాట్లాడుతూహమాలి ఇతర కార్మికులు, మహిళా కార్మికుల సమస్యలపై నిరంతరం పోరాడుతున్న ఏఐటీయూసీ



ఖమ్మంలో జరిగే సిపిఐ సభ జయప్రదం చేయడానికే ఈ సమావేశం ఇతర సామాజిక సంఘాలతో కలిసి నిర్వహిస్తున్నట్టు చెప్పారు. చింతకింది కుమారస్వామి, ఆరెల్లి ప్రభాకర్ లు మాట్లాడుతూ సకల రంగాల్లో బీసీల వాటా బీసీలకు దక్కాలనీ సిపిఐ బీసీల రిజర్వేషన్ల ఇతర హక్కుల కోసం నిలబడిందన్నారు. అలాంటి సిపిఐ ఈ దేశంలో ఏర్పడి వందేళ్ళు పూర్తి చేసుకొన్న సందర్భంగా బీసీలంతా ఖమ్మం సభలో పాల్గొని జయప్రదం చేయాలని కోరారు. అనంతరం సంకరనేని బాలనర్సయ్య , అన్నం వీరాస్వామి, కందికొండ సాంబయ్య, ఇల్లందుల సాంబయ్య సీనియర్ కమ్యూనిస్టు నాయకులకు పూల మాలలు వేసి శాలువాలతో ఘణంగా సత్కరించారు. ఈ సమావేశంలో వేమునూరి వెంకటాచారి, జన్నారం మొగిళి, జగన్నాథుల రమేష్, ఆవుల నరేందర్, గుంటోజు పూజ, ఆవుల విజయలక్ష్మి, గువ్వా బుచ్చక్క, ఎస్ కే యాఖుబీ, ముత్యాల పద్మఎడ్ల నాగులు రమేషు బిక్షపతి కందికొండ సాంబయ్య కుమారస్వామి ఆకుల రెడ్డయ్య చీకటి పాని తదితరులు పాల్గొన్నారు.

# టీఎస్ యుటిఎఫ్ క్యాలెండర్ మరియు డైరీ ఆవిష్కరణ

**నర్సంపేట, జనవరి 8, ప్రభాతవార్త**

మండలంలోని జెడ్పిహెచ్ఎస్ గురిజాల పాఠశాల ఆవరణంలో టీఎస్ యుటిఎఫ్ క్యాలెండర్, డైరీలను మండల విద్యాశాఖ అధికారి కొర్ర సారయ్య, జెడ్పిహెచ్ఎస్ గురిజాల ప్రధానోపాధ్యాయులు పాల వెంకటేశ్వర్లు సంయుక్తంగా ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఎంఈఓ మాట్లాడుతూ ప్రభుత్వ విద్యావ్యవస్థను సంరక్షించుకోవడానికి ఉపాధ్యాయులు అంకితభావంతో కృషి చేయాలని అన్నారు. విద్యార్థిని విద్యార్థుల సర్వతోముఖాభివృద్ధికి సదా కృషి చేయడానికి సిద్ధంగా ఉండాలని ఆయన సూచించారు. టీఎస్



యుటిఎఫ్ క్యాలెండర్ మరియు డైరీస్ ఉపాధ్యాయులకు ఉపయుక్తంగా ఉంటాయని విద్యాశాఖ సంబంధించిన అన్ని జీవోలు సర్వీస్ నిబంధనలు సవివరంగా ఉంటాయని అభినందించారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న జిల్లా కార్యదర్శి కందగట్ల రమేష్ మాట్లాడుతూ పెండింగ్ లో ఉన్న ఐదు డిఏలను వెంటనే మంజూరు చేయాలని టెట్ నుండి ఉపాధ్యాయులకు మినహాయింపు నివ్వాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో టిఎస్ యుటిఎఫ్ మండల అధ్యక్షులు ఎండి రాయబోస్, ప్రధాన కార్యదర్శి పి కుమార్ స్వామి, ఉపాధ్యక్షులు ఏ చంద్రకళ, అర్జియా, కోశాధికారి అర్జున్ సాగర్ కార్యదర్శులు ఈ చంద్రశేఖర్, రమేష్, రాజు, రాంబాబు, శ్రీకాంత్, పాఠశాల ఉపాధ్యాయినీ ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

# సైబర్ నేరాల పట్ల ప్రజలు అప్రమత్తంగా ఉండాలి

**నల్లబెల్లి, జనవరి 8, ప్రభాతవార్త**

ఫైబర్ నేరాల పట్ల మండల ప్రజలు అప్రమత్తంగా ఉండి ఎప్పటికప్పుడు పోలీసు వారి సహకారం తీసుకోవాలని స్థానిక ఎస్సై బి గోవర్ధన్ కోరారు. వరంగల్ సిపి ఆదేశానుసారము ప్రస్తుతం సమాజంలో జరుగుతున్నటువంటి ఆన్లైన్ లావాదేవీలతోపాటు ఫోన్ కాల్స్ లింకులు ఓటీపీలు, నకిలీ యాపులు లాటరీలు, ఫేక్ ఆఫర్ల పేరుతో జరుగుతున్న మోసాల పట్ల ప్రజలు అప్రమత్తంగా ఉండాలని ఆయన సూచించారు. బ్యాంకుకు సంబంధించిన లావాదేవీలతో పాటు వివరాలు ఓటిపి ఏటీఎం పిన్ వంటి వ్యక్తిగత సమాచారాన్ని ఎట్టి పరిస్థితుల్లోనూ ఎవరికి



తెలవకుండా జాగ్రత్త వహించాలన్నారు. అనుమానాస్పద ఫోన్ కాల్ తో పాటు మెసేజ్లు వచ్చినప్పుడు వెంటనే స్పందించకుండా సంబంధిత బ్యాంకు అధికారులను సంప్రదించి అదేవిధంగా పోలీసులను సంప్రదించాలని ఆయన సూచించారు. అపరిచిత వ్యక్తుల పట్ల అప్రమత్తంగా ఉండి ఎప్పటికప్పుడు పోలీసు వారికి సమాచారం అందించి తగు రక్షణ పొందాలని మండల ప్రజలను కోరారు. ఆన్లైన్ మోసానికి గురైనట్లయితే ఆలస్యం చేయకుండా 1930 హెల్ప్ లైన్ కు కాల్ చేయడం, సమీప పోలీస్ స్టేషన్లో ఫిర్యాదు చేయాలని ప్రజలకు అవగాహన కల్పించారు. ప్రజా భద్రతే పోలీసు లక్ష్మణ్ దీనిని దృష్టిలో ఉంచుకొని ఎప్పటికప్పుడు పోలీసుల సహాయ సహకారాలు పొందాలని ఆయన మండల ప్రజలను కోరారు. ఈ కార్యక్రమంలో స్థానికులతో పాటు వివిధ గ్రామాల ప్రజలు పోలీస్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# విద్యార్థులు లక్ష సాధన వైపు అడుగులు వేయాలి

**నల్లబెల్లి, జనవరి 8, ప్రభాతవార్త**

విద్యార్థులు కష్టపడి ఇష్టంగా చదువుకొని సమాజంలో సుస్థిర స్థానం కల్పించుకునేందుకు లక్ష సాధన వైపు అడుగులు వేయాలని గుండ్లపహాడ్ సర్పంచ్ కడుతూరి అనిత శ్రీనివాస్ విద్యార్థులకు సూచించారు. మండలంలోని గుండ్లపహాడ్ ప్రభుత్వ ప్రాథమిక పాఠశాలను స్థానిక సర్పంచ్ తోపాటు ఉపసర్పంచ్ మోనిక వార్డు సభ్యులు గురువారం సందర్శించారు. ఈ సందర్భంగా నూతన పాలకవర్గాన్ని ఉపాధ్యాయ సిబ్బంది శాలువా కప్పి ఘనంగా సన్మానించారు. అనంతరం సర్పంచ్ అనిత శ్రీనివాస్ మాట్లాడుతూ. విద్యార్థులకు ఎలాంటి సమస్యలు



వచ్చిన వాటిపై ఆందోళన చెందకుండా విద్యాశాఖ ఉన్నతాధికారులతో పాటు తమకు సమాచారం అందిస్తే ఆ సమస్య పరిష్కారానికి కృషి చేస్తామని ఆమె హామీ ఇచ్చారు. ప్రతి విద్యార్థి పౌష్టిక ఆహారాన్ని భుజిస్తూ సరియైన వ్యాయామం చేసి ఆరోగ్యంగా ఉపాధ్యాయులు బోధించిన విద్యను శ్రద్ధగా అభ్యసించాలని ఆమె విద్యార్థులకు సూచించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు ఉషశ్రీ తో పాటు ఉపాధ్యాయ సిబ్బంది విద్యార్థులు వార్డు సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

# నర్సంపేట వార్త

## మౌలిక వసతులు కల్పించడమే లక్ష్యం

**చెన్నారావుపేట, జనవరి 8, ప్రభాతవార్త**



చెరువుకొమ్ము తండా గ్రామపంచాయతీ పరిధిలోని ప్రజలకు మెరుగైన మౌళిక వసతులు కల్పించడమే లక్ష్యమని గ్రామ సర్పంచ్ మహబూబ్ సింగ్ రాథోడ్ అన్నారు. గ్రామ పంచాయతీ నూతన పాలకవర్గం ప్రథమ సభ శుక్రవారం నిర్వహించారు. ముందుగా గ్రామంలో ఉన్నటువంటి సమస్యలపై చర్చించుకుంటూ ప్రజలకు కావలసిన అవసరతలపై ప్రజల నుండి వినతులు దరఖాస్తులు స్వీకరించారు. అనంతరం నూతన సర్పంచ్ మాట్లాడుతూ సాధ్యమైనంతవరకు గ్రామస్తుల అవసరతలను తీరుస్తానని గత పాలన కంటే మెరుగైన పరిపాలన అందిస్తానని హామీ ఇచ్చారు. రాబోవు 5 సంవత్సరాల కాలం లో స్థానికంగా ఉంటూ గ్రామ ప్రజలైన మీయొక్క సలహాలు సూచనలు తీసుకుంటూ అందరం కలిసికట్టుగా ఉంటూ గ్రామ అభివృద్ధికి పాటుపడాలన్నారు. ఈ కార్యక్రమంలో ఉపసర్పంచ్ కొర్ర మోహన్, వార్డు సభ్యులు భుఖ్య రవి, స్వామి పంచాయతీ కార్యదర్శి శ్యాం ప్రసాద్ పాఠశాల హెచ్ఎం భానోత్ వెంకన్న, ఏఎన్ఎం కవిత, అంగన్వాడీ టీచర్లు రాణి, మంజుల ఆశ వర్కర్ సునీత తదితరులు పాల్గొన్నారు.

## బిక్కాజిపల్లె గ్రామ సర్పంచికి సన్మానం



**దుగ్గొండి, జనవరి 8, ప్రభాతవార్త**

ఇటీవల జరిగిన గ్రామపంచాయతీ ఎన్నికల్లో ముదిరాజ్ కుల బంధువు బండారి రమేష్ ముదిరాజ్ సర్పంచ్గా గెలుపొందారు. ఈ సందర్భంగా పీఆర్ ముదిరాజ్ సేవా సమితి, ముదిరాజ్ మహాసభ సీనియర్ నాయకులు ఓరుగంటి తిరుపతి, పొన్నం రాజు ఆధ్వర్యంలో నూతన సర్పంచ్ ను శాలువాలతో ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా పాల్గొన్న పీఆర్ ముదిరాజ్ సేవా సమితి రాష్ట్ర నాయకులు పులి సదానందం.సింగారపు రామకృష్ణ ముదిరాజ్‌లు మాట్లాడుతూ విద్య, ఉద్యోగాలు, రాజకీయాల్లో ముదిరాజు బిడ్డల అభివృద్ధి మన రిజర్వేషన్ పరిష్కారానికి మార్గం సుగమం చేస్తుందని చెప్పారు. చట్టసభల్లో ముదిరాజుల సంఖ్య ఎక్కువైతే సమస్యలతో పాటు మన హక్కులు సాధించుకోవచ్చును గంగదేవిపల్లె గ్రామం వలె మండలంలోని ఉత్తమ గ్రామ పంచాయతీ గా బిక్కజిపల్లె ను తీర్చిదిద్దాలని సర్పంచ్‌కు సూచించి శుభాకాంక్షలు తెలిపారు.ఈ కార్యక్రమంలో స్తానిక గ్రామ సర్పంచ్ బండారి రమేష్ ముదిరాజ్ తో పాటు పీఆర్ ముదిరాజ్ సేవా సమితి రాష్ట్ర నాయకులు నాయకులు పులి సదానందం, సింగారపు రామకృష్ణ, బండారి ప్రకాష్, పొన్నం రాజు, టి రవి, దండు చిరంజీవి ముదిరాజ్ పాల్గొన్నారు.

## నాలుగు ఎకరాల గడ్డివాము దగ్ధం

**నల్లబెల్లి, జనవరి 8, ప్రభాతవార్త**

ప్రమాదవశాత్తు నాలుగెకరాల గడ్డివాము దగ్ధమైన సంఘటన మండలంలోని రంగాపూర్ గ్రామంలో గురువారం సాయంత్రం చోటుచేసుకుంది. బాధిత రైతు కథనం ప్రకారం ఇదే గ్రామానికి చెందిన పాలెపు రఘు సంబంధించిన నాలుగు ఎకరాల గడ్డివాము పశువుల మేత కోసం నిలువ చేశాడు. ఈ నేపథ్యంలో బుధవారం సాయంత్రం ప్రమాదవశాత్తు ఆ గడ్డివాముకు నిప్పు పట్టుకొని భారీగా మంటలు చెలరేగడంతో గమనించిన స్థానికులు 100 కు ఫోన్ కాల్ చేశారు దీంతో పోలీస్ సిబ్బంది ఫైర్ సిబ్బంది సంఘటన స్థలానికి చేరుకొని స్థానికుల సహకారంతో మంటలను అదుపు చేశారు.. అప్పటికే ఎక్కువ భాగం గడ్డి వాము దగ్ధమైనట్లు బాధిత రైతు పాలెపు రఘు స్థానికులు పేర్కొన్నారు.

# విద్యుత్ సమస్యల పరిష్కారం కోసం ప్రజాబాట

**భూపాలపల్లి టౌన్, జనవరి 08, ప్రభాతవార్త:**

మండలంలోని శ్యాంనగర్ గ్రామంలో ప్రజాబాట కార్యక్రమంలో ఎస్.ఎస్ నెంబర్ 24/15 కేవిఏ డిటీఆర్ క్రింద లైన్ కు తగిలే చెట్టుకొమ్మలు కొట్టివేయడం జరిగింది మరియు లూస్ లైన్ ఉంటే సరిచేయటం జరిగింది. విద్యుత్ షాక్ కు గురికాకుండా ఉండడానికి కనీస జాగ్రత్తలు తీసుకోవాలని రైతులు వ్యవసాయ బావుల వద్ద ఉన్న ట్రాన్స్ఫర్మర్స్ ఫ్యూస్ బర్న్ అయినపుడు ఫ్యూజ్లను వెంటనే వేయవద్దని వెంటనే విద్యుత్ సిబ్బందికి తెలియపర్చాలి.తెగివున్న లైన్ను తాకకూడదు




వెంటనే విద్యుత్ సిబ్బందికి సమాచారం అందించాలని అన్నారు. రైతులు జాయింట్ ఉన్న సర్వీస్ వైర్స్ ను వెంటనే మార్చాలని అన్నారు. విద్యుత్ వినియోగదారుల్లు ఏమైనా సమస్యలు ఉంటే తెలియజేయాలని అన్నారు. సమాచారం కోసం టోల్ ఫ్రీ నెంబర్ 1912 కి సంప్రదించాలని అన్నారు. ఈ కార్యక్రమంలో శ్యాంనగర్ గ్రామ సర్పంచ్ ఒరుగంటి రజిత బాబురావు గారు, విద్యుత్ శాఖ ఏ ఏ ఓ / ఈ ఆర్వో భూపాలపల్లి, కే. సతీష్ బాబు, విద్యుత్ శాఖ భూపాలపల్లి రూరల్ సబ్ ఇంజనీర్ గుగులోత్ నాగేష్ , లైన్ మెన్లు మల్లేశం , ఎండి బాబా సాదిక్ హైదర్ , జూనియర్ లైన్మెన్ సాగర్ , గణేష్, రైతులు తదితరులు పాల్గొన్నారు.

జయశంకర్ వార్త



భూపాలపల్లి, కాటారం, ఏటూర్‌నాగారం, ములుగు

## చిట్యాలలో నాగార్జున డైయిరీ పార్లర్ ప్రారంభం

**చిట్యాల, జనవరి 8 ప్రభాతవార్త :**



మండల కేంద్రంలో నాగార్జున డైరీ పార్లర్ ను ఆ సం చైర్మన్ ప్రభాకర్ రావు, సీఈవో కృష్ణ ప్రసాద్, సేల్స్ మేనేజర్ శివకుమార్, సర్పంచ్ తౌటం లక్షి ్మ తో కలిసి గురువారం లాంఛనంగా



ప్రారంభించారు. ఈ సందర్భంగా ప్రభాకర్ రావు మాట్లాడుతూ 2006లో ప్రారంభించిన నాగార్జున డైరీ వినియోగదారులకు నాణ్యత ప్రమాణాలతో కూడిన ఉత్పత్తులను అందించడమే ధ్యేయ ంగా పనిచేస్తుందని స్పష్టం చేశారు. పాడి రైతులకు, నిరుద్యోగులకు, ఉపాధి అవకాశాలు కల్పిస్తున్నట్లు పేర్కొన్నారు. నాగార్జున పాలు ,పెరుగు, పన్నీరు తో పాటు ఈ మధ్యకాలంలో ప్రారంభించిన నాగార్జున రైస్ ఆర్ఎన్ఆర్ జైశ్రీరామ్ వినియోగదారులు ఉపయోగించుకోవాలని కోరారు. ప్రతి మండలంలో ప్రజలకు నాగార్జున కంపెనీ అందిస్తున్న అవకాశాలను సద్వినియోగం చేసుకోవాలని కోరారు. అనంతరం స్థానిక సర్పంచ్ తౌటం లక్షి ్మ నీ శాలువాలతో ఘనంగా సన్మానించారు.ఈ కార్యక్రమంలో కంపెనీ సేల్స్ మేనేజర్ వెనిశెట్టి శివకుమార్ , వార్డు సభ్యుడు తౌటం నవీన్, కంపెనీ ఏఎస్ఎమ్ లు వెంకటేష్, విజయ్, రాకేష్ ,పార్లర్ నిర్వాహకులు సిద్ధార్థ , సురేష్, కంకణాల సతీష్ తదితరులు పాల్గొన్నారు.

## గ్రామపంచాయతీ పాలకవర్గాన్ని సన్మానించిన ఎస్ హెచ్ జీ మహిళలు

**చిట్యాల, జనవరి 8 ప్రభాతవార్త :**

మండల కేంద్రంలోని శ్రీగణేష్ గ్రామైఖ్య సంఘంమహిళలు స్థానిక గ్రామపంచాయతీ నూతన పాలకవర్గం సభ్యులను గురువారం ఘనంగా సన్మానించారు. గురువారం వీవో సమావేశం మండల కేంద్రంలో నిర్వహించారు. ఈసందర్భంగా నూతన సర్పంచ్ శ్రీమతి. తౌటం లక్షీ ్మఅంతయ్య , ఉపసర్పంచ్ బుర్ర వెంకటేష్ గౌడ్,వార్డు సభ్యులు శ్రీమతి కోడెల శ్రీలత , అల్లం అనూష , తౌటం నవీన్ , చెర్ల చందు ,ఇన్చార్జి ఏపీఎం రాజేం దర్ , సీసీ రమణాదేవి లను శాలువాలతో ఘనంగా సన్మానించారు. ఈకార్యక్రమంలో మండల, గ్రామ సమైఖ్య అధ్యక్షురాలు కొక్కుల ఉమ, వీవోఏ ఆకుల లత, వీవో ఓబీ లు శేరి సుజాత, పోతుగం టి సంధ్య, కోడెల సంధ్య, ఎస్ఎచ్ జి సంఘాల అధ్యక్ష, ప్రధానకార్యదర్శులు పాల్గొన్నారు.



## క్రీడలు శారీరక, మానసిక అభివృద్ధికి దోహదపడతాయి

**డివైఎస్ఓ చిర్ర రఘు**

**సిఎం కప్ టార్చి ర్యాలీని**

**ప్రారంభించిన సర్పంచ్ తౌటం లక్ష్మి**

**చిట్యాల, జనవరి 8 ప్రభాతవార్త:**




రాష్ట్ర ప్రభుత్వం ప్రతి ఏటా నిర్వహిస్తున్నీఎం కప్ క్రీడల్లో భాగంగా సీఎం కప్ టార్చ్ ర్యాలీ ని మండలం కేంద్రంలో గురువారం భారీ ర్యాలీ నిర్వహించారు. మండల కేంద్రంలోని స్థానిక హై స్కూల్ వద్ద స్థానిక సర్పంచ్ తౌటం లక్షి ్మ టార్చిని వెలిగించి, ర్యాలీని ప్రారంభించారు. అక్కడి నుండి ప్రారంభమైన ర్యాలీ అంబేద్కర్ సెంటర్ కు చేరింది. ఈ సందర్భంగా డి వై ఎస్ ఓ చిర్ర రఘు, తహసిల్దార్ ఇమామ్ బాబా షేక్,మండల విద్యాధికారి కొడపాక రఘుపతి , కార్యక్రమానికి ముఖ్యఅతిథిలుగా హాజరై మాట్లాడారు. సీఎం కప్ క్రీడలు తెలంగాణ రాష్ట్రంలో రెండవసారి నిర్వహిస్తున్నట్లు తెలిపారు. గ్రామీణ క్రీడాకారుల్లో ఉన్న ప్రతిభను గుర్తించి, ప్రపంచ వేదికలలో వారి ప్రతిభను ప్రపంచానికి పరిచయం చేసే విధంగా ఈ సీఎం కప్ క్రీడలు నిర్వహించడం జరుగుతుందని పేర్కొన్నారు. క్రీడల్లో పాల్గొనే క్రీడాకారులు సీఎం కప్ లో రిజిస్ట్రేషన్ చేసుకోవాలని తెలిపారు. ఈ నెల 17 ప్రారంభమసాయని పేర్కొన్నారు. ఎస్సై శ్రావణ్ కుమార్, ఎంపీడీవో జయశ్రీ, ఎంపీఓ రామకృష్ణ , ఉప సర్పంచ్ బుర్ర వెంకటేష్ గౌడ్. వార్డు సభ్యుడు తౌటం నవిన్, క్రీడాకారుడు వేల్పుల రాజు ,ఫిజికల్ డైరెక్టర్లు సూదం సాంబమూర్తి, నూకల లింగయ్య, బండి ప్రసాద్, తెడ్డు స్వరూప రాణి, గాజర్ల శ్రీనివాస్, వెన్నెల ,ఉమా ,అశోక్ భాస్కర్ ,వివిధ పాఠశాలల ఉపాధ్యాయులు డివైఎస్ఓ ఆఫీస్ సిబ్బంది సిరి సాగర్, చల్లా శ్రీనివాస్ రెడ్డి, చిట్యాల గ్రామ కార్యదర్శి రవికుమార్, క్రీడాకారులు పాల్గొన్నారు.

## గర్భిణీలు పౌష్టికాహారాన్ని తీసుకోవాలి

**సర్పంచ్ బుర్ర చంద్రకళ రవీందర్.**

**చిట్యాల, జనవరి 8 ప్రభాతవార్త:**



గర్భిణీలు ప్రతి నెల వైద్య పరీక్షలు చేసుకొని, పౌష్టికాహారాన్ని తీసుకోవాలని మండలంలోని గిద్దె ముత్తారం సర్పంచ్ బుర్ర చంద్రకళ రవీందర్ సూచించారు. ఈ మేరకు గ్రామంలోని అంగన్ వాడి టీచర్ వర్జిన్య ఆధ్వర్యంలో గర్భిణీలకు పోషక పదార్థాలను గురువారం సర్పంచ్ బుర్ర చంద్రకళ రవీందర్ చేతుల మీదుగా పంపిణీ చేశారు. ఈ సందర్భంగా సర్పంచ్ చంద్రకళ రవీందర్ మాట్లాడుతూ గ్రామంలో నిర్వహించబడుతున్న అంగన్వాడి కేంద్రాలను సద్వినియోగం చేసుకోవాలని కోరారు. కిషోర్ బాల బాలికలను ప్రైవేటు పాఠశాలలకు పంపకుండా అంగన్ వాడి కేంద్రాల్లో చేర్పించాలని కోరారు. అనంతరం సర్పంచ్ చంద్రకళ రవీందర్ దంపతులను శాలువాలతో ఘనంగా సన్మానించారు. కార్యక్రమంలో సూపర్ వైజర్ జయప్రద, ఉప సర్పంచ్ నునావత్ సమ్మయ్య , గర్భిణీలు, తల్లులు, కిషోర్ బాల బాలికలు, అంగన్వాడి ఆయాలు, గ్రామస్తులు పాల్గొన్నారు.

## అంగన్వాడి కేంద్రాలలో అక్షరాభ్యాసం

**ఐసిడిఎస్ వారు పంపిణీ చేస్తున్న**

**పౌష్టికాహారాన్ని సద్వినియోగం చేసుకోవాలి**

**రాఘవ రెడ్డి పేట సర్పంచ్ వంగ మమత శ్రీధర్**


**టేకుమట్ల జనవరి 08 ప్రభాతవార్త:**



అంగన్వాడి కేంద్రాలలో ఐసిడిఎస్ వారు పంపిణీ చేసే పౌష్టికాహారాన్ని కిశోర బాలికలు, గర్భిణీలు, బాలింతలు సద్వినియోగం చేసుకోవాలని రాఘవ రెడ్డి పేట సర్పంచ్ వంగ మమత శ్రీధర్ అన్నారు. ఈ సందర్భంగా గురువారం రాఘవ రెడ్డి పేట గ్రామంలోని అంగన్వాడి కేంద్రంలో అంగన్వాడీ టీచర్స్ ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన అన్నప్రాసన, అక్షరాభ్యాసం, చేసి, పౌష్టికాహార పంపిణీ కార్యక్రమానికి స్థానిక సర్పంచ్ వంగ మమత శ్రీధర్ హాజరై పంపిణీ చేశారు. అనంతరం వారు మాట్లాడుతూ అంగన్వాడి కేంద్రంలో పంపిణీ చేసే పాలు పండ్లు, గుడ్లు, పల్లి పట్టి లాంటి పౌష్టికాహార పదార్థాలను తప్పనిసరిగా కిశోర బాలికలు ఆహారంగా తీసుకోవాలని, గర్భిణీలు, బాలింతలు పాలు, పండ్లు,కూరగాయలు, ఆకుకూరలు, తృణధాన్యాలకు సంబంధించిన ఆహార పదార్థాలను ఎక్కువ ఆహారంలో తీసుకోవాలని, తద్వారా ఆరోగ్యవంతమైన శిశువులు జన్మిస్తారని, గర్భిణీలు బాలింతలు ఆరోగ్యంగా ఉంటారని సర్పంచ్ వంగ మమత శ్రీధర్ అన్నారు. ఈ సందర్భంగా సర్పంచ్ వంగ మమత శ్రీధర్ ను అంగన్వాడి టీచర్, సిబ్బంది శాలువాతో ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో ఉన్నత పాఠశాల ఉపాధ్యాయులు బిట్ల వేణు, రమేష్,ఐసిడిఎస్ సూపర్వైజర్ సరోజన, అంగన్వాడి టీచర్ వి వనమాల, దూడపాక నిర్మల, ఉపసర్పంచ్ గుమ్మడి నిర్మల, అంగన్వాడి ఆయా లు రాజేశ్వరి, వినోద , ఆశా వర్కర్ జీడి రజిత,వార్డు మెంబర్లు, గర్భిణీలు, బాలింతలు తదితరులు పాల్గొన్నారు.

## పద్మశాలి సంఘం జిల్లా ఉపాధ్యక్షుడిగా కటుకూరి నరేందర్.

**చిట్యాల, జనవరి 8 ప్రభాతవార్త :**



తెలంగాణ ప్రాంత పద్మశాలి సంఘం సమావేశం జిల్లా కేంద్రంలో గురువారం నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా నూతన కార్యవర్గాన్ని ఏకగ్రీవంగా రాష్ట్ర అధ్యక్షుడు కమర్థపు మురళి నియమించారు. జిల్లా అధ్యక్షుడిగా క్యాతం సతీష్, జిల్లా ఉపాధ్యక్షుడిగా చిట్యాల మండల కేంద్రానికి చెందిన కట్కూరి నరేందర్ ను ఏకగ్రీవంగా నియమించారు. ఈ మేరకు నియామక పత్రాన్ని నరేందర్ కు అందజేశారు. అనంతరం జిల్లా ఉపాధ్యక్షుడిగా నూతనంగా ఎన్నికైన నరేందర్ ను శాలువాలతో ఘనంగా సన్మానించారు. తన నియామకానికి కృషిచేసిన రాష్ట్ర అధ్యక్షుడు మురళి, పద్మశాలి సంఘం జిల్లా మండల కులస్తులకు నరేందర్ కృతజ్ఞతలు తెలిపారు.

# రోడ్డు భద్రత నియమాలు పాటించాలి

**-జిల్లా రవాణాశాఖ**

**అధికారి జైపాల్‌రెడ్డి**

**మహబూబాబాద్ క్రైమ్, జనవరి 8, ప్రభాతవార్త:**

రోడ్డు భద్రతా నియమాలను ప్రతి ఒక్కరు పాటించాలని జిల్లా రవాణాశాఖ అధికారి జైపాల్‌రెడ్డి అన్నారు. రోడ్డు భద్రతా మాసోత్సవాల సందర్భంగా గురువారం పట్టణంలోని ఫాతిమా హైస్కూల్లో మోటార్ వెహికిల్ ఇన్‌స్పెక్టర్ సాయిచరణ్ అధ్యక్షతన ప్రైవేట్ పాఠశాలల వాహనాలు, ఆటోడ్రైవర్లకు వైద్య పరీక్షలు నిర్వహించారు. రోడ్డు, ఫైర్



భద్రతలపై అవగాహన నిర్వహించారు. ఈ సందర్భంగా జైపాల్‌రెడ్డి మాట్లాడుతూ ప్రతి ఒక్క వాహన డ్రైవర్ ట్రాఫిక్ రూల్స్ పక్కాగా పాటించాలని, జీబ్రాక్రాసింగ్, ట్రాఫిక్ సిగ్నల్స్ పాటిస్తూ వాహనాలను ఓవర్‌టేక్ చేసే సమయంలో నిబంధనలు పాటించాలన్నారు. ప్రతి ఒక్క డ్రైవర్ తన ఆరోగ్యంపై శ్రద్ధ వహించి చర్యలు తీసుకోవాలన్నారు. వాహనాలలో ఫైర్ సెఫ్టీ పరికరాలను ఎప్పటికీ సిద్ధంగా ఉంచుకోవాలన్నారు. మైనర్ పిల్లలకు ఎట్టి పరిస్థితుల్లో వాహనాలు ఇవ్వొద్దన్నారు. లైసెన్స్ లేకుండా వాహనాలు నడుపరాదన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా ఫైర్ సెఫ్టి అధికారి మోహన్ రావు, డిపిఆర్ఓ రాజేంద్రప్రసాద్, మోటారు వెహికిల్ ఇన్‌స్పెక్టర్ వెంకట్‌రెడ్డి, సాయిచరణ్, ట్రాఫిక్ ఎస్సై అరుణ్‌కుమార్, వైద్యులు మౌనిక, నర్మద, డ్రైవర్లు, వైద్య సిబ్బంది పాల్గొన్నారు.

## క్రీడా నైపుణ్యం వెలికి తీసేందుకే సీఎం కప్

**-మండల ఎంపిడివో దీపిక**

**బయ్యారం, జనవరి 8, ప్రభాతవార్త:**



గ్రామీణ క్రీడాకారులలో నైపుణ్యాన్ని వెలికి తీసేందుకు సీఎం కప్ క్రీడలు ఎంతగానో దోహదపడుతాయని ఎంపిడివో దీపిక అన్నారు. గురువారం ఎంపిడివో కార్యాలయం నుండి మెయిన్ రోడ్డు వరకు నిర్వహించిన సీఎం కప్ క్రీడాజ్యోతి ర్యాలీని డిఎస్ఓ జ్యోతితో కలసి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎంపిడివో మాట్లాడుతూ సీఎంకప్ క్రీడాపోటీలు గ్రామ, మండల, జిల్లాస్థాయిలో నిర్వహించడం జరుగుతుందన్నారు. జిల్లాస్థాయిలో గెలుపొందిన క్రీడాకారులతో హైద్రాబాద్ రాష్ట్రస్థాయి క్రీడలు నిర్వహించనున్నట్లు వెల్లడించారు. ఎంఈవో దేవేంద్రచారి మాట్లాడుతూ క్రీడలతో మానసికోల్లాసం కలుగుతుందన్నారు. ఎస్సై తిరుపతి, ఎంపిఓ చంద్రమోహన్, పీజీహెచ్‌ఎం లక్ష్మణరావు, పీడీలు సునిత, అరుణ, కోచ్‌లు కుమారస్వామి, రాంబాబు, దాక్షి తదితరులు పాల్గొన్నారు.

## ఇందిరమ్మ చీరెలు పంపిణి చేసిన సర్పంచ్ శాంతి

**బయ్యారం, జనవరి 8, ప్రభాతవార్త:**



బయ్యారం మేజర్ గ్రామపంచాయతీ కట్టుగూడెం గ్రామంలో తెలంగాణ ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా ప్రవేశపెట్టిన బతుకమ్మ చీరలు సంక్రాంతి పండుగ కానుకగా ఆడపడుచులకు రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి సారథ్యంలో నాణ్యమైన ఇందిరమ్మ చీరెలను ఆడపడుచులకు బయ్యారం గ్రామపంచాయతీ 14వ వార్డు సభ్యులు పెద్దినేని శాంత, ఉపసర్పంచ్ ఏనుగుల ఉమా చేతుల మీదుగా కట్టుగూడెం మహిళలకు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో మండలపార్టీ ఉపాధ్యక్షులు మాడే బాబు, విజయ, కళ్యాణ్, సతీష్, ఆఫీస్ సిబ్బంది, మహిళలు పాల్గొన్నారు.

## సిఎం కప్ టార్చ్ ర్యాలీ

**చిన్నగూడూరు, జనవరి 8, ప్రభాతవార్త:**



జనవరి 27నుండి ప్రారంభమయ్యే సీఎం కప్ క్రీడల్లో భాగంగా గురువారం చిన్నగూడూరు మండలకేంద్రంలోని ఎంపిడివో కార్యాలయం నుండి దాశరథి సెంటర్ వరకు జిల్లా యువజన క్రీడల అధికారి జ్యోతి, ఎంఈవో రవికుమార్, జిల్లా బాస్కెట్‌బాల్ కోచ్ కుమార్, పి.డి జక్కి నాగేశ్వర్, ఉపాధ్యాయులు నాగేశ్వర్, పోలీస్ బృందం, క్రీడారులు, విద్యార్థిని విద్యార్థుల చేత సీఎం కప్ టార్చి ర్యాలీ నిర్వహించారు.

## ప్రభుత్వ పాఠశాలలో మౌలిక కల్పనకు కృషి

**గార్ల, జనవరి 8, ప్రభాతవార్త:**



ప్రభుత్వ పాఠశాల, అంగన్వాడి కేంద్రం అభివృద్ధికి తోడ్పాటును అందిస్తూ మౌలిక సదుపాయాలు కల్పించడం అభినందనీయం అని ప్రైవేట్ హాస్పిటల్ వైద్యులు బీరవెల్లి మహేందర్‌రెడ్డి, పలువురు వక్తలు అన్నారు. ఆమెరికాలో ఉపాధి నిమిత్తం నివాసం ఉంటున్న మండలంలోని పినిరెడ్డిగూడెంకు చెందిన బీరవెల్లి మనోజ్‌రెడ్డి చొరవతో హైద్రాబాద్‌కు చెందిన ఎన్‌ఓఎస్‌సిహెచ్ ల్యాబ్ సహకారంతో రూ. 2.10లక్షలతో కొనుగోలు చేసిన సామాగ్రిని గురువారం పాఠశాల హెచ్.ఎంకు ఉపాద్యాయులకు గ్రామస్థులతో కలసి అందజేశారు. ఈ కార్యక్రమంలో హెచ్.ఎం సంతు, వార్డు సభ్యులు నర్సింహా, సీతారాం, గ్రామ పెద్దలు వీరారెడ్డి, శ్రీనివాస్, వెంకటేశ్వర్లు, ఎల్లయ్య, కొండయ్య, లక్ష్మరెడ్డి, మల్లేశం, కరుణాకర్‌రెడ్డి, కృష్ణరెడ్డి, రమణ, టీక్య, బిచ్య, ఉపాద్యాయ బృందం, అంగన్వాడి టీచర్ తదితరులు పాల్గొన్నారు.

## బయ్యారం సర్పంచ్‌ల ఫోరం అధ్యక్షునిగా చింత ప్రసాద్

**-ఉపాధ్యక్షునిగా దారావత్ శివాజీ**

**బయ్యారం, జనవరి 8, ప్రభాతవార్త:**



బయ్యారం మండల సర్పంచ్‌ల ఫోరం నూతన కార్యవర్గాన్ని గురువారం గట్టు ముసలమ్మ దేవస్థానంలో ఎన్నుకున్నారు. సర్పంచ్‌ల ఫోరం అధ్యక్షునిగా అల్లిగూడెం సర్పంచ్ చింత ప్రసాద్, ఉపాధ్యక్షులుగా వెంకట్రాంపురం సర్పంచ్ దారావత్ శివాజీ, ప్రధాన కార్యదర్శిగా వజ్జ భద్రయ్య, సంయుక్త కార్యదర్శిగా బిజ్జ సాంబయ్య, గౌరవ అధ్యక్షులుగా గుగులోతు శాంతి, జిల్లా సభ్యులుగా బొల్లి జయంతివెంకటకృష్ణ లను ఎన్నుకున్నారు. ఈ కమిటీ అందరి అంగీకారం మేరకు ఎన్నిక ఏకగ్రీవంగా జరిగినట్లు, గ్రామాల్లో మంచి పాలన అందించే సమయంలో సర్పంచ్‌లకు ఏ ఇబ్బంది వచ్చినా సర్పంచ్‌ల ఫోరం అండగా ఉంటుందని సర్పంచ్‌ల ఫోరం అధ్యక్షులు చింత ప్రసాద్ తెలిపారు.

## ఆగ్రో రైతుసేవా కేంద్రం తనిఖీ

**బయ్యారం, జనవరి 8, ప్రభాతవార్త:**



బయ్యారం మండలంలోని కొత్తపేట గ్రామపంచాయతీ సర్పంచ్ భూక్య ప్రవీణ్ నాయక్, నామాలపాడు సర్పంచ్ వర్సా దీప్తితో కలసి ఆగ్రో రైతుసేవా కేంద్రం, కొత్తపేట సెంటర్‌ను సందర్శించినట్లు మండల వ్యవసాయ అధికారి కే.రాజు తెలిపారు. యూరియా పంపిణీ విధానాన్ని పరిశీలించి రైతులతో మాట్లాడుతూ బయ్యారం మండలంలో యూరియా నిల్వలు సమృద్ధిగా ఉన్నాయని రైతులు ఎవరు ఆందోళన చెందాల్సిన అవసరం లేదని రైతులకు భరోసా కల్పించారు.

**మహబూబాబాద్ వార్త**

మహబూబాబాద్, తొర్రూరు

## రైతులకు సకాలంలో యూరియా అందించాలి

**-ఎమ్మెల్యే భూక్య మురళినాయక్**

**మహబూబాబాద్ అగ్రికల్చర్, జనవరి 8, ప్రభాతవార్త:**



మహబూబాబాద్ జిల్లాలో యూరియా సరిపడా నిల్వలు ఉన్నాయని అధికారులు చిత్తశుద్ధితో పనిచేస్తూ రైతులకు సకాలంలో యూరియా అందించాలని ఎమ్మెల్యే భూక్య మురళినాయక్ ఆదేశించారు. గురువారం వ్యవసాయ అధికారులతో ఏర్పాటు చేసిన సమీక్ష సమావేశంలో ఆయన మాట్లాడుతూ రైతులు ఎవరు కూడా ఆందోళన చెందాల్సిన అవసరం లేదని సరిపడా యూరియా ఉందని తెలిపారు. ప్రతి మండలానికి కావాల్సినంత యూరియా మాస్టర్ ద్వారా సరఫరా చేస్తున్నట్లు తెలిపారు. జిల్లా వ్యవసాయ అధికారి బి.సరిత, డివిజన్ ఏడిఏ శ్రీనివాసరావు, వ్యవసాయ అధికారులు, ఏఈవోలు, రైతులు పాల్గొన్నారు.

## మహబూబాబాద్ ప్రభుత్వ ఆసుపత్రిలో సైకో వీరంగం

**-సెక్యూరిటీ గార్డును గాయపరిచిన సైకో**

**-సైకోను పట్టుకోవడంతో ఊపిరిపీల్చుకున్న పేషంట్లు, సిబ్బంది**

**మహబూబాబాద్ ప్రతినిధి, ప్రభాతవార్త:**



మహబూబాబాద్ జిల్లా జనరల్ ఆసుపత్రిలో చికిత్స కోసం వచ్చిన బిహార్ రాష్ట్రానికి చెందిన వ్యక్తి సైకోలా ప్రవర్తిస్తూ కత్తులతో వీరంగం సృష్టించిన సంఘటన గురువారం చోటుచేసుకుంది. వివరాల్లోకి వెళితే బిహార్ రాష్ట్రానికి చెందిన వ్యక్తి ఆసుపత్రికి చికిత్స కోసం వచ్చి ఒక్కసారిగా సైకోలా మారి కత్తితో చెలరేగిపోవడంతో ఆసుపత్రికి వచ్చిన పేషంట్లు, ఆసుపత్రి సిబ్బంది భయభ్రాంతులకు గురై ప్రాణభయంతో పరుగులు తీశారు. సైకో ఆసుపత్రిలోని డ్రెసింగ్ గదికి వెళ్లి లోపల తలుపులు పెట్టుకొని గొంతుకోసుకున్నాడు. ఆసుపత్రి సెక్యూరిటి గార్డు శరత్‌కుమార్ ధైర్యం చేసి అతన్ని పట్టుకునే ప్రయత్నం చేయగా అతన్ని గాయపరిచాడు. ఆసుపత్రి సిబ్బంది తలుపులు పగులగొట్టి అతన్ని పట్టుకొని బందించి చికిత్స అదించారు. సైకోను పట్టుకోవడంతో అందరు ఊపిరిపీల్చుకున్నారు.

## గార్లలో సిఎం కప్ క్రీడాజ్యోతి ర్యాలీ

**గార్ల, జనవరి 8, ప్రభాతవార్త:**

సి.ఎం కప్ క్రీడా పోటీల్లో భాగంగా గురువారం క్రీడాజ్యోతి ర్యాలీని ఘనంగా నిర్వహించారు. గ్రామీణ ప్రాంత క్రీడాకారులను గుర్తించి వారి ప్రతిభను వెలికి తీసేందుకు ఈ క్రీడాపోటీలు దోహదపడుతాయన్నారు. తెలంగాణ ప్రభుత్వం క్రీడలను ప్రోత్సహించి అథ్లెట్స్ సంఖ్యను పెంచి పతకాలు సాదించేలా చేయడంలో తెలంగాణ స్పోర్ట్ అథారిటి కీలక పాత్ర పోషిస్తుందని అధికారులు సూచించారు. ఈ కార్యక్రమంలో సిఐ రవికుమార్, ఎంపిడివో మంగమ్మ, ఎస్సై సాయికుమార్, ఏంఈవో వీరభద్రం, సర్పంచ్ పార్వతిహత్తిరాం, పిడిలు శ్రీను, శంకర్, శేఖర్, కోచ్‌లు కుమారస్వామి, రాంబాబు, శాంతికుమార్, రమేష్‌తదితరులు పాల్గొన్నారు.

# ఎమ్మెల్యే చేతుల మీదుగా పాఠశాల క్యాలండర్ ఆవిష్కరణ

నెల్లికుదురు,జనవరి 8, ప్రభాతవార్త

మండలంలోని పార్వతమ్మగూడెం ప్రాథమికొన్నత పాఠశాల 2026 కాలెండర్‌ను స్ధానిక ఎమ్మెల్యే డా.మురళీనాయక్ చేతుల మీదుగా ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయంలో గురువారం ఆవిష్కరించినట్లు పాఠశాల ఎచ్ఎం ఎచ్ నరేందర్ తెలిపారు.ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయుని నాగమణి,బ్లాక్ కాంగ్రేస్ అద్యక్షులు యాదవరెడ్డి,మాజీ బ్లాక్ కాంగ్రేస్ అద్యక్షులు నాయిని సత్యపాల్‌రెడ్డి,మండల పార్టీ అద్యక్షులు గొల్లపల్లి ప్రభాకర్,మదనతూర్తి మాజీ సర్పంచ్ వలబోజు వెంకటేశ్వర్లు,ఎచ్ అలివేలు, పెరుమాండ్ల జగన్‌లతోపాటు తదితరులు



పాల్గోన్నారు.

**పాఠశాలలో క్యాలేండర్ ఆవిషరణ :** పార్వతమ్మగూడెం ప్రాథమికొన్నత పాఠశాల 2026 కాలేండర్‌ను స్ధానిక సర్పంచ్ ఎదెళ్ళ పుల్లమ్మ చేతుల మీదుగా విద్యార్ధుల సమక్షంలో పాఠశాలలో గురువారం క్యాలేండర్‌ను ఆవిష్కరించినట్లు పాఠశాల ఎచ్ఎం ఎచ్ నరేందర్ తెలిపారు.ఈ కార్యక్రమంలో నెల్లికుదురు సర్పంచ్ పులి వెంకన్న, మండల పార్టీ యూత్ అద్యక్షులు మద్ది రాజజేష్, నెల్లికుదురు కాంగ్రేస్ గ్రామశాఖ అధ్యక్షులు రత్నపురం యాకయ్య, పాఠశాల ఉపాధ్యాయుని, ఉపాధ్యాయులు, విద్యార్ధులు తదితరులు పాల్గోన్నారు.

## శ్రీరామగిరి పాఠశాలలో సంక్రాంతి రంగోలి

నెల్లికుదురు,జనవరి 8, ప్రభాతవార్త



మండలంలోని శ్రీరామగిరి యుపిఎస్ పాఠశాలలో సంక్రాంతి పండుగను పురష్కరించుకుని ప్రత్యేక కార్యక్రమంలో సంక్రాంతి ముగ్గులు రంగోలి కార్యక్రమాన్ని నిర్వహించినట్లు పాఠశాల ఎచ్ఎం బొమ్మరాతి సాయిలు తెలిపారు.ఈ సందర్భంగా విలేకరులతో మాట్లాడుతూ...రంగోలి కార్యక్రమంలో బాగంగా ఇటీవల గ్రామానికి నూతనంగా ఎన్నికైన గ్రామపంచాయతీ సర్పంచ్ మాదరి ప్రశాంత్‌తోపాటు పాలవర్గాన్ని శాలువాలతో సన్మానించినట్లు తెలిపారు.సంక్రాంతి ముగ్గుల్లో గెలుపొందిన విజేతలకు పట్టుచీరెలను పాఠశాల చైర్మెన్ చేతుల మీదుగా అందచేసినట్లు తెలిపారు.ఈ కార్యక్రమంలో పాఠశాల చైర్మెన్ గొల్లపల్లి రజిత,ఉపాధ్యాయులు, పాల్గొన్నారు.

## స్నేహితుని కుటుంబానికి మిత్రులు రూ.50వేల చెక్కు అందచేత

నెల్లికుదురు,జనవరి 8, ప్రభాతవార్త



మండల కేంద్రానికి చెందిన ఎండి షెకిల్ ఇటీవల మృతి చెందగా,నెల్లికుదురు పాఠశాలలో 10వ తరగతి చదువుకున్న చిన్ననాటి స్నేహితులు అందచేసిన రూ.50 వేల చెక్కును స్నేహితుని కుటుంబ సభ్యులు భార్య అజీమున్నీసా బేగం,పిల్లలు షామీర్,సనాయాశ్మిన్‌లకు గురువారం అందచేశారు. స్నేహితులు బత్తిని మల్లయ్య, వేణు, సురేందర్, వెంకన్న,జి వేణు, మల్లేష్, ఉపేందర్, యాకన్న, ముఖేష్, చంద్రయ్య ,సంపత్, అమీర్‌పాష, నరేష్, నవీన్, యాదగిరి, అనీల్, నవీన్, క్రిష్ణ,శ్రీను, యాకన్న (బబ్లు),జానీ,సతీష్,పి సతీష్, ఎ శ్రీను, వి నరేష్, సాజిద్,బి వేణు,జి వెంకన్న,బి వెంకన్న,ఎ సంతోష్,కె సంపత్, రాంబాబు, లక్ష్మన్, రాజేష్, రమేష్‌లతోపాటు పలువురు పాల్గొన్నారు.

# భయపెడుతున్న " కోతులు "

**బెంబేలెత్తుతున్న ప్రజలు**

**ధ్వంసమవుతున్న పంటలు,**

**ఆందోళనలో రైతన్నలు**

**తలుపులు తెరిస్తే అంతే,**

**ఇళ్లలోకి చిన్నారులు,**

**వృద్ధులపై దాడులు**

**ప్రాణాలు అరచేతిలో**

**పెట్టుకుని గడుపుతున్న వైనం**

ఇనుగుర్తి, జనవరి 8, ప్రభాతవార్త:

మహబూబాబాద్ జిల్లా ఇనుగుర్తి మండల కేంద్రంతో పాటు మండల పరిధిలోని అన్ని గ్రామాల్లో కోతుల బెడద రోజురోజుకూ మితిమీరిపోతోంది. గతంలో ఎన్నడూ లేని విధంగా కోతుల గుంపులు గ్రామాలపై దాడులు చేస్తుండటంతో ప్రజలు తీవ్ర భయాందోళనలకు గురవుతున్నారు. అటు వ్యవసాయ క్షేత్రాల్లో, ఇటు నివాస ప్రాంతాల్లో వానరాల వీరంగంతో సామాన్య జనం బెంబేలెత్తిపోతున్నారు. ప్రతీ రోజు కోతులు చిన్నారులు, వృద్ధులు, మహిళలు, రైతులపై దాడులు చేస్తూ విపరీతంగా గాయపరిచి ఇబ్బందులకు గురి చేస్తున్న సంఘటనలు చూడాల్సి వస్తుంది. ప్రధాన రహదారులు, పొలాలకు వెళ్ళే మార్గాలలో గుంపులు, గుంపులుగా ప్రయాణీకులకు, రోడ్డుపై నడుచుకుంటూ వెళ్ళే వారికి, పొలాలకు వెళ్ళే కూలి వారికి ఆంటకం కలిగిస్తూ.. నిత్యం భయం భయం గా వెళ్ళాల్సి వస్తుందని ప్రజలు



వాపోతున్నారు. ప్రతీ రోజు మండలంలో ఏదో ఒక గ్రామంలో కోతుల దాడితో గాయాల పాలై ఆసుపత్రి బాట పట్టాల్సి వస్తుంది

**చేతికొచ్చిన పంట చేజారుతోంది..రైతుల ఆవేదన:**

మండలంలోని దాదాపు అన్ని గ్రామాల్లో రైతులు పండించిన వరి, మిర్చి మొక్కజొన్న, పంటలను కోతులు పూర్తిగా నాశనం చేస్తున్నాయి. ఆరుగాలం కష్టపడి పండించిన పంటలు చేతికి వచ్చే సమయంలో కోతుల గుంపులు దాడి చేసి ధ్వంసం చేస్తుండటంతో రైతులు లబోదిబోమంటున్నారు. కోతులను తోలడానికి రైతులు కర్రలు పట్టుకుని గంటల తరబడి పొలాల్లోనే కాపలా ఉండాల్సి న పరిస్థితి ఏర్పడింది. గాలి తుపాకులు, సౌండ్ సిస్టమ్స్ వంటివి ఏర్పాటు చేసినప్పటికీ కోతులు ఏమాత్రం భయపడటం లేదని రైతులు వాపోతున్నారు.

**తలుపులు తెరిస్తే ఇక అంతే! ఇళ్లలోకి చొరబడి కోతుల బీభత్సం:.**

.కేవలం పొలాలకే పరిమితం కాకుండా, కోతులు ఇప్పుడు నేరుగా గ్రామాల్లోని ఇళ్లపైకి దాడులు చేస్తున్నాయి. ఇంటి కప్పులపై ఉన్న పెంకులను తీసివేయడం, కిటికీల గుండా లోపలికి చొరబడి నిత్యావసర వస్తువులను, వండిన ఆహారాన్ని ఎత్తుకుపోతున్నాయి. బయట ఆరబోసిన బట్టలను చింపివేయడం, నీళ్ల ట్యాంకులను అపరిశుభ్రం చేయడం వంటి పనులతో గృహిణులు నరకయాతన అనుభవిస్తున్నారు.కోతుల దాడులకు నిత్యం భయం భయం..ముఖ్యంగా చిన్న పిల్లలు, వృద్ధులు బయట తిరగాలంటేనే భయపడుతున్నారు. కోతుల గుంపులు ఒంటరిగా ఉన్నవారిపై దాడులు చేసి గాయపరుస్తున్న ఘటనలు మండలంలో నిత్యం ఎక్కడో ఒకచోట జరుగుతూనే ఉన్నాయి. పాఠశాలలకు వెళ్లే విద్యార్థుల చేతుల్లోని సంచులను లాక్కోవడంతో పిల్లలు పాఠశాలలకు వెళ్లడానికి వెనుకాడుతున్నారు. స్థానిక ప్రైమరీ హాస్పిటల్ మరియు ఆయా గ్రామాల్లో ఉన్న ప్రైవేట్ ఆర్ఎంపీలు మరియు పీఎంపీల దగ్గర సమాచారం తీసుకుంటే ప్రతీ గ్రామంలో వారానికి పదులకు పైగానే కోతుల దాడిలో గాయపడిన కేసులు వస్తున్నారని తెలిపారు. స్థానిక పీహెచ్సీ లో వాక్సిన్ అందుబాటులో ఉన్నా కూడా దాడుల వల్ల మరిన్ని కేసులు రోజు రోజుకూ నమోదు కావడం వల్ల ప్రజా జీవనం మరింత ఇబ్బంది అవుతుందని ప్రతీ ఒక్కరూ మొర పెట్టుకుంటున్నారు.

**ఆయా గ్రామాల సర్పంచ్, నూతన పాలకవర్గాల, అధికారుల చొరవ తీసుకోండి: గ్రామ ప్రజల ఆవేదన**

ఈ కోతుల బెడద సమస్యపై ఇనుగుర్తి గ్రామంతో పాటూ మండలంలోని అన్ని గ్రామాల ప్రజలు పలుమార్లు అధికారుల దృష్టికి తీసుకెళ్లినప్పటికీ, శాశ్వత పరిష్కారం లభించడం లేదని ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. ఇటీవలే నూతనంగా ఏర్పడిన గ్రామ పంచాయతీ పాలకవర్గాలు, అధికారులు ప్రత్యేక చొరవ తీసుకుని మంకీ కేచర్స్ (కోతులను పట్టే వారిని పిలిపించి) వారి సహాయంతో కోతులను బందించాలని కోరుతున్నారు.

# తొర్రూరు వార్త

## లాలుతండా సర్పంచ్ భూక్య లక్ష్మికి సన్మానం

ఇనుగుర్తి, జనవరి 8, ప్రభాతవార్త:



ఇటీవల స్థానిక సంస్థల ఎన్నికల్లో లాలుతండా గ్రామ సర్పంచ్ గా అధిక మెజారిటీతో విజయం సాధించిన భూక్య లక్షి ్మ వెంకన్నను గురువారం నాడు ఇనుగుర్తి మండల ఐసీడీఎస్ సూపర్ వైజర్ దుర్గ మరియు అంగన్వాడీ సిబ్బంది శాలువాతో సత్కరించి అభినందనలు తెలిపారు. గ్రామంలోని అంగన్వాడీ నూతన భవన నిర్మాణానికి నిధులు కేటాయించేలా ప్రయత్నించాలని, అంగన్వాడీ కేంద్రంలో పిల్లల మరియు గర్భిణీల నమోదు పెరిగేలా తండా ప్రజలలో అవగాహన పెంచేలా సహకరించాలని సూపర్వైజర్ కోరారు. అంగన్వాడీ టీచర్ సంగీత, సహాయకురాలు లలిత, చిన్నారులు, గ్రామస్తులు పాల్గొన్నారు.

## డీఎస్సీ నోటిఫికేషన్ విడుదల చేయాలి

నెల్లికుదురు,జనవరి 8,ప్రభాతవార్త



డీఎస్సీ నోటిఫికేషన్ విడుదల చేసి నిరుద్యోగులను ఆదుకోవాలని రాష్ట్ర బీఈడీ అభ్యర్థుల సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షులు కోటగిరి కిరణ్ కుమార్ డిమాండ్ చేశారు.ఈ సందర్భంగా కళ్ళతో మాట్లాడుతూ విలేకరులతో మాట్లాడుతూ...రాష్ట్ర బీఈడీ అభ్యర్థుల సంఘం ఆధ్వర్యంలో హరీష్ తో కలిసి వినతి పత్రం అందచేశామని,డైరెక్టర్ ఆఫ్ స్కూల్ ఎడ్యుకేషన్ విద్యాశాఖ సంచాలకులు శ్రీ నవీన్ నికోలస్ గారికి మరియు వరంగల్, ఖమ్మం, నల్లగొండ నల్గొండ ఉపాధ్యాయ ఎమ్మెల్సీ శ్రీ పింగిలి శ్రీపాల్ రెడ్డి గారికి వినతి పత్రం అందించి తక్షణమే డీఎస్సీ నోటిఫికేషన్ విడుదల చేసి నిరుద్యోగులను ఆదుకోవాలని, అలాగే విద్యావ్యవస్థను బలోపేతం చేయడానికి కృషి చేయాలని కోరడం జరిగింది. దానికి సమాధానంగా ఈ సంవత్సరంలో ముఖ్యమంత్రి విడుదల చేస్తామన్న 40 వేల పోస్టులలో కొన్ని పోస్టులతో డీఎస్సీ ఉంటుందని, ఎప్పుడూ అనేది సమయం, పోస్టుల సంఖ్య చెప్పబోమని నికోలస్ గారు వివరణ ఇచ్చారు.

## కోర్టు వాయిదాలకు హాజరుకాని వ్యక్తి అరెస్టు

నరసింహుల పేట జనవరి 8 ప్రభాతవార్త



గత 2019 సంవత్సరంలో కొట్టుకున్న కేసులో నిందితులుగా ఉన్న పెద్ద నాగారం గ్రామానికి చెందిన బొక్క జగన్మోహన్ రెడ్డి కోర్టు వాయిదాలకు హాజరు కాకపోవడంతో అరెస్టు చేసినట్లు ఎస్సై సురేష్ తెలిపారు ఈ సందర్భంగా ఎస్సై మాట్లాడుతూ కోర్టు నిబంధన మేరకు కోర్టు ఇచ్చిన తేదీలలో హాజరు కాకపోవడంతో తొర్రూర్ మెజిస్ట్రేట్ ఉత్తరాల మేరకు గురువారం అరెస్టు చేసి జైలుకు పంపినట్లు ఎస్సై తెలిపారు.

## ఆదర్శ గ్రామంగా మార్చేందుకు సహకరించాలి

*గూడూరు, జనవరి 8, ప్రభాతవార్త*

గూడూరును ఆదర్శ గ్రామంగా తీర్చిదిద్దేందుకు అన్ని శాఖల గ్రామస్థాయి అధికారులు పాలకవర్గానికి సహకరించాలని సర్పంచ్ వాంకుడోతు సునితకొమ్మాలునాయక్, ఉపసర్పంచ్ చంటి స్వామి విజ్ఞప్తి చేసారు. స్థానిక గ్రామపంచాయతి కార్యాలయంలో గురువారం పంచాయతి పరిధిలోని వివిధ శాఖల గ్రామస్థాయి సిబ్బందితో నిర్వహించిన సమావేశంలో వారు మాట్లాడారు. పరస్పర సహకారంతో, సలహాలు, సూచనలతో ప్రజలకు ఉన్నతమైన సేవలు అందించేందుకు సమిష్టిగా కృషి చేసేందుకు ప్రయత్నించాలన్నారు. గ్రామస్థాయిలో ఎవరి శాఖకు సంబంధించి ఏ సమస్యలున్నా పాలకవర్గ ధృష్టికి తెచ్చి వాటి పరిష్కారానికి



ప్రయత్నించాలన్నారు. ప్రభుత్వ సంక్షేమ పథకాలను ప్రజలకు అందివ్వడంలో పాలకవర్గంతో కలిసి పని చేయాలని కోరారు. ఈ సందర్భంగా అంగన్వాడీ కేంద్రాలు, జెడ్పీ ఉన్నత పాఠశాలల్లో నెలకొని ఉన్న సమస్యల పరిష్కారం దిశగా చర్యలు తీసుకోవాలని ఆయా సిబ్బంది సర్పంచ్‌కు విజ్ఞప్తి చేసారు. బాలుర ఉన్నత పాఠశాలలో ఇబ్బందికరంగా తయారైన పాత బావి బొందను పూడ్పించాలని, మంచినీటి సౌకర్యం కొరకు మిషన్ భగీరథ పైపులైన్ కనెక్షన్ ఇప్పించాలని హైస్కూల్ ఉపాధ్యాయుడు అనిల్ కోరారు. హైస్కూల్‌లో విద్యార్థుల సంఖ్య పెంచేందుకు ఉపాధ్యాయులు నిర్వహించే బడిబాట కార్యక్రమానికి సహకరించాలని ఆయన విజ్ఞప్తి చేసారు. అంగన్వాడీ కేంద్రాల్లో విద్యుత్ సౌకర్యం ఏర్పాటుకు, మంచినీటి సౌకర్యం అందించేందుకు చర్యలు తీసుకోవాలని పలువురు అంగన్వాడీ టీచర్లు విజ్ఞప్తి చేసారు. గ్రామైక్య సంఘాలకు సమావేశ భవనాల నిర్మాణానికి స్థలం ఇప్పించాలని విఓఎలు కోరారు. ఈ సందర్భంగా సర్పంచ్ మాట్లాడుతూ హైస్కూల్ ప్రాంగణంలో ఉన్న పాతబావిని పూడ్చి క్రీడా మైదానాన్ని అభివృద్ధి చేసేందుకు కృషి చేస్తామని, భగీరథ నీటిని అందిస్తామని అన్నారు. అంగన్వాడీ కేంద్రాలకు విద్యుత్ కనెక్షన్లు ఇప్పించే దిశగా చర్యలు చేపడతామన్నారు. సమావేశం ద్వారా తమ ధృష్టికి వచ్చిన అన్ని సమస్యల పరిష్కారానికి అవసరమైన రీతిలో చర్యలు చేపట్టడానికి తమ వంతు కృషి చేస్తామన్నారు. పట్టణంలో కోతుల బెడద నివారణ ప్రక్రియ మళ్లీ మొదలు పెడతామన్నారు. సమావేశంలో పంచాయతి కార్యదర్శి అశోక్, వార్డు సభ్యులు దారావత్ కిషన్, పత్తెం వెంకన్న, వాంకుడోతు జ్యోతి, వాంకుడోతు మౌనిక, వాంకుడోతు భద్రమ్మ, గుగులోతు వినోద, ఐకెపి సిసిలు కుమారస్వామి, పర్వీన్, ఎఫ్ఎ సదయ్య, ఎఎన్ఎంలు, ఆశ వర్కర్లు, విఓఎలు పాల్గొన్నారు.

## రాత్రి వేళ రోడ్డెక్కిన మొసలి పాకాల చెరువుకు తరలింపు

*గూడూరు, జనవరి 8, ప్రభాతవార్త*

నీటి వనరుల్లో ఉండాల్సిన మొసలి రోడ్డెక్కింది. గమనించిన బాటసారులు దానిని చాకచక్యంగా బంధించి అటవీశాఖ వారికి అప్పగించడంతో వారు దానిని సురక్షితంగా పాకాల చెరువులో వదిలిపెట్టారు. మండలంలో ఇటీవలి కొన్ని సంవత్సరాలుగా పలు గ్రామాల్లో, ప్రాంతాల్లో మొసళ్లు దర్శనమిస్తున్న సంఘటనలు చోటు చేసుకున్నాయి. ఇదే క్రమంలో బుధవారం రాత్రి కూడా మండలంలోని సీతానాగారం శివారు భూక్యదస్రుతండాకు వెళ్లే మార్గంలో ఆ తండాకు వెళ్లే వారికి మొసలి రోడ్డుపై దర్శనమిచ్చింది. వారు ఏమాత్రం బెదరకుండా చేపల వల సహాయంతో చాకచక్యంగా దానిని బంధించి అదేరాత్రి అటవీశాఖ వారికి అప్పగించారు. అటవీ సిబ్బంది గురువారం ఉదయం మొసలిని పాకాల చెరువుకు తరలించి చెరువులో వదిలిపెట్టారు. గతంలో కూడా పాకాలవాగు వెంట ఉన్న సమీప గ్రామాల్లో మొసళ్లు కనిపించగా వాటిని బంధించి పాకాల చెరువులో వదిలిపెట్టిన సంఘటనలు మండలవాసులకు తెలిసిందే. కాగా మొసలిని బంధించి అటవీశాఖ వారికి అప్పగించిన



దస్రుతండాకు చెందిన భూక్య సుమన్, బానోతు సురేష్, దారావత్ రాజకుమార్, గుగులోతు సాగర్, భూక్య లోకేష్, అనిల్, పవన్‌లను ఆ గ్రామ సర్పంచ్ భూక్య వంగీలాల్‌నాయక్ అభినందించారు.

## వ్యాపారుల చూపు... మేడారం వైపు...

*గూడూరు, జనవరి 8, ప్రభాతవార్త*

మహా కుంభమేళాగా చెప్పుకునే మేడారం సమ్మక్క, సారాలమ్మ దేవతల



జాతర మరో ఇరవై రోజుల్లో ప్రారంభం కానుంది. జాతర జరిగే సమయానికి ముందస్తుగా వెళితే తల్లులను సులభంగా దర్శనం చేసుకోవచ్చని ఇప్పటి నుండే ఒక పక్క భక్తులు వివిధ ప్రాంతాల నుండి తరలి వెళుతుండగా జాతర పేరుతో నాలుగు రాళ్లు సంపాదించుకునేందుకు పలువురు వ్యాపారులు కూడా మేడారం బాట పడుతున్నారు. ఇందులో చిన్నాచితక వ్యాపారులు కూడా అనేకమంది ఉంటారనే విశయం తెలిసిందే. జాతరకు తరలివెళ్లే వారితో గూడూరు జాతీయ రహదారి మార్గం కూడా ఇటీవల బిజీగా మారింది. ఈ పరంపరలో ఐస్‌క్రీం అమ్ముకునే వ్యాపారులు తమ తోపుడు బండ్లను ఒక డిసిఎం వ్యాన్‌లో గూడూరు మీదుగా తరలిస్తున్న దృశ్యం గురువారం కనబడింది. వీటిని తీసుకువెళుతున్న చిరు వ్యాపారులు ఇతర రాష్ట్రాలకు చెందిన వారు కావడం మరో విశేషం.

## పది పరీక్షల సన్నద్ధతపై పరిశీలన

*గూడూరు, జనవరి 8, ప్రభాతవార్త*

పదవ తరగతి వార్షిక పరీక్షలకు విద్యార్థుల సన్నద్ధతపై ప్రత్యేక పరిశీలన నిమిత్తం జిల్లా విద్యాశాఖ అసిస్టెంట్ స్టాటిస్టికల్ కో ఆర్డినేటర్ ఎం సంతోష్



గురువారం మండలంలోని ఉన్నత పాఠశాలలను సందర్శించారు. ఈమేరకు మచ్చర్ల హైస్కూల్, గూడూరులోని బాలుర, బాలికల ఉన్నత పాఠశాలలను ఆయన సందర్శించి ఎస్ఎస్‌సి విద్యార్థులతో మాట్లాడారు. విద్యార్థుల ప్రస్తుత స్థితిగతులు, చదువులో వారు ఎదుర్కొంటున్న సమస్యలు, ఇప్పటి వరకు సాధించిన పురోగతిని సబ్జెక్టుల వారీగా సమీక్షించారు. వెనకబడి ఉన్న విద్యార్థుల బలహీనతలను అధిగమించేందుకు అనుసరించాల్సిన పద్దతుల గురించి పలు సూచనలు చేసారు. గణితం, భౌతికశాస్త్రం, సోషల్‌స్టడీస్ సబ్జెక్టులపై రోజువారీ పునశ్చరణ చేయాలని, నమూనా ప్రశ్నాపత్రాలతో సాధన చేయించాలని, పరీక్షల సమయంలో సమయ నిర్వహణ, సమాధానాలు రాసే విధానాలు, ప్రశ్నలకిచ్చే ప్రాధాన్యతల గురించి పలు సూచనలు చేసారు. పరీక్షలంటే భయపడాల్సిన పని లేదని, ఆత్మ విశ్వాసంతో సమర్థవంతంగా వాటిని ఎదుర్కోవాలని విద్యార్థులకు ధైర్యం చెప్పారు. ఉపాధ్యాయులు పూర్తి స్థాయిలో కృషి చేసి ఎస్ఎస్‌సిలో నూరు శాతం ఫలితాలు సాధించాలని కోరారు. ఆయన వెంట గూడూరు ఎమ్మీఓ రవికుమార్ పాల్గొన్నారు.

## ఇనుగుర్తిలో జిల్లా స్థాయి "కబడ్డీ టోర్నమెంట్‌కబడ్డీ టోర్నమెంట్ కరపత్రాల ఆవిష్కరణ

*ఇనుగుర్తి, జనవరి 8, ప్రభాతవార్త*

క్రీడా పోటీల నిర్వాహణతోనే యువకులలో ఉన్న ప్రతిభని వెలికితీయవచ్చని ఇనుగుర్తి ఎస్సై గంగారపు కర్ణాకర్, సర్పంచ్ తమ్ముడపల్లి కుమార్ అన్నారు. గురువారం నాడు స్తానిక ప్రభుత్వ పాఠశాల ఆవరణలో ఇనుగుర్తి కబడ్డీ అసోసియేషన్ వారి ఆధ్వర్యంలో ఈ నెల 11 నుండి 13 వరకు ఉమ్మడి వరంగల్ జిల్లా స్థాయి కబడ్డీ టోర్నమెంట్ కు సంబంధించిన కరపత్రాలని ఆవిష్కరించారు. ఈ సందర్భంగా నిర్వాహకులను ఎస్సై మరియు సర్పంచ్ అభినందించి మాట్లాడుతూ.. ఇనుగుర్తి అంటేనే క్రీడలకు పుట్టినిల్లని అలాంటి ఈ గ్రామంలో ఉమ్మడి వరంగల్ జిల్లా స్థాయి పోటీల నిర్వాహణ అభినందనీయమని, అన్ని జిల్లాలలో మరియు మహబూబాబాద్ జిల్లాలో ఉన్న ఉత్సాహవంతమైన యువకులు ఈ టోర్నమెంట్ లో పాల్గొని మెరుగైన ప్రతిభ కనబర్చాలని తెలిపారు. అదే విధంగా క్రీడాకారులకు ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా నిర్వహించాలని బాద్యులకు సూచించారు. ఈ కార్యక్రమంలో టోర్నమెంట్ నిర్వాహకులు బూర రాజేష్, తమ్ముడపల్లి భరత్, నాయకులు చిన్నాల కట్టయ్య, దుంపల సందీప్, మాంకాలి సలీం, వెంకయ్యగారి మధు, ఎం.డీ రహీమ్, పరుపాటి రవీందర్, వల్లంల మురళి, చిన్నాల ప్రశాంత్, గాడుదుల గణేష్, జానీ ఉపాధ్యాయుడు అమ్మ యాకయ్య తదితరులు పాల్గొన్నారు.






## పాఠశాలల అభివృద్ధికి దాతల సహకారం అభినందనీయం సర్పంచ్ యాకయ్య

*నరసింహుల పేట జనవరి 8 ప్రభాతవార్త*

ప్రభుత్వ పాఠశాల అభివృద్ధికి దాతల సహకారం అభినందనీయమని సర్పంచ్ పెదమాముల యాకయ్య ఎంఈఓ రామ్మోహన్రావు అన్నారు.



గురువారం మండల కేంద్రంలోని ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో చదువుతున్న విద్యార్థులకు సీకే బిర్లా గ్రూపు వారి ఆర్థిక సహకారంతో నరసింహుల పేట మండల కేంద్రానికి చెందిన కడుదుల చంద్రయ్య అల్లుడు చిన్న బిక్షపతి సహకారంతో 150 మంది విద్యార్థులకు సుమారు రెండు లక్షల 50 వేల రూపాయలు విలువైన బ్యాగు లగేజీ హ్యాండ్ బ్యాగ్ కప్స్ టీషర్ట్ సామాగ్రి అందజేశారు ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు జినుకల రమేష్ ఉపసర్పంచ్ యాకయ్య యూత్ కాంగ్రెస్ మండల అధ్యక్షులు శ్రీకాంత్ నియోజకవర్గం యూత్ కాంగ్రెస్ పార్టీ కార్యదర్శి అనిల్ కుమార్ యాదవ్ యాదగిరి యాకయ్య తదితరులు పాల్గొన్నారు.

## ఎస్జిఎఫ్ బాలబాలికల సాఫ్ట్ బాల్ క్రీడలు

*నెల్లికుదురు, జనవరి 8, ప్రభాత వార్త*

ఉమ్మడి వరంగల్ జిల్లా 69వ ఉమ్మడి వరంగల్ జిల్లా ఎస్జిఎఫ్ బాలబాలికల సాఫ్ట్ బాల్ ఒక్కరోజు క్రీడా ఎంపిక పోటీలను స్థానిక ఎంఈఓ రామదాసు ప్రారంభించిగా,స్థానిక ఉన్నత పాఠశాల యందు విజయవంతంగా ముగిశాయి. ఉమ్మడి జిల్లా నుండి సుమారు 200 మంది పాల్గొనగా ఉత్తమ ప్రతిభ కనబరిచిన క్రీడాకారులను రాష్ట్రస్థాయి పోటీలకు



ఎంపిక చేసామని మహబూబాబాద్ జిల్లా ఎస్జిఎఫ్ సెక్రటరీ గండి సత్యనారాయణ గారు తెలిపారు. ఈ కార్యక్రమంలో స్థానిక ఎంఈఓ రామదాసు గారు మాట్లాడుతూ క్రీడల్లో రాణిస్తే ఉజ్వల భవిష్యత్తు ఉంటుందని మరియు ఉన్నత విద్య ఉద్యోగలలో మంచి అవకాశం లభిస్తుందని కావున క్రీడాకారులు అందరు మంచి క్రమశిక్షణతో క్రీడల్లో రాణించాలని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో స్థానిక ఫిజికల్ డైరెక్టర్ సిహెచ్ ఐలయ్య గారు జోనల్ సెక్రెటరీ ఇమామ్ గారు కన్వీనర్లు రవికుమార్ సునీల్ ప్రణయ్ మిగతా ఉమ్మడి జిల్లా పాల్గొన్నారు

# యూరియా పంపిణీ ప్రక్రియ పారదర్శకంగా కొనసాగాలి

**- జిల్లా కలెక్టర్ షేక్ రిజ్వాన్‌బాషా**

**బచ్చన్నపేట, జనవరి 8 ప్రభాతవార్త :** యూరియా పంపిణీ ప్రక్రియ పారదర్శకంగా కొనసాగాలని జిల్లా కలెక్టర్ షేక్ రిజ్వాన్‌బాషా తెలిపారు. గురువారం బచ్చన్నపేట మండలంలో కలెక్టర్ పర్యటించి యాసంగి సీజన్‌లో రైతులకు యూరియా ఎరువుల సరఫరా, పంపిణీ పరిస్థితులు, యూరియా బుకింగ్ యాప్ అమలును క్షేత్రస్థాయిలో పరిశీలించారు. ఈ సందర్భంగా కలెక్టర్ గోపాల్ నగర్, పీఏసీఎస్ బచ్చన్నపేట, ఎంజీసీ బచ్చన్నపేట కేంద్రాలను సందర్శించి అక్కడి నిల్వలు, అమ్మకాలు, బుకింగ్ విధానం, రైతులకు అందుతున్న సేవలపై సమగ్రంగా సమీక్షించారు. గురువారం నాటికి అందుబాటులో ఉన్న ప్రారంభ యూరియా నిల్వలను అధికారులు కలెక్టర్ కి



వివరించారు. పీఏసీఎస్ బచ్చన్నపేటలో 1067 బ్యాగులు, ఎంజీసీ బచ్చన్నపేటలో 333 బ్యాగులు, గోపాల్‌నగర్‌లో 444 బ్యాగులు నిల్వలుగా ఉన్నాయని తెలిపారు. ఈ సందర్భంగా కలెక్టర్ మూడు కేంద్రాలలో ఉన్న రైతులను యూరియా బుకింగ్ యాప్ అమలుపై అభిప్రాయాలను తెలుసుకోగా యాప్ ద్వారా ముందుగానే బుకింగ్ చేసుకోవడం వల్ల వరుసలో నిలబడాల్సిన అవసరం లేకుండా, సమయం వృథా కాకుండా సులభంగా యూరియా పొందగలుగుతున్నామని రైతులు సంతృప్తి వ్యక్తం చేశారు. యాప్ అమలుతో పారదర్శకత పెరిగిందని, అనవసరమైన గందరగోళం తగ్గిందని రైతులు తెలిపారు. అలాగే రైతులు పండిస్తున్న పంటల గురించి కలెక్టర్ అడగగా కోతుల బెడద కారణంగా వేరుశనగ, చిరుధాన్యాలు వంటి ఇతర పంటలను సాగు చేయలేక పోతున్నామని, ప్రధానంగా వరి పంటనే సాగు చేస్తున్నామని ఎక్కువ మంది రైతులు తెలిపారు. ఈ సమస్యపై సంబంధిత శాఖల అధికారులను సమన్వయం చేసి అవసరమైన చర్యలు తీసుకుంటామని కలెక్టర్ రైతులకు భరోసా ఇచ్చారు. అనంతరం కలెక్టర్ మాట్లాడుతూ యూరియా పంపిణీ ప్రక్రియ పూర్తిగా పారదర్శకంగా కొనసాగాలని, యూరియా బుకింగ్ యాప్ ద్వారా మాత్రమే అమ్మకాలు జరగాలని అధికారులకు ఆదేశించారు. రైతులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా అవసరమైన సమయంలో అవసరమైన పరిమాణంలో యూరియా అందేలా నిరంతర పర్యవేక్షణ చేపట్టాలని సూచించారు. జిల్లాలో తగినంత యూరియా నిల్వలు ఉన్నందున రైతులు ఆందోళన చెందవద్దని కలెక్టర్ భరోసా ఇచ్చారు. ఈ పరిశీలన కార్యక్రమంలో జిల్లా వ్యవసాయ అధికారి అంబికా సోని వారి సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.



## జంతు వధ శాలను పునరుద్ధరించాలి

**నగర మేయర్ శ్రీమతి గుండు సుధారాణి**

**ఖాజీపేట కమేలా ను క్షేత్ర స్థాయిలో పరిశీలన**

**వరంగల్ సిటీ జనవరి 8 ప్రభాతవార్త**



ఖాజీపేట లో గల జంతు వధ శాల (కమేలా)ను పునరుద్ధరించాల్సిన అవసరం ఉందని నగర మేయర్ శ్రీమతి గుండు సుధారాణి అభిప్రాయపడ్డారు. గురువారం బల్దియా పరిధి 63 వ డివిజన్ పరిధి లోగల కమేలా, 28 వ డివిజన్ ఇంతేజార్ గంజ్ ప్రాంతం లో మేయర్ శానిటేషన్ తనిఖీలు చేశారు. ప్రతి కమర్షియల్ దుకాణానికి టైం షెడ్యూల్ కేటాయించి చెత్త సేకరణ జరపాలని ఎవరైనా దుకాణ దారులు చెత్తను రోడ్డుపై వేస్తే పెనాల్టీ లు విధించాలని అన్నారు. అనంతరం ఖాజీపేట లో గల కమేలా తో పాటు ఇంటిగ్రేటెడ్ నాన్ వెజ్ మార్కెట్ ను మేయర్ క్షేత్ర స్థాయిలో సందర్శించారు, స్లాటర్ హౌస్ (కమేల) ను పరిశీలించి అధికారుల ఆదేశించిన మేయర్ పూర్తి స్థాయిలో జంతు వధ శాలను పునరుద్ధరించాలని అన్నారు. సమీపం లో గల ప్రభుత్వ భూమిని శుభ్రం చేసి చుట్టూ ప్రహరీ గోడ నిర్మించాలని, అందులో ఏలాంటి నిర్మాణం చేపడితే ఉపయుక్తంగా ఉంటుందనే విషయాన్ని ఇంజినీరింగ్ అధికారులు నిర్ధారించాలన్నారు. ఈ కార్యక్రమంలో కార్పొరేటర్ విజయ శ్రీ రజాలే, సి ఎం హెచ్ ఓ డా.రాజారెడ్డి, ఏ ఈ విజయ లక్ష్మీ ృ, సానిటరీ ఇన్స్పెక్టర్ రవీందర్ యాదవ్, తదితరులు పాల్గొన్నారు.

## పిఆర్టియు టిఎస్ గీసుగొండ మండల డైరీ-2026 ఆవిష్కరణ

**గీసుగొండ ప్రభాతవార్త.**



గీసుగొండ మండల శాఖ ఆధ్వర్యంలో రూపొందించిన 2026 పి ఆర్ టి యు టి ఎస్ సంవత్సర డైరీని గీసుగొండ మండల విద్యాశాఖ అధికారి ఎస్. రవీందర్ బుధవారం ఎంఆర్సీ గీసుగొండలో ఘనంగా ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో పిఆర్టియు టిఎస్ గీసుగొండ మండల అధ్యక్షులు కల్లూరి వెంకటేశ్వర్లు, ప్రధాన కార్యదర్శి మార్త శ్రీనివాస్, రాష్ట్ర అసోసియేట్ అధ్యక్షులు వెంకట్రావు, జ్యోత్స్న ప్రభ, స్వరూప రాణి తదితరులు పాల్గొన్నారు. పెద్ద సంఖ్యలో ఉపాధ్యాయులు హాజరై కార్యక్రమాన్ని విజయవంతం చేశారు. డైరీ ఉపాధ్యాయులకు ఉపయోగకరంగా ఉంటుందని వక్తలు అభిప్రాయపడ్డారు.

### ఎన్నికల కోడ్ ముగిసినా విగ్రహాలు-

# శిలాఫలకాలపై పరదాలు తొలగించని అధికారులు

**గీసుగొండ ప్రభాతవార్త.** గ్రామపంచాయతీ ఎన్నికలు పూర్తై ఎన్నికల కోడ్ ఎత్తివేసినప్పటికీ, గ్రామాల్లోని విగ్రహాలు, శిలాఫలకాలపై వేసిన పరదాలు ఇప్పటికీ తొలగించకపోవడం అధికారుల నిర్లక్ష్యానికి నిదర్శనంగా మారింది. నిబంధనల ప్రకారం కోడ్ ముగిసిన వెంటనే పరదాలు తొలగించి ప్రభుత్వ ఆస్తులను ప్రజలకు అందుబాటులోకి తేవాల్సి ఉండగా, సంబంధిత అధికారులు అలసత్వం వహిస్తున్నారని గ్రామస్తులు ఆరోపిస్తున్నారు. గీసుగొండ మండలం కొనయమాకుల గ్రామ పరిధిలో రైతు వేదిక వద్ద ఉన్న శిలాఫలకం, మరియాపురం క్రాస్‌రోడ్డు వద్ద శిలాఫలకం, కంపోస్టు యార్డ్ వద్ద శిలాఫలకం, గంగాదేవిపల్లి సమీపంలోని విగ్రహంపై ఎన్నికల సమయంలో వేసిన పరదాలు నెలలు గడిచినా అలాగే ఉన్నాయి. కోడ్ అమలులో ఉన్నప్పుడు



నిబంధనల పేరుతో తక్షణ చర్యలు తీసుకున్న అధికారులు, కోడ్ ముగిసిన తర్వాత పరదాల తొలగింపుపై పట్టించుకోవడం లేదన్న విమర్శలు వెల్లువెత్తుతున్నాయి. గ్రామ స్థాయిలో పరదాలు తొలగించాల్సిన బాధ్యత గ్రామ కార్యదర్శి, గ్రామపంచాయతీ అధికారులదేనని, అలాగే మండల స్థాయిలో పర్యవేక్షణ చేయాల్సిన పంచాయతీ విస్తరణాధికారులు (పీడీఓలు), జిల్లా అధికారులు తనిఖీలు చేయకపోవడమే సమస్య కొనసాగడానికి కారణమని స్థానికులు అంటున్నారు. ప్రజాధనంతో నిర్మించిన రైతు వేదికలు, ప్రభుత్వ విగ్రహాలు పరదాల వెనుకే ఉండిపోవడం ప్రజాస్వామ్య విలువలకు విరుద్ధమని గ్రామస్తులు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. ఎన్నికల కోడ్ ముగిసినా ప్రభుత్వ ఆస్తులు ఇంకా పరదాల్లోనే ఉండటం ఎవరి బాధ్యత? అన్న ప్రశ్నలు తలెత్తుతున్నాయి. ఇప్పటికైనా ఉన్నతాధికారులు స్పందించి సంబంధిత గ్రామ కార్యదర్శులు, పంచాయతీ అధికారుల బాధ్యతను నిర్ధారించి, విగ్రహాలు-శిలాఫలకాలపై ఉన్న పరదాలను వెంటనే తొలగించి ప్రజలకు అందుబాటులోకి తేవాలని గ్రామ ప్రజలు డిమాండ్ చేస్తున్నారు.

# పాఠశాల పేరుతో యూనివర్శిటీ భూముల కబ్జా సరికాదు

**- ఎమ్మెల్యే వ్యాఖ్యలపై కేయూ**

**బీఆర్ఎస్వీ నేతల మండిపాటు**

**ఎడ్యుకేషన్ కేయూ, జనవరి 8 ప్రభాతవార్త :** అసెంబ్లీ సమావేశాల్లో వరంగల్ పశ్చిమ ఎమ్మెల్యే నాయిని రాజేందర్‌రెడ్డి యూనివర్సిటీ భూముల్లో ఇంటిగ్రేటెడ్ స్కూల్ ఏర్పాటు విషయంలో అనాలోచితంగా నిర్ణయం తీసుకుని ఇప్పుడు మా విద్యార్థి విభాగంపై తప్పుడుగా మాట్లాడడాన్ని తీవ్రంగా వ్యతిరేకిస్తూ బీఆర్ఎస్వీ గెస్ట్‌హౌస్‌లో విలేకరుల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా యూనివర్సిటీ రాష్ట్ర నాయకులు కత్తెరపల్లి దామోదర్, డా.కొమురయ్య, బీఆర్ఎస్వీ ఇంచార్జి జెట్టి రాజేందర్ మాట్లాడుతూతెలంగాణ అసెంబ్లీలో వరంగల్ పశ్చిమ ఎమ్మెల్యే రాజేందర్ రెడ్డి కాకతీయ యూనివర్సిటీ భూమిలో ఇంటిగ్రేటెడ్ పాఠశాల నిర్మాణానికి సంబంధించి చేసిన వ్యాఖ్యలను బీఆర్ఎస్వీ తీవ్రంగా ఖండిస్తుందని వారు పేర్కొన్నారు. యూనివర్సిటీ భూమిలో పాఠశాల నిర్మాణాన్ని వ్యతిరేకిస్తున్నది ఒక్క బీఆర్ఎస్‌కు అనుబంధమైన బీఆర్ఎస్వీ అని, మిగతా అన్ని విద్యార్థి సంఘాలు దీనికి మద్దతు ఇస్తున్నాయని విద్యార్థి సమస్యలపై నిరంతరం పోరాడుతున్న విద్యార్థి సంఘం ప్రస్థానాన్ని అసెంబ్లీ వేదికగా వక్రీకరించడం సిగ్గుచేటు అన్నారు. బీఆర్ఎస్వీ విద్యాసంస్థలకు వ్యతిరేకం కాదని, ఇంటిగ్రేటెడ్ పాఠశాల నిర్మాణాన్ని స్వాగతిస్తామని తెలిపారు. కానీ దానికి యూనివర్సిటీ భూమిని త్యాగం చేయడం అంగీకరించబోమని స్పష్టం చేశారు. భవిష్యత్తు తరాల విద్యార్థుల అవసరాల కోసం యూనివర్సిటీ భూములను కాపాడటం తమ బాధ్యత అన్నారు. హనుమకొండ పరిసర ప్రాంతాల్లో ప్రభుత్వ భూములు లేవని చెప్పడం వాస్తవ విరుద్ధమని బీఆర్ఎస్వీ నాయకులు స్పష్టం చేశారు. హన్మకొండ చుట్టుపక్కల అనేక ప్రభుత్వ భూములు ఉన్నప్పటికీ,




వాటిని పక్కనపెట్టి యూనివర్సిటీ భూమినే లక్ష్యంగా చేసుకోవడం వెనుక కబ్జాకుట్ర దురుద్దేశం కనిపిస్తోందని విమర్శించారు. యూనివర్సిటీ ముందున్న టీబీ ఆస్పత్రి స్థలం సహా ప్రత్యామ్నాయ భూములు ఉన్నాయని గుర్తు చేశారు. గతంలో కాకతీయ యూనివర్సిటీ భూములపై జరిగిన అక్రమాలపై బీఆర్ఎస్వీ పోరాటం చేయడంతో సర్వే నిర్వహించినా, ఆ సర్వే రిపోర్టును ఇప్పటివరకు ఎందుకు బహిర్గతం చేయలేదని ప్రశ్నించారు. ఇప్పుడు మళ్లీ పాఠశాల నిర్మాణంపేరుతో యూనివర్సిటీ భూమిని కబ్జా చేసే ప్రయత్నంగా ఈ చర్యలు ఉన్నాయని ఆరోపించారు. కాకతీయ యూనివర్సిటీ ఒక స్వతంత్ర, స్వాయత్త విద్యా సంస్థ అని బీఆర్ఎస్వీ నాయకులు తెలిపారు. రాష్ట్ర ప్రభుత్వం గానీ, స్థానిక ఎమ్మెల్యే గానీ యూనివర్సిటీపై పెత్తనం చెలాయించే హక్కు ఎవరికీ లేదని, ఇది రాజ్యాంగ విరుద్ధమని స్పష్టం చేశారు. యూనివర్సిటీ భూమిని పాఠశాలకు కేటాయించేందుకు చట్టబద్ధమైన ఆధారాలు ఏవైనా ఉంటే ప్రజల ముందు ఉంచాలని డిమాండ్ చేశారు. చివరగా యూనివర్సిటీ భూమిలో ఇంటిగ్రేటెడ్ పాఠశాల నిర్మాణ నిర్ణయాన్ని వెంటనే వెనక్కి తీసుకోవాలి. యూనివర్సిటీ భూములపై జరిగిన సర్వే రిపోర్టును తక్షణమే బహిర్గతం చేయాలని డిమాండ్ చేశారు లేనిపక్షంలో అక్రమాల్లో పాల్గొన్న వారిపై చర్యలు తీసుకునే వరకు బీఆర్ఎస్వీ పోరాటం కొనసాగుతుందని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో జిల్లా కోర్డినేటర్లు రాకేష్ యాదవ్, పిల్లల నాగరాజు, ముస్కే రాము, గొల్లపల్లి వీరు, పస్తం అనిల్ కొరాపెల్లి రాజేష్ పాల్గొన్నారు.

## రివర్స్‌ఆఫ్ గ్రేస్ పుస్తక ఆవిష్కరణ

ఎడ్యుకేషన్ కేయూ, జనవరి 8 ప్రభాతవార్త :



కాకతీయ యూనివర్సిటీ పాలకమండలి సభ్యులు,అర్థశాస్త్ర విభాగం అధిపతి ప్రొఫెసర్ బి. సురేష్‌లాల్ రచించిన "రివర్స్ ఆఫ్ గ్రేస్ " అనే గ్రంథంను యూనివర్సిటీ పరిపాలన భవనంలో కాకతీయ యూనివర్సిటీ వి.సి ఆచార్య కే ప్రతాప్ రెడ్డి, ఇండియన్ ఎకనామిక్ అసోసియేషన్, చీఫ్ కన్వీనర్ డా. అనిల్ కుమార్ ఠాకూర్ సంయుక్తంగా ఆవిష్కరించడం జరిగింది. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రొఫెసర్ బి.సురేష్‌లాల్ పలుజాతీయ, అంతర్జాతీయ అంశాలపై లోతైన పరిశోధనలు చేస్తూ వివిధ వ్యాసాలను, పదుల సంఖ్యలో గ్రంథాలను రచించిన అనుభవం ఉందని. ప్రస్తుత గ్రంథం మానవాళి మనుగడలో జలవనరుల ఆవశ్యకత పై విస్తృతమైన విశ్లేషణ తో కూడిన అంశాలను పొందుపరచడం జరిగిందని, సామాజిక శాస్త్ర పరిశోధకులకు మాత్రమే పరిమితం కాకుండా అన్ని విభాగాల విద్యార్థులు ప్రొఫెసర్లు, పరిశోధకులు అధ్యయనం చేయాల్సిన ప్రాధాన్యత ఈ గ్రంథంకు ఉందని ఈ సందర్భంగా మాట్లాడడం జరిగింది. ఈ కార్యక్రమంలో మరో పాలకమండలి సభ్యురాలు అనితరెడ్డి, అర్థశాస్త్ర అధ్యాపకులు డా. సాంబశివరావు, డా.వీరేందర్, డా.రాజేష్, డా.శ్రీధర్ కుమార్ లొద్, డా.హరి శంకర్, డా.రవీందర్, డా.నవీన్, వెంకన్న పరిశోధకులు పాల్గొన్నారు.

## విద్యుత్‌శాఖ ఆధ్వర్యంలో ప్రజాబాట

గార్ల,జనవరి8,ప్రభాతవార్త:




మండలంలోని మర్రిగూడెం గ్రామంలో సర్పంచ్ రాంసింగ్ సమక్షంలో, ఇంచార్జ్ ఏఈ మధు ఆధ్వర్యంలో పొలంబాట కార్యక్రమాన్ని గురువారం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో భాగంగా విద్యుత్ సదుపాయాలను సమగ్రంగా పరిశీలించి దెబ్బతిన్న విద్యుత్ స్తంభాలు, వదులుగా ఉన్న లైన్‌లను గుర్తించి తక్షణమే చర్యలు చేపట్టారు. అవసరమైన చోట స్థంభాలను ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమంలో లైన్ ఇన్‌స్పెక్టర్ వెంకన్న, సిబ్బంది నరేష్, పంచాయతీ కార్యదర్శి కిషోర్, ఉపసర్పంచ్ జిల్లి, సభ్యులు అశోక్, రవి, మీనాక్షి, పార్వతి, సిబ్బంది పాల్గొన్నారు.

## పదొవ తరగతి భవిష్యత్తుకు పునాది

చిన్నగూడూరు,జనవరి8,ప్రభాతవార్త:



పదొవతరగతి విద్యార్థుల భవిష్యత్తుకు పునాది లాంటిదని జిల్లా పదొవతరగతి మానిటరింగ్ టీం ఎసిజిఈ శ్రీరాములు, డిసిబి సెక్రటరీ బాలాజిలు అన్నారు. గురువరాం చిన్నగూడూరు ఉన్నత పాఠశాలను సందర్శించారు. ప్రత్యేక పరీక్షలకు విద్యార్థులు అందరు హాజరయ్యేలా చూడాలని సూచించారు. విద్యార్థులతో మాట్లాడుతూ భవిష్యత్తుకు పదొవతరగతి పునాది అని, విద్యార్థులు శ్రద్ధగా చదువుకొని సమయాన్ని సద్వినియోగం చేసుకోవాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో ప్రధానోపాద్యాయులు రవికుమార్, ఉపాద్యాయ బృందం పాల్గొన్నారు.

## క్రీడలు మానసిక ఉల్లాసానికి దొహదపడుతాయి

మహబూబాబాద్ టౌన్,జనవరి8,ప్రభాతవార్త:




క్రీడలు మానసిక ఉల్లాసానిక దొహదపడుతాయని ఎమ్మెల్యే భూక్య మురళినాయక్ అన్నారు. గురువారం జిల్లా కలెక్టరేట్ నుండి సిఎం కప్ క్రీడా ర్యాలీని ప్రారంభించారు. గ్రామీణ క్రీడాకారుల ప్రతిభను వెలికి తీయడమే సీఎం కప్ లక్ష్యం అన్నారు. అధనపు కలెక్టర్ లెనిన్ వత్సల్‌టొప్పో, డిఈవో రాజేశ్వర్, క్రీడలశాఖ అధికారి జ్యోతి, బిసి వెల్ఫేర్ శ్రీనివాస రావు, క్రీడాకారులు, విద్యార్థులు, వ్యాయామ ఉపాద్యాయులు పాల్గొన్నారు.

# కుట్రలకు కేరాఫ్ సమ్మయ్య..!

**-ఫోన్‌కాల్ రికార్డింగ్‌లతో బ్లాక్‌మెయిల్ రాజకీయం..**

**-సంచలన ఆరోపణలు చేసిన వేములవాడ రాజబాబు**

కాటారం, జనవరి 8, ప్రభాతవార్త



బిఆర్ఎస్ నాయకులు వేములవాడ(పలిమెల) రాజబాబు, పంతకాని సమ్మయ్యపై గురువారం తీవ్ర ఆరోపణలు చేశారు. గతంలో దుద్దిళ్ల శ్రీధర్ బాబు, శ్రీనుబాబులను తిట్టిన మహిళను ఇప్పుడు సమ్మయ్యతో కలిపి తమపై నెట్టుతున్నాడని రాజబాబు ఆరోపించారు. సమ్మయ్య తన చుట్టూ మనుషుల్ని పెట్టి, ఫోన్లో మాట్లాడేలా చేసి, ఆ వాయిస్ రికార్డు తీసుకుని ప్రెస్ మీట్‌లో పెట్టి తన ప్రతిష్టను నాశనం చేశాడని చెప్పారు. తాను సమ్మయ్య మాట నమ్మి, శ్రీధర్‌బాబుకి సంజాయిషీ కోసం మాట్లాడానని, కానీ ఆ రికార్డును తనకే వ్యతిరేకంగా వాడుకున్నాడని విమర్శించారు. దుద్దిళ్ల సోదరులను శ్రీధర్‌బాబును, శ్రీనుబాబును ఎన్నోసారి బూతులతో తిట్టింది సమ్మయ్యే అని, ఆ విషయాలకు తమ దగ్గర ఆధారాలు, సాక్షులు ఉన్నారని రాజబాబు హెచ్చరించారు. సమ్మయ్య వ్యక్తిగత జీవితం, అతని క్రీడలు" గురించి అతని తల్లితో పాటు కుటుంబ సభ్యులకు తెలుసునని, అవసరమైతే సమాజం ముందుకు కూడా తెస్తానని అన్నారు. సమ్మయ్య వల్ల తన కుటుంబంలో కలహాలు పుట్టాయని, మూడు రోజులుగా అన్నం కూడా దిగడంలేదని ఆవేదన వ్యక్తం చేశారు. సమ్మయ్య లాంటి వ్యక్తితో ఎవరూ ఫోన్లో మాట్లాడకూడదని, ముఖ్యంగా మహిళలు, యువతులు జాగ్రత్తగా ఉండాలని ప్రజలకు హెచ్చరిక జారీ చేశారు. తనపై కేసులు పెట్టినా, చంపడానికి వచ్చినా తాను భయపడనని, ఇకపై సమ్మయ్య చేసిన పనులు, గుట్టుచప్పుడు కాకుండా చేసిన వ్యవహారాలన్నీ ఆధారాలతో బయటపెడతానని, శ్రీధర్‌బాబుకూ నేరుగా వెళ్లి తాను తెలిసిన నిజాలన్నీ చెప్పుతానని వేములవాడ రాజబాబు ఆరోపించారు.

## పద్మశాలి సంఘం జిల్లా బ్యూరో సభ్యుడిగా మాచర్ల కిరణ్ కుమార్

**-హర్షం వ్యక్తం చేసిన పద్మశాలి కులసంఘ నాయకులు**

మహదేవపూర్, జనవరి 8, ప్రభాతవార్త



మహదేవపూర్ మండలం కాళేశ్వరానికి చెందిన ప్రముఖ సామాజిక కార్యకర్త మాచర్ల కిరణ్ కుమార్ పద్మశాలి సంఘం జిల్లా బ్యూరో సభ్యుడిగా ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. పద్మశాలి సంఘం బలోపేతానికి కుల బాంధవుల సమస్యల పరిష్కరానికి ఆయన చేస్తున్న కృషిని గుర్తించిన సంఘం పెద్దలు ఈ బాధ్యతను అప్పగించారు. ఈసందర్భంగా జరిగిన కార్యక్రమంలో సంఘం ప్రతినిధులు మాట్లాడుతూ..కిరణ్ కుమార్ నిబద్ధత గల వ్యక్తి అని, ఆయన నియామకంతో జిల్లాలో పద్మశాలి సంఘం కార్యకలాపాలు మరింత వేగవంతం అవుతాయని ధీమా వ్యక్తం చేశారు. ఏకగ్రీవంగా ఎన్నికైన కిరణ్ కుమార్‌ను సంఘం నాయకులు శాలువాతో సత్కరించి శుభాకాంక్షలు తెలిపారు. అనంతరం కిరణ్ కుమార్ మాట్లాడుతూ..తనపై నమ్మకంతో జిల్లా బ్యూరో సభ్యుడిగా ఏకగ్రీవంగా ఎన్నుకున్నందుకు పద్మశాలి సంఘం నాయకులకు, పెద్దలకు ఆయన కృతజ్ఞతలు తెలిపారు. పదవి కన్నా సేవకే తాను ప్రాముఖ్యత ఇస్తానని, పద్మశాలీల సంక్షేమానికి, ఐక్యతకు అహర్నిషలు కృషి చేస్తానని ఆయన ఈసందర్భంగా పేర్కొన్నారు. కార్యక్రమంలో కటకం అశోక్, మాచర్ల అరుణ్ కుమార్, పద్మశాలి సంఘం ముఖ్య నాయకులు, కార్యకర్తలు, అభిమానులు పెద్ద సంఖ్యలో పాల్గొని ఆయనకు అభినందనలు తెలియజేశారు.

## కాటారంలో 'సిఎం కప్-2026'కు సన్నద్ధత

**-ఎంపీడీఓ కార్యాలయంలో సమన్వయ సమావేశం**

కాటారం, జనవరి 8, ప్రభాతవార్త

రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా నిర్వహించనున్న 'సిఎం కప్-2026' క్రీడల నిర్వహణపై కాటారం మండలకేంద్రంలోని ఎంపీడీఓ కార్యాలయంలో గురువారం సమన్వయ సమావేశాన్ని నిర్వహించారు. ఎంపీడీఓ అడ్డూరి బాబు ఆధ్వర్యంలో జరిగిన సమావేశంలో మండల విద్యాధికారిణీ, మండలంలోని వివిధ పాఠశాలల వ్యాయామ ఉపాధ్యాయులు, ఇతర అధికారులు పాల్గొన్నారు. ఈసందర్భంగా ఎంపీడీఓ మాట్లాడుతూ..మండల స్థాయిలో క్రీడలను పకడ్బందీగా నిర్వహించేందుకు తీసుకోవాల్సిన చర్యలపై చర్చించారు. గ్రామీణ ప్రాంతాల్లోని క్రీడాకారులను ప్రోత్సహించి, వారి ప్రతిభను వెలికితీయడమే లక్ష్యంగా ఈ పోటీలను నిర్వహించనున్నట్లు తెలిపారు. క్రీడా మైదానాల ఏర్పాటు, క్రీడాకారుల రిజిస్ట్రేషన్ ప్రక్రియ, పోటీల నిర్వహణలో సమన్వయం పాటిస్తూ సీఎం కప్-2026ను ఘనంగా విజయవంతం చేయాలని వ్యాయామ ఉపాధ్యాయులకు దిశానిర్దేశం చేశారు. సమావేశంలో మండల విద్యాధికారిణీ శ్రీదేవి, మండలంలోని పీడీలు, పీఈటీలు, తదితరులు పాల్గొన్నారు.



## అదుపు తప్పి ట్రాక్టర్ బోల్తా

**-యువకుడు అక్కడికక్కడే మృతి**

మహదేవపూర్, జనవరి 8, ప్రభాతవార్త

మహదేవపూర్ మండలం అంబట్‌పల్లిలో అదుపు తప్పి ట్రాక్టర్ బోల్తా పడి యువకుడు మృతి చెందిన సంఘటన చోటుచేసుకుంది. అంబట్‌పల్లి గ్రామానికి చెందిన వడ్ల వినోద్(29) వ్యవసాయ పనుల నిమిత్తం తన పొలంలో ట్రాక్టర్‌తో రోట్‌వేటర్ వేస్తున్న క్రమంలో ట్రాక్టర్ బోల్తాపడి మృతి చెందాడు. పనులు నిర్వహిస్తున్న క్రమంలో అకస్మాత్తుగా ట్రాక్టర్ బోల్తా పడడంతో వినోద్ ట్రాక్టర్ కింద ఇరుక్కొని అక్కడికక్కడే ప్రాణాలు కోల్పోయాడు. సమాచారం తెలుసుకున్న గ్రామ సర్పంచ్ గుజ్జుల లావణ్య శంకర్ వెంటనే స్థానిక పోలీసులకు సమాచారం అందించారు. సంఘటన స్థలానికి చేరుకున్న పోలీసులు మృతదేహన్ని పరిశీలించారు. ఈసంఘటనతో అంబట్‌పల్లి గ్రామంలో విషాధ చాయలు అలుముకున్నాయి. మృతుడి కుటుంబ సభ్యులు శోకసముద్రంలో మునిగిపోయారు. మృతుడి భార్య మౌనిక ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నట్లు తెలిపారు.

## పద్మశాలి కుల సంఘం జిల్లా అధ్యక్షుడిగా క్యాతం సతీష్ కుమార్ ఎన్నిక

జయశంకర్ భూపాలపల్లి , ప్రభాతవార్త, జనవరి 8:



జయశంకర్ భూపాలపల్లి జిల్లా కేంద్రంలో జరిగిన పద్మశాలి కుల సంఘం జిల్లా స్థాయి సమావేశంలో క్యాతం సతీష్ కుమార్‌ను జిల్లా అధ్యక్షుడిగా ఏకగ్రీవంగా ఎన్నుకోవడం జరిగిందని తెలంగాణ ప్రాంత రాష్ట్ర అధ్యక్షులు కామార్థపు మురళి తెలపడం జరిగింది. గురువారం భూపాలపల్లి పట్టణంలో జరిగిన కార్యక్రమంలో జిల్లా ప్రధాన కార్యదర్శిగా భీమనాదుని సత్యనారాయణ, గౌరవ అధ్యక్షులుగా గొనే బాస్కర్, భాగవతం బిక్షపతి ఎన్నికయ్యారు.ఈ సమావేశానికి తెలంగాణ రాష్ట్ర పద్మశాలి సంఘం అధ్యక్షులు కామార్థపు మురళి, ప్రధాన కార్యదర్శి రాచెర్ల రామ్‌చందర్ రావు, రాష్ట్ర యువజన సంఘం అధ్యక్షులు అంబటి శ్రీనివాస్, భారత పద్మశాలి సంఘం ఉపాధ్యక్షులు గుండు ప్రభాకర్, వరంగల్ జిల్లా పరిషత్ మాజీ చైర్మన్ సాంబార్ సాంబారావు, కుల సంఘం నాయకులు, పెద్దలు, యువత పాల్గొన్నారు.

## 10న లక్ష తులసి అర్చన...

మహాదేవపూర్, జనవరి 8, ప్రభాతవార్త

శ్రీ కాళేశ్వర ముక్తీశ్వర స్వామి దేవస్థానం యొక్క అనుబంధ దేవాలయమైన శ్రీ సీతారామచంద్రస్వామి వారి ఆలయంలో 10న శనివారం రోజున ఉదయం 10 గంటలకు లక్ష తులసీ అర్చన ప్రత్యేక పూజా కార్యక్రమం నిర్వహించడం జరుగుతుందని ఆలయ ఈఓ ఎస్.మహేష్ గురువారం ప్రకటనలో తెలిపారు. కావున భక్తులు, గ్రామస్తులు ఈ కార్యక్రమంలో పాల్గొని స్వామి వారిని దర్శించి, తీర్థప్రసాదాలు స్వీకరించాలని వారు కోరారు.

## నేడు టిపియూఎస్ ఆధ్వర్యంలో క్యాలండర్ ఆవిష్కరణ

భూపాలపల్లి, జనవరి08, ప్రభాతవార్త

తెలంగాణ పద్మశాలి ఉద్యోగుల సంఘం జయశంకర్ భూపాలపల్లి జిల్లా ఆద్వర్యంలో శుక్రవారం నూతన సంవత్సర క్యాలండర్‌ను ఆవిష్కరించడం జరుగుతుందని జిల్లా అధ్యక్షులు కొలిపాక శ్రీనివాస్ తెలిపారు. మంజూర్‌నగర్‌లోని ఇల్లందు క్లబ్‌లో జరిగే కార్యక్రమంకు ముఖ్య అతిధులుగా రాష్ట్ర అద్యక్షులు ఈగ వెంకటేశ్వర్లు, ఉపాధ్యక్షులు పిట్ట ఉమాదేవి, జిల్లా ఎక్సైజ్ సూపరెండెంట్ వేముల శ్రీనివాస్, ఆడెపు వేణుగోపాల్, వేముల శ్రీనివాస్, రుద్ర విజయప్రసాద్, డాక్టర్ బేతి కవిత, డాక్టర్ అరుణ, బూర్ల కృష్ణప్రసాద్, సారంగపాణి, గుండు వీరేశం, కస్తూరి లక్ష్మణ్, కొండా రాజ్‌కుమార్, నాగుల ఇందిరా, గుల్లపల్లి సంపత్ తదితరులు హాజరు అవుతున్నట్లు వెల్లడించారు. కార్యక్రమంలో భాంగా ఉత్తమ ఉద్యోగులకు సన్మానం, గ్రూప్ 1,2,3,4లలో ఉద్యోగాలు పొందిన వారికి సన్మానం, 2025లో ఐఐటి, నీట్ సీట్లు సాధించిన పద్మశాలి విద్యార్ధులను సన్మానం చేయటం జరుగుతుందని తెలిపారు.

## ప్రజా వ్యతిరేక చట్టాలను రద్దు చేయాలి

భూపాలపల్లి, జనవరి08, ప్రభాతవార్త



కేంద్ర ప్రభుత్వం పార్లమెంట్‌లో తీసుకువచ్చిన ప్రజా వ్యతిరేక చట్టాలను రద్దు చేయాలని సీపీఐ జిల్లా కార్యదర్శి బందు సాయిలు డిమాండ్ చేశారు. భూపాలపల్లి పట్టణంలో గురువారం సీఐటియు, తెలంగాణ రైతు సంఘం, తెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘం చేపట్టిన జాతను జండా ఊపి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఈనెల 11 వరకు జిల్లాలోని 10 మండలాలు 343 గ్రామాలు 302 కిలోమీటర్లు ఈ జాత తిరుగుతుందని, ప్రధానంగా మోడి ప్రభుత్వం పార్లమెంట్‌లో ప్రవేశపెట్టిన చట్టాలను రద్దు చేయాలని డిమాండ్ చేయటం జరుగుతుందన్నారు. ఈ కార్యక్రమంలో నాయకులు గుర్రం దేవేందర్, చింతల రజనీకాంత్, శ్రీకాంత్, క్రాంతి, ఎం రాజేందర్, రవికుమార్, మహేందర్ తదితరులు పాల్గోన్నారు.

## నాణ్యమైన వైద్య సేవలు అందించాలి..

**-జిల్లా ప్రోగ్రామింగ్ అధికారులు**

**-పారమీటర్‌లపై వైద్య సిబ్బందికి అవగాహన**

మహముత్తారం, జనవరి 8, ప్రభాతవార్త

మహముత్తారం మండలకేంద్రంలోని ప్రాథమిక ఆరోగ్యకేంద్రంలో ఘనంగా ఆశ డేను నిర్వహించినట్లు ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వైద్యాధికారి డాక్టర్ సందీప్ తెలిపారు. కార్యక్రమానికి జిల్లా ప్రోగ్రామింగ్ అధికారులు హజరై అన్ని నేషనల్ ప్రోగ్రామ్‌లపై సమీక్ష నిర్వహించారు. డెలీవరీస్, ఎన్‌సీడీ, ఏఎన్‌సీలు, లెప్రసీ, టీబీతో పాటు ఆస్పిరేషన్ బ్లాక్‌లో ఉన్న 7 పారమటీర్‌లపై వైద్య సిబ్బందికి అవగాహన కల్పించారు. అదేవిధంగా నాణ్యమైన సేవలు ప్రతి ఒక్కరికి అందించాలని సిబ్బందికి తెలిపారు. కార్యక్రమంలో జిల్లా ప్రోగ్రామింగ్ అధికారులు డాక్టర్ శ్రీదేవి, డాక్టర్ ఉమాదేవి, డాక్టర్ దేవేందర్, డాక్టర్ ప్రమోద్ కుమార్, డాక్టర్ సందీప్, డీపీఓ చిరంజీవి, డిడియం మధుబాబు, జిల్లా ఎపిడామాలజిస్ట్ భాష్య నాయక్, యంఎల్‌హెచ్‌పీ డాక్టర్‌లు, సూపర్‌వైజర్‌లు, ఏఎన్‌ఎంలు, ఆశ వర్కర్లు, వైద్య సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.



## పరీక్షలను ఆత్మవిశ్వాసంతో ఎదుర్కోవాలి

**-శ్రీశ్రీశ్రీ త్రిదండి దేవనాథ రామానుజ జీయర్ స్వామి**

**-ఆదర్శలో పదో తరగతి విద్యార్థులకు దిశానిర్దేశం**

కాటారం, జనవరి 8, ప్రభాతవార్త



విద్యార్థులు చదువుతో పాటు సామాజిక స్ఫూర్తిని అలవర్చుకోవాలని శ్రీశ్రీశ్రీ త్రిదండి దేవనాథ రామానుజ జీయర్ స్వామి అన్నారు. ప్రజ్ఞా వికాస్ ఆధ్వర్య ంలో మండలకేంద్రంలోని ఆదర్శ హైస్కూల్‌లో పదవ తరగతి విద్యార్థులకు, తల్లిదండ్రులకు అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ సందర్భంగా దేవనాథ రామానుజ జీయర్ స్వామి మాట్లాడుతూ..విద్య అనేది వ్యక్తిత్వ వికాసానికి దోహదపడాలని, సమాజంలో మంచి విలువలను అలవర్చుకొని దేశానికి ఉత్తమ పౌరులుగా ఎదగాలని సూచించారు. చిత్తశుద్ధి, ఓర్పు, పట్టుదలతో ముందుకు సాగితే లక్ష్యాలను సాధించవచ్చని తెలిపారు. పరీక్షలను భయంగా కాకుండా అవకాశంగా చూసి, ఆత్మవిశ్వాసంతో ఎదుర్కోవాలన్నారు. తల్లిదండ్రులు పిల్లలపై ఒత్తిడి కాకుండా ప్రోత్సాహం, మార్గనిర్దేశం ఇవ్వాలన్నారు. ఈ సందర్భంగా విద్యార్థులకు ప్రజ్ఞా వికాస్ ద్వారా ఎగ్జామ్ ప్యాడ్లు, పెన్నులు అందజేశారు. ఈ కార్యక్రమంలో ప్రజ్ఞా వికాస్ రాష్ట్ర అధ్యక్షుడు యాదగిరి శేఖర్ రావు, ట్రస్మ పెద్దపల్లి జిల్లా అధ్యక్షుడు కేశవరెడ్డి, పాఠశాల చైర్మన్ జనగామ కరుణాకర్ రావు, కరస్పాండెంట్ కార్తీక్ రావు, అధ్యాపక బృందం, విద్యార్థులు పాల్గొన్నారు.



## నిరుపేదలకు నిత్య భోజనం.. శ్రీశుభానంద బ్రహ్మణ సత్రం ధ్యేయం

**-కాళేశ్వరం స్కంద ఆశ్రమం ఆధ్వర్యంలో వృద్ధులకు రోజూ అన్నం**

**-మమత, చంద్రశేఖర్‌లు ప్రారంభించిన నిత్యాన్న సత్రం..నిరుపేదల సంతోషం**

మహదేవపూర్, జనవరి 8, ప్రభాతవార్త



మహాదేవపూర్ మండలం కాళేశ్వరం స్కంద ఆశ్రమం ఆధ్వర్యంలో వృద్ధులు, నిరుపేదలకు నిత్య భోజనం అందించే సేవా కార్యక్రమాన్ని శుభానంద బ్రాహ్మణ సత్రం వ్యవస్థాపకులు మాడుగుల చంద్రశేఖర్ శర్మ, మాజీ ఎంపీటీసీ రేవెల్లి మమత, ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ..వయోభారంతో ఉపాధి లేక, జీవిస్తున్న వృద్ధులకు ఈ కార్యక్రమం ఎంతో ఉపయోగకరంగా ఉంటుందని వారు తెలిపారు. కాళేశ్వరంలోని పలు వాడల్లో ఉన్న నిరుపేద వృద్ధుల ఇళ్లకు వెళ్లి భోజనాలు పంపిణీ చేశారు. వృద్ధులు నిరుపేదలు నిర్వాహకులకు కృతజ్ఞతలు తెలిపారు. శ్రీ శుభానంద బ్రహ్మణ సత్రము చేపట్టిన ఈ సేవా కార్యక్రమం నిత్యం కొనసాగించనున్నట్లు నిర్వాహకులు తెలిపారు.

## అర్హులైన ప్రతి ఒక్కరికీ ప్రభుత్వ సంక్షేమ ఫలాలు

మహదేవపూర్, జనవరి 8, ప్రభాతవార్త



మద్దులపల్లి గ్రామపంచాయతీ కార్యాలయంలో సర్పంచ్ ఎల్పుల సరిత ఆధ్వర్యంలో ఇందిరమ్మ చీరల పంపిణీ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో గ్రామానికి చెందిన అర్హులైన మహిళలకు చీరలు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా సర్పంచి సరిత మాట్లాడుతూ..ప్రభుత్వ సంక్షేమ పథకాలు ప్రతి అర్హులైన లబ్ధిదారునికి అందేలా కృషి చేస్తున్నామని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్ పుప్పిరెడ్డి లచ్చిరెడ్డి, వార్డు సభ్యులు పూతల దేవిక, పంచాయతీ కార్యదర్శి స్వాతి, జాడి మొండయ్య, నాయకులు సురేందర్, తదితరులు పాల్గొన్నారు.

## పూరిగుడిసెలో ఎగిసిపడ్డ మంటలు

**-కాలిబూడిదైన రూ.1.50లక్షల నగదు**

**-సర్వం కోల్పోయిన దుర్గయ్య కుటుంబం**

**-గంగారంలో చోటు చేసుకున్న సంఘటన**

కాటారం, జనవరి 8, ప్రభాతవార్త



మండలంలోని గంగారం గ్రామంలో గురువారం అగ్నిప్రమాదం జరిగింది. గ్రామానికి చెందిన వీణవంక దుర్గయ్య, మమత దంపతులు గుడిసెలో నివసిస్తూ హోటల్ నిర్వహిస్తున్నారు. దుర్గయ్య అయ్యప్ప మాలధారణలో ఉండటంతో ఉదయాన్నే ఇంట్లో పూజలు చేసి, మాలవిరమణ అనంతరం వారిద్దరూ బయటకు వెళ్లారు. ఆ సమయంలో ఇంట్లో అకస్మాత్తుగా మంటలు చెలరేగి, క్షణాల్లోనే ఇల్లంతా వ్యాపించాయి. ఈ ప్రమాదంలో ఇంట్లో ఉన్న సామగ్రి పూర్తిగా కాలిపోయింది. అలాగే ద్విచక్ర వాహనం, రూ.1.50 లక్షల నగదు కూడా కాలి బూడిద య్యాయని బాధితులు తెలిపారు. బాధిత కుటుంబాన్ని ప్రభుత్వమే ఆదుకోవాలని ప్రజాప్రతినిధులు, స్థానికులు ప్రభుత్వాన్ని కోరుతున్నారు.

## ప్రజా రవాణా అవసరాల మేరకు బస్సులు నడపాలి

**-మద్దులపల్లి సర్పంచ్ ఎల్పుల సరిత**

**-చెన్నూరుకు ఆర్టీసీ బస్సు సౌకర్యం కల్పించాలని డిఎంకు వినతి**

మహదేవపూర్, జనవరి 8, ప్రభాతవార్త



జయశంకర్ భూపాలపల్లి జిల్లా మహాదేవపూర్ మండలం కాళేశ్వరం నుండి మద్దులపల్లి, చంద్రుపల్లి, అన్నారం మీదుగా చెన్నూరుకు ఆర్టీసీ బస్సు సర్వీసులు నడిపించాలని మద్దులపల్లి సర్పంచ్ ఎల్పుల సరిత భూపాలపల్లి ఆర్టీసీ డిపో మేనేజర్ ఇందుకు వినతి పత్రం సమర్పించారు. ప్రజల అవసరాలను దృష్టిలో పెట్టుకుని రోజులో మూడు ట్రిప్పులు బస్సు సర్వీసులు నడిపించాలని ఆమె విజ్ఞప్తి చేసినట్లు తెలిపారు.

## పరిశుభ్రత పాటిదా టాయిలెట్లు ఉపయోగిదాం

**"సర్పంచ్ జోరుక సదయ్య**

మొగుళ్ళపల్లి, జనవరి08, ప్రభాత వార్త:

గ్రామంలో ప్రతి ఒక్కరు వ్యక్తి గత మరుగుదొడ్లు వినియోగించుకోవాలని సర్పంచ్ జోరుక సదయ్య గ్రామ ప్రజలకు సూచించారు. గురువారం మండలంలోని పర్లపల్లి గ్రామంలో సర్పంచ్ జోరుక సదయ్య అధ్వర్యంలో బహిరంగ మల మూత్ర విసర్జన నిర్మూలన పై అవగాన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా గ్రామమంలోని ప్రధాన విధుల గుండా స్కూల్ విద్యార్థులు యువజన సంఘాల సభ్యులు, మహిళలచే ర్యాలి నిర్వహిందారు. గ్రామస్తులనుద్దేశించి సర్పంచ్ మాట్లాడుతూ ప్రతి ఒక్కరు మరుగు దొడ్లను వినియోగించుకోవాలని తద్వారా రోగాల బారిన పడకుండా ఉంటారని ప్రతి ఒక్కరు వ్యక్తిగత శుభ్రత పాటించాలనీసూచించారు. ఈ కార్యక్రమంలో గ్రామ ఉప సర్పంచ్ దిండిగల సత్యనారాయణ గ్రామ వార్డు సభ్యులు, పంచాయతీ కార్యదర్శి యువజన సంఘ సభ్యులు, విద్యార్థులు, మహిళలు తదితరులు పాల్గొన్నారు.సీఎం కప్ క్రీడా పోటీలను విజయవంతం చేయాలి



## సీఎం కప్ ర్యాలీ

మొగుళ్లపల్లి, జనవరి 8, ప్రభాత వార్త:



మండల కేంద్రంలో సీఎం కప్ ర్యాలీని గురువారం నిర్వహించారు. ర్యాలీని స్థానిక సర్పంచ్ చాట్ల విజయ రవీందర్ జెండా ఊపి ప్రారంభించారు. క్రీడలను విదార్థులు, సద్వినియోగం చేసుకోవాలని అధికారులు సూచించారు. ఈ కార్యక్రమములో ఎంఇఒ కుమారస్వామి, వివిధ శాఖల అధికారులు ,విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

## లారీ ఢీకొని వ్యక్తి మృతి

భూపాలపల్లి టౌన్, జనవరి 08, ప్రభాతవార్త:



సింగరేణి లారీ ఢీకొని భూపాలపల్లి కృష్ణ కాలనీకి చెందిన దొడ్డ సత్యనారాయణ మృతి చెందిన సంఘటన చోటుచేసుకుంది.. మృతుడు దొడ్డ సత్యనారాయణ ద్విచక్ర వాహనంపై హోల్‌సేల్ షాప్ నుంచి వస్తువులు కొనుగోలు చేసి తన ఇంటికి కృష కాలనీ కీ వెళ్తుండగా, కృష్ణ కాలనీ ఆరవగని మూలమలుపు సమీపంలో ఎదురుగా వేగంగా మరియు నిరక్ష ్యంగా వచ్చిన సింగరేణి లారీ ఢీకొనడంతో తీవ్ర గాయాలు అయ్యి మార్గమధ్యలో ఆసుపత్రికి తరలిస్తుండగా మృతి చెందాడు. ఈ ఘటనపై మృతుడి భార్య దొడ్డ వెంకటలక్షి ్మ ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు ప్రారంభించినట్లు భూపాలపల్లి పట్టణ సిఐ డి . నరేష్ కుమార్ తెలిపారు.

## సాగునీరు విడుదల చేసిన ఎమ్మెల్యే

భూపాలపల్లి టౌన్, జనవరి 08, ప్రభాతవార్త:



భూపాలపల్లి మండలం పంబాపూర్ గ్రామంలోని భీమ్ ఘనపూర్ చెరువు నీటిని యాసంగి పంటల సాగు కొరకు భూపాలపల్లి ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు చెరువులో పూలు చల్లి, గేట్ వాల్ తిప్పి నీటిని దిగువ గ్రామాలకు విడుదల చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ... రైతులకు సాగునీరు అందించడమే సీఎం రేవంత్ రెడ్డి ప్రజా ప్రభుత్వ లక్ష ్యమన్నారు. చిట్టచివరి ఎకరా వరకు సాగు నీరు చేరేలా చర్యలు తీసుకోవాలని సంబంధిత శాఖ అధికారులను ఆదేశించారు. సాగునీటి విడుదలతో దిగువ గ్రామాల రైతులు సంతోషం వ్యక్తం చేస్తూ, ఎమ్మెల్యేకు ధన్యవాదాలు తెలిపారు. ఇరిగేషన్ శాఖ ఈఈ బసవ ప్రసాద్, మండల కాంగ్రెస్ నాయకులు పాల్గొన్నారు..

## పదవ తరగతి విద్యార్థులు ఉత్తమ ఫలితాలు సాధించాలి

మల్యాల/ప్రభాతవార్త

మల్యాల మండల కేంద్రంలోని ప్రభుత్వ బాలుర హైస్కూల్ ను గురువారం నోడల్ అధికారి ప్రత్యేక తనిఖీ బృందం అధికారులు సందర్శించారు, పదవ తరగతి విద్యార్థులు 2026 వార్షిక పరీక్షల్లో ఉత్తమ ఫలితాలు సాధించాలని నోడల్ అధికారి మానుపాటి బన్నా అన్నారు. ఈ సందర్భంగా తనిఖీ బృందం పాఠశాలలో చదువుతున్న విద్యార్థులను సబ్జెక్టుల వారీగా వారి సామర్థ్యాలను పరిశీలించారు. ఉపాధ్యాయుల బోధన తీరు, రికార్డులు, సైన్స్ ల్యాబ్ నిర్వాహణ, క్రీడలు, ఆరోగ్యవిద్య ,మధ్యాహ్న భోజన పథకం అమలు పనితీరును నోడల్ ఆఫీసర్ మానుపాటి బన్నా బృందం పరిశీలించింది. పాఠశాలలో పదవ తరగతి విద్యార్థుల ప్రత్యేక తరగతుల నిర్వాహణ తీరును పరిశీలించారు. అంతేకాకుండా, విద్యార్థుల మార్కుల మూల్యాంకనం రికార్డులను కూడా పరిశీలించారు. కార్యక్రమంలో మల్యాల మండల విద్యాధికారి జయసింహా రావు, వివిధ సబ్జెక్టుల టీం ఉపాధ్యాయులు పాల్గొన్నారు,

# గాయత్రి పంపు హౌస్ నుండి నీటి విడుదల

**అన్నదాతల హర్షం**

**ఎమ్మెల్యే మేడిపల్లి సత్యం కృషి అభినందనీయం**

**కాంగ్రెస్ శ్రేణుల సంబరాలురాలు**

మడుగు ప్రభాతవార్త,



గాయత్రి పంపుహౌస్ నుండి నీటిని విడుదల చేశారు చొప్పదండి శాసనసభ్యులు మేడిపల్లి సత్యం ప్రత్యేక చొరవతో అన్నదాతలకు సాగునీటి విడుదల కావడంతో అన్నదాతలు హర్షం వ్యక్తం చేయగా కాంగ్రెస్ శ్రేణులు సంబరాలను రైతులతో పంచుకుంటున్నారు ఈ మేరకు రామడుగు మండలంలోని లక్ష్మీ ్మపూర్, వెంకట్రావుపల్లె ,కిష్టంపల్లె, దత్తోజీపేట్,గ్రామాల పంట పొలాలకు నీటి కొరత ఏర్పడకుండా రైతుల కోరిక మేరకు నీటిపారుదల శాఖ మంత్రి వర్యులు ఉత్తమ్ కుమార్ రెడ్డి తో మాట్లాడి లక్ష్మీ ్మపూర్ గాయత్రి పంపు హౌస్ నీటిని విడుదల చేయించిన చొప్పదండి శాసన సభ్యులు కరీంనగర్ జిల్లా కాంగ్రెస్ కమిటీ అధ్యక్షులు డా మేడిపల్లి సత్యం నీటిని విడుదల చేసిన సందర్భంగా ఈ గ్రామాల రైతుల పక్షాన మండలాల ప్రజల పక్షాన ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. చొప్పదండి మండల కాంగ్రెస్ అధ్యక్షులు ఇప్ప శ్రీనివాస్ రెడ్డి రామడుగు మండల కాంగ్రెస్ అధ్యక్షులు జవ్వాజి హరీష్ మాట్లాడుతూ రామడుగు మండలం లక్ష్మీ ్మపూర్ గాయత్రి పంప్ హౌస్ నుంచి గోదావరి నది జలాల ఎత్తుపోతాలు యసంగి పంటకు సాగునీరు అందించేలా రాష్ట్ర ప్రభుత్వం చర్యలు తీసుకుంది ఒక పంపుతో 3,300 క్యూసెక్కుల ఎత్తిపోతల జలాలను తరలిస్తున్నామని అన్నారుఈ కార్యక్రమంలో సర్పంచ్ల ఫోరం అధ్యక్షులు లక్ష్మీ ్మపూర్ సర్పంచ్ అనంతరెడ్డి,మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ పిండి సత్యం, ఉప సర్పంచ్ల అధ్యక్షులు కటుకం మనీష్, వెంకట్రావు పల్లె సర్పంచ్ కత్తి సమత మధు, ఉపసర్పంచి కట్ల రవళి వెంకటేష్, ఈశ్వర్, రామడుగు మండలం కాంగ్రెస్ పార్టీ సోషల్ మీడియా కోఆర్డినేటర్ జవ్వాజి అజయ్ నాయకులు బండారి భువన్ కుమార్ తడగొండ లక్ష ్మణ్, రవీందర్, బిట్టు దేవ కిషోర్, రామ్ రెడ్డి, మహేష్, వేణు, సాయి, అనిల్, రైతులు కాంగ్రెస్ కార్యకర్తలు రైతులు పాల్గొన్నారు.

## రాంపూర్‌లో విద్యుత్ అధికారుల ప్రజా బాట

మల్యాల/ప్రభాతవార్త

గ్రామాల్లో విద్యుత్ సమస్యలు పరిష్కరించేందుకే ప్రజా బాట కార్యక్రమం నిర్వహిస్తున్నట్లు జగిత్యాల విద్యుత్ డివిజనల్ ఇంజనీర్ గంగారాం అన్నారు, గురువారం మండలంలోని రాంపూర్ వడ్డెర కాలనీలో నిర్వహించిన ప్రజా బాట కార్యక్రమం విద్యుత్ సిబ్బందితో కలిసి ర్యాలీ నిర్వహించి అనంతరం, గ్రామస్తులతో కలిసి విద్యుత్ సమస్యలను అడిగి తెలుసుకున్నారు, గ్రామాలలో లో వోల్టేజ్ సమస్య రాకుండా అవసరమైన అదనపు ట్రాన్స్ఫార్మర్లను ఏర్పాటు చేసేందుకు చర్యలు తీసుకుంటున్నామని పేర్కొన్నారు, రైతులు తమ వ్యవసాయ బావి మోటార్లకు కెపాసిటర్లను ఏర్పాటు చేసుకోవాలని ,విద్యుత్ మరమ్మత సమయాల్లో జాగ్రత్తలు వహించాలని, వ్యవసాయదారులతోపాటు, గృహ వినియోగదారులు విద్యుత్ ప్రమాదాల పట్ల జాగ్రత్తలు వహించాలన్నారు, కార్యక్రమంలో రామన్నపేట విద్యుత్ సిబ్బంది పాల్గొన్నారు,




## నూతన సర్పంచులతో మల్యాల సిఐ ముఖాముఖి

మల్యాల/ప్రభాతవార్త



మల్యాల మండలంలో నూతనంగా ఎన్నికైన సర్పంచ్ లతో గురువారం మల్యాల సిఐ నీలం రవి ముఖాముఖి కార్యక్రమాన్ని ఏర్పాటు చేశారు, ఈ సందర్భంగా సిఐ మాట్లాడుతూ, గ్రామాల అభివృద్ధికి మూలమైన సర్పంచులు , గ్రామాల్లో శాంతిభద్రతల పరిరక్షణకు, కూడా పోలీసులకు సహకరించాలని అన్నారు, గ్రామంలో గంజాయి, డ్రగ్స్ నివారణ చర్యలకు సహకరించాలని, గ్రామస్తులు సమన్వయంతోగ్రామస్థాయిలోనే కట్టుదిట్టం చేసుకుంటూ, వాటి సమాచారాన్ని పోలీసులకు అందించాలన్నారు, గ్రామంలో ఆవాంఛనీయ సంఘటనలు జరిగినా,అసాంఘిక శక్తులపై పోలీసులకు సమాచారం అందించాలన్నారు, అంతేకాకుండా కమ్యూనిటీ పోలీసింగ్ పై సిఐ వివరించారు, ముఖ్యంగా యువత చెడు మార్గాల వైపు వెళ్లకుండా, డ్రగ్స్ కు అలవాటు కాకుండా గ్రామస్థాయిలో నే కృషి చేయాలని కోరారు, కార్యక్రమంలో మల్యాల ఎస్ఐ నరేష్ కుమార్ పాల్గొన్నారు

# పండుగలపై విద్యార్థులకు అవగాహన తప్పనిసరి

**సంక్రాంతి పండగకు ప్రత్యేక విశిష్టత**

**సిద్ధార్థ విద్యాసంస్థల చైర్మన్ దాసరి శ్రీపాల్ రెడ్డి**

చొప్పదండి ప్రభాతవార్త,



ప్రతి విద్యార్థికి విద్యార్థులు దశలోనే పండగలపై అవగాహన తప్పనిసరిగా కలిగి ఉండాలని సిద్ధార్థ విద్యాసంస్థల అధినేత దాసరి శ్రీపాల్ రెడ్డి అన్నారు ఈ మేరకు చొప్పదండి పట్టణంలోని సిద్ధార్థ ఇంగ్లీష్ మీడియం ఉన్నత పాఠశాలలో ముందస్తుగా నిర్వహించిన సంక్రాంతి సంబరాలలో ఆయన పాల్గొని మాట్లాడారు. శ్రీ వెంకటేశ్వర విగ్రహానికి పూలమాల వేసి వేడుకలను ప్రారంభించారు. అనంతరం పాఠశాలలో వివిధ రంగవళ్ళులతో చక్కగా అలంకరించి, వాటి మధ్యలో గొబ్బెమ్మలను తిలకించి, భోగి మంటలను వెలిగించారు. తదనంతరం ఎడ్ల బండి పై వచ్చి అక్కడ ఏర్పాటు చేయబడిన వరి నాటు మడిని పరిశీలించి వరి నాటునందించారు. తదుపరి పల్లె వాతావరణంగా ఏర్పాటు చేయబడిన బొమ్మల కొలువును తిలకించి, పిల్లలపై భోగి పళ్ళను పోశారు. చక్కని వేషధారణలో వచ్చిన విద్యార్థి హరిదాసులకు కానుకలు సమర్పించారు. ఈ కార్యక్రమంలో భాగంగా విద్యార్థులను ఉద్దేశించి చైర్మన్ మాట్లాడుతూ ప్రతి ఏటా మార్గశిర మాసంలో వచ్చే మకర సంక్రాంతికి ఎంతో విశిష్టత ఉన్నదని, ఎంతో ప్రాధాన్యతను సంతరించుకున్న మన హిందూ ధర్మంలో భాగంగా సంక్రాంతి పండుగ విశిష్టత గురించి తెలుసుకోవడం ఎంతైనా అవసరం అన్నారు. ప్రతి పండుగలో ఎన్నో సంస్కృతి, సాంప్రదాయాలు దాగి ఉంటాయని వాటిని విద్యార్థులు చూసి అర్థం చేసుకోవాలని తెలిపారు. అనాదిగా మన పూర్వీకులు పాటిస్తున్న ఆచారాలను తప్పకుండా మనం అలవర్చుకోవాలని తెలిపారు. అనంతరం సంప్రదాయ దుస్తులతో వచ్చిన వివిధ తరగతులకు చెందిన విద్యార్థుల సాంస్కృతిక కార్యక్రమాలు అందరినీ అలరించాయి. చిన్నపిల్లలు పతంగులు ఎగురవేసి తమ కోలాహాలం సృష్టించారు. దీనిలో భాగంగా సాంప్రదాయ దుస్తుల్లో వచ్చిన ఉపాధ్యాయునిలు తమ ప్రత్యేకతను చాటుకున్నారు. స్కూల్ ప్రిన్సిపాల్, కోఆర్డినేటర్ ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

## ఎరువుల పంపిణీలో ఇబ్బందులు రావద్దుజిల్లాలో కొరత లేదు

**సిరిసిల్ల టౌన్ , ప్రభాతవార్త**

: జిల్లాలో ఎరువుల కొరత లేదని, పంపిణీలో ఇబ్బందులు రాకుండా చూసుకోవాలని ఇంచార్జి కలెక్టర్ గరిమ అగ్రవాల్ ఆదేశించారు. యూరియా పంపిణీ, ఇతర అంశాల పరిశీలన, జిల్లా, మండల టాస్క్ ఫోర్స్ టీమ్ ఏర్పాటు తదితర అంశాలపై జిల్లా సమీకృత కార్యాలయాల సముదాయం నుంచి గురువారం ఇంచార్జి కలెక్టర్ గరిమ అగ్రవాల్, ఎస్పీ మహేష్ బి గీతేతో కలిసి వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు. ఈ సందర్భంగా ఇంచార్జి కలెక్టర్ గరిమ అగ్రవాల్ మాట్లాడుతూ జిల్లాలో మొత్తం 1,87,000 ఎకరాల్లో వివిధ పంటల సాగు అవుతున్నాయని, దానికి 21 వేల మెట్రిక్ టన్నుల యూరియా అవసరమని తెలిపారు. 13 వేల మెట్రిక్ టన్నుల యూరియా విక్రయాలు జరిగాయని వెల్లడించారు. ఇంకా రెండు వేల మెట్రిక్ టన్నుల యూరియా అందుబాటులో ఉందని తెలిపారు. యూరియా ఇబ్బందులు రాకుండా సిరిసిల్ల మున్సిపల్ పరిధిలోని ఆపేరల పార్కులో నిల్వ చేశామని వెల్లడించారు. పంటల సాగుకు అనుగుణంగా ఎరువులు తెప్పిస్తున్నామని వివరించారు. పీ ఏ సీ ఎస్, ఐకేపీ, డీసీఎంఎస్, ప్రైవేట్ ఫెర్టిలైజర్ డీలర్లు ఈపాస్ యంత్రాల ద్వారానే ఎరువులు విక్రయించాలని, రిజిస్టర్లలో పట్టాదారు పాసుపుస్తకం రైతుల వివరాలు నమోదు చేయాలని ఆదేశించారు. పీఏసీఎస్ ల వద్ద రైతుల కోసం షామియానా ఏర్పాటు చేయాలని, తాగునీటి వసతి కల్పించాలని ఆదేశించారు. టాస్క్ ఫోర్స్ టీమ్ లు తనిఖీ చేయాలిజిల్లాలో ఎరువుల పంపిణీ, నిలువలు తదితర అంశాలను టాస్క్ ఫోర్స్ టీమ్ లు తనిఖీ చేయాలని ఇంచార్జి కలెక్టర్ ఆదేశించారు. మండల, జిల్లా స్థాయి టాస్క్ ఫోర్స్ టీంలు ఏర్పాటు చేస్తున్నామని, జిల్లా స్థాయి టీమ్ లో కలెక్టర్, ఎస్పీ, అదనపు కలెక్టర్, జిల్లా వ్యవసాయ అధికారి, జిల్లా సహకార అధికారి, డి ఆర్ డి ఓ, మార్క్ ఫెడ్ డిఎం తదితరులు ఉంటారని ఇంచార్జి కలెక్టర్ తెలిపారు. మండల స్థాయిలో టాస్క్ ఫోర్స్ టీమ్ లో తహసిల్దార్, మండల వ్యవసాయ అధికారి, ఎస్ హెచ్ ఓ ఉంటారని వెల్లడించారు మండల స్థాయి టాస్క్ ఫోర్స్ టీం తమ పరిధిలోని రెండు షాపులను రోజూ తనిఖీ చేయాలని సూచించారు. ఆయా షాపులలో ఉదయం స్టాక్ నిలువలు, రాత్రి స్టాక్ నిలువల రిజిస్టర్లు తనిఖీ చేయాలని ప్రస్తుతం రిజిస్టర్ లో స్టాక్ నిలువలు దుకాణంలో నిలువలు పరిశీలించాలని ఆదేశించారు

## ట్రాఫిక్ నిబంధనలు తప్పక పాటించాలి

**సిరిసిల్ల టౌన్, ప్రభాతవార్త**

:ప్రతి ఒక్కరూ ట్రాఫిక్ నిబంధనలు తప్పకుండా పాటించాలని, హెల్మెట్ మరియు సీట్ బెల్ట్ తప్పనిసరిగా ఉపయోగించాలని చీఫ్ లీగల్ ఎయిడ్ డిఫెన్స్ కౌన్సిల్ పర్షారాములు అన్నారు. రోడ్డు భద్రత వారోత్సవాలలో భాగంగా రోడ్డు సురక్షా అభియాన్ -2026 గురువారం సిరిసిల్ల పట్టణంలోని విద్యానగర్ చౌరస్తాలో జిల్లా రవాణా శాఖ అధికారి లక్ష్మణ్ అవగాహన ర్యాలీని నిర్వహించారు. ఎల్ ఏ డి సి ఎస్ మాట్లాడుతూ మొబైల్ ఫోన్ వాడుతూ వాహనం నడపకూడదని, రోడ్డు ప్రమాదాల ద్వారా అమూల్యమైన ప్రాణ నష్టం జరగకుండా ప్రతి పౌరుడు బాధ్యతాయుతంగా వ్యవహరించాల్సిన అవసరం ఉందని సూచించారూ. ఈ కార్యక్రమంలో సిరిసిల్ల బార్ అసోసియేషన్ అధ్యక్షులు జూపెల్లి శ్రీనివాసరావు, ఆర్టీఏ




సభ్యులు సంగీతం శ్రీనాథ్, ట్రాఫిక్ ఎస్ఐ దిలీప్, లోక్ అదాలత్ సభ్యులు చింతోజు భాస్కర్, న్యాయవాదులు ఆడెపు వేణు, కడగండ్ల తిరుపతి, రాగుల కరుణాకర్ తదితరులు పాల్గొన్నారు.

## ఆదర్శ గ్రామంగా తీర్చిదిద్దడమే లక్ష్యం

**.భీమదేవరపల్లి: జనవరి 8 (ప్రభాతవార్త)**

హనుమకొండ జిల్లా భీమదేవరపల్లి మండలం గట్లనర్సింగాపూర్ గ్రామ సర్పంచ్ బొల్లంపల్లి అజయ్ కుమార్ ఆధ్వర్యంలో గురువారం రోడ్డుకి ఇరువైపులున్న మట్టిని శుభ్రపరిచారు.. ఈ సందర్భంగా సర్పంచ్ అజయ్ కుమార్ మాట్లాడుతూ కొత్తకొండ వీరభద్ర స్వామి జాతర సమీపిస్తున్న సందర్భంగా ఇతర గ్రామాల నుండి ప్రజలు సౌకర్యవంతమైన ప్రయాణం చేయడం కోసం రోడ్డుకి ఇరువైపులా చెత్తను తీసివేయడం జరిగిందని తెలిపారు. గ్రామంలో ఎలాంటి సమస్యలున్న గ్రామపంచాయతీ దృష్టికి తీసుకురావాలని, గ్రామాన్ని ఆదర్శ గ్రామంగా తీర్చిదిద్దడమే లక్ష యంగా ముందడుగు వేస్తున్నామని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్ బొడిగె శ్రీనివాస్, కార్యదర్శి మధు, వార్డు సభ్యులు బొల్లంపల్లి రాజయ్య, మాడుగుల అమర్, పంచాయతీ సిబ్బంది, ములుగు కిరణ్, చంద్రబాబు తదితరులు పాల్గొన్నారు.

## ప్రభుత్వరంగ బ్యాంకులను ప్రైవేటీకరణ నిలిపివేయాలి

**కాజీపేట్ మండల్ జనవరి08(ప్రభాతవార్త)**

ప్రభుత్వరంగ బ్యాంకులను రక్షి ం చుకుందామని, ప్రైవేటీకరణను తరిమికొడదామని,ప్రభుత్వ బ్యాంకింగ్ రంగ సమస్యలు, వాటిలోని ఉద్యోగుల సమస్యల పరిష్కారం కోసం ఖజన జాగృతి యాత్రఖి పేరుతో కెనరా బ్యాంక్ సీఎస్ఏ ఉమామహేశ్ చేపట్టిన 700 కిలోమీటర్ల రాష్ట్రవ్యాప్త సైకిల్ యాత్ర గురువారం సాయంత్రం వరంగల్ లో చేరుకున్నారు.ఈ సందర్భంగా సెంట్రల్ బ్యాంక్ ఆఫ్ ఇండియా ఉద్యోగి ఇమ్రాన్ సీఎస్ఏ ఉమామహేశ్ ను పూలమాలవేసి సన్మానించారు.ఈ సైకిల్ యాత్ర లో పాల్గొన్నారు.బ్యాంక్ యూనియన్ల నాయకులు, బ్యాంక్ ఉద్యోగులు,ఈ సైకిల్ యాత్రలో పాల్గొని విజయవంతం చేశారు. ప్రభుత్వ రంగ బ్యాంకులను కాపాడుకోవడం, వాటి ప్రైవేటీకరణ కుట్రలను తిప్పికొట్టడం, ప్రభుత్వరంగ బ్యాంకుల్లో ఖాళీ పోస్టులను తక్షణమే భర్తీ చేయడం,బ్యాంక్ ఉద్యోగుల చిరకాల కోరిక అయిన వారానికి ఐదు రోజుల పనిదినాలను అమలు చేయడం వంటివి ఈ సైకిలాయాత్ర, బ్యాంక్ ఉద్యోగుల ముఖ్య డిమాండ్లను వివరించారు.

## సమస్యల పరిష్కారం కోసం రిలే నిరాహార దీక్ష

**ఇల్లంతకుంట, ప్రభాతవార్త**



మండలములో పేరుకుపోయిన సమస్యలు పరిష్కరించాలని సామాజిక ఉద్యమ కారుడు రాకేష్ గురు వారం రిలే నిరాహార దీక్ష చేపట్టారు.మండల కేంద్రంలోని అంబేద్కర్ విగ్రహం ముందు దీక్షకు పూనుకున్నారు.ముఖ్యంగా డిగ్రీ కళాశాల, రోడ్ల మరమ్మతులు లాంటి ప్రధాన సమస్యల పరిష్కారానికి ఎమ్మెల్యే హామీ ఇచ్చేంత వరకు దీక్ష విరమించే ప్రసక్తి లేదన్నారు.ఈ కార్యక్రమంలో సీపీఐ మండల కార్యదర్శి తీపిరెడ్డి తిరుపతి రెడ్డి, ఎం ఆర్ పి ఎస్ రాష్ట్ర నాయకుడు గుండ్రేడ్డి రాజు మాదిగ,రాష్ట్ర నాయకులు,మ్యాకల మల్లేశం పాల్గొన్నారు.

## అర్వపల్లి గ్రామ పంచాయతీలో తొలి గ్రామ సభ నిర్వహన

**జాజిరెడ్డిగూడెం, జనవరి 08 (ప్రభాత వార్త):**

జాజిరెడ్డిగూడెం మండల కేంద్రంలోని అర్వపల్లి గ్రామ పంచాయతీలో మొట్టమొదటి గ్రామ సభను నిర్వహించారు. ఈ గ్రామ సభలో సర్పంచ్ చిల్లంచర్ల విద్యాసాగర్, ఉపసర్పంచ్ మామిడి శ్రీను, పాలకవర్గ సభ్యులు సాయిని కళమ్మ, వీరాస్వామి, మామిడి మల్లేష్, నోముల కార్తీక్, మేడి సంపత్, పులిచర్ల స్నేహ ప్రభు, కడెం మానస యాదగిరి, లింగంపల్లి యశోద, అంకిరెడ్డి ప్రవీణ్, మాచర్ల రేణుకతో పాటు కార్యదర్శి నవీన్ రెడ్డి, బిల్ కలెక్టర్ సాయిని యాగనందం, అంగన్వాడీ సిబ్బంది, ఆరోగ్య సిబ్బంది, గ్రామ ప్రజలు మరియు అధికారులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా గ్రామంలో వీధిదీపాల సమస్యలు, తాగునీటి ఇబ్బందులు, మౌలిక వసతులు, పారిశుధ్యంపై విస్తృతంగా చర్చించి, గ్రామానికి అవసరమైన అత్యవసర అభివృద్ధి పనులపై తీర్మానాలు చేశారు.

## ఖమ్మం సిపిఐ శతాబ్ది సభను విజయవంతం చేయండి

**సిపిఐ రాష్ట్ర సమితి సభ్యులు ఆదరి శ్రీనివాస్**

**భీమదేవరపల్లి జనవరి 8 (ప్రభాతవార్త)**




ఖమ్మం లో జరిగే వంద సంవత్సరాల సంవత్సరాల బహిరంగ సభను జనవరి పద్దెనిమిది న జరిగే సభను విజయవంతం చేయాలని సిపిఐ రాష్ట్ర సమితి సభ్యులు ఆదరి శ్రీనివాస్ పిలుపునిచ్చారు. ఈ సందర్భంగా గురువారం మండలంలోని ముల్కనూర్ అంబేద్కర్ చౌరస్తాలో గోడ పత్రికను ఆవిష్కరణ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ దేశవ్యాప్తంగా కమ్యూనిస్టు పార్టీ శ్రేణులు హాజరయ్యే మహా సభను విజయవంతం చేయడానికి కృషి చేయాలని, ఈ సభలో వంద సంవత్సరాల పార్టీ ఆవిర్భావ నుండి చేసిన కార్యక్రమాలు, ఉద్యమాలను నెమరు వేసుకుంటూ భవిష్యత్తులో పార్టీ నిర్మాణం కోసం కృషి చేయాలని కోరారు. ఈ బహిరంగ సభకు సిపిఐ జాతీయ కార్యదర్శి రాజా, సిపిఎం వామపక్ష పార్టీల జాతీయ కార్యదర్శులు, అదేవిధంగా తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి హాజరవుతున్నారన్నారు. ఈ కార్యక్రమంలో సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యురాలు మంచాల రమాదేవి, మండల కార్యదర్శి ఆదరి రమేష్, నాయకులు సుంచు కుమారస్వామి, మార్పు సంజీవరెడ్డి, బోడ బాలరాజు, కవ్వం పల్లి కిషన్, చిలుక శీను, సన్నిల రవి, పిట్టల రమేష్, స్వామి, అరుణ్, ఏఐఎస్ఎఫ్ మండల కార్యదర్శి చరణ్ గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

## గుర్తు తెలియని మృతదేహం లభ్యం


**భీమదేవరపల్లి: జనవరి 8 (ప్రభాతవార్త)**

హన్మకొండ జిల్లా భీమదేవరపల్లి మండలం ముల్కనూర్ సమీపంలోని సమ్మక్కసారలమ్మ గుట్ట ప్రాంతంలో ఒక గుర్తు తెలియని వ్యక్తి మృతదేహం లభ్యమైంది. మృతదేహన్ని గమనించిన స్థానికులు వెంటనే ముల్కనూర్ పోలీసులకు సమాచారం అందించారు. వెంటనే ముల్కనూర్ ఎస్సై రాజు ఘటన స్థలానికి చేరుకొని పరిశీలించారు.ముల్కనూర్ ఎస్సై రాజు తెలిపిన వివరాల ప్రకారం మృతుడికి 30 నుంచి 40 సంవత్సరాల వయసు ఉండొచ్చు అన్నట్లుగా , ఎడమ వైపు ఛాతి మీద ఆంగ్లంలో అమ్మ అనే పచ్చబొట్టు కలిగి ఉందని, నలుపు రంగు జీన్స్ ప్యాంటు, పింక్ కలర్ చొక్కా ఫుల్ హాండ్స్ వేసుకొని, శవం బాగా కుళ్లిన స్థితిలో గుర్తుపట్టడానికి వీలు లేకుండా ఉందని తెలిపారు. ఈ ఘటనపై కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ముల్కనూర్ ఎస్సై రాజు తెలిపారు.

## ప్రత్యేక గ్రీవెన్స్ కు భారీగా తరలివచ్చిన ప్రజలు

**యాదాద్రి భువనగిరి బ్యూరో ప్రభాతవార్త:**

జిల్లా కలెక్టర్ హనుమంతరావు గురువారం మధ్యాహ్నం నుంచి కలెక్టర్



ఛాంబర్లో నిర్వహించిన ప్రత్యేక గ్రీవెన్స్ ఉద్యోగవాణి కార్యక్రమానికి ప్రజల నుంచి భారీగా వినతులు అందాయి. ప్రజల నుంచి స్వీకరించిన దరఖాస్తులను పరిశీలించి, కొన్ని సమస్యలను అక్కడికక్కడే పరిష్కరించామని జిల్లా కలెక్టర్ తెలిపారు.ప్రతి గురువారం నిర్వహించే ఈ ప్రత్యేక గ్రీవెన్స్ కార్యక్రమంలో ముఖ్యంగా ధరణి వ్యవస్థలో దీర్ఘకాలంగా పెండింగ్లో ఉన్న భూ సమస్యలపై ప్రత్యేక దృష్టి సారించిన కలెక్టర్, సంబంధిత అధికారులను పిలిపించి సుమారు 80 ఫైళ్లను క్లియర్ చేశారు.అలాగే బొమ్మల రామారం మండలం మర్యాల గ్రామంలో సమాధుల స్థలాన్ని కొందరు వ్యక్తులు అక్రమంగా కబ్జా చేశారనే వినతి అందడంతో, జిల్లా కలెక్టర్ వెంటనే సంబంధిత బొమ్మల రామారం తహసీల్దార్కు ఫోన్ చేసి కబ్జా చేసిన స్థలాన్ని తక్షణమే స్వాధీనం చేసుకొని గ్రామ ప్రజలకు అప్పగించాలని ఆదేశాలు జారీ చేశారు.ప్రజా సమస్యల పరిష్కారానికి జిల్లా యంత్రాంగం ఎప్పుడూ అందుబాటులో ఉంటుందని, ప్రతి గురువారం నిర్వహించే ప్రత్యేక గ్రీవెన్స్ కార్యక్రమాన్ని ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని జిల్లా కలెక్టర్ హనుమంతరావు కోరారు.